సంపుటి : 74 సంచిక : 26 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ చైత్ర బహుళ దశమి
25 ఏప్రిల్ - 01 మే 2022
వెల : ₹15/-





## 'నవమి' నాటి విధ్వంసం వెనుక....

దాదాపు సగం భారతదేశం ఏప్రిల్ మాసంలో మత కల్లోలాలతో భయ విహ్వలమైంది.
ఇదంతా ఇస్లామిక్ ఉన్మాదం సాగిస్తున్న అరాచకం. దీనిని ఎలా చూడాలి?

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# MAHAVEER
## GROUP OF INSTITUTIONS
(AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)








Counseling Code : MHVR

### MAHAVEER
### INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Estd : 2001

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | | |
|---|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| IT \| MECH. \| CIVIL \| AERO | PG |
| M.Tech | DE & CS \| VLSI \| PE & ES \| CSE \| SE \| AMS | MBA |

Counseling Code : MHVR

### MAHAVEER
### Institute of Science & Technology Polytechnic (2nd Shift)
(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)

Estd : 2009

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Courses Offered :

| | |
|---|---|
| Polytechnic | DECE \| DEEE \| DCME \| DME \| DCE |

Counseling Code : AARM

### AAR MAHAVEER
### ENGINEERING COLLEGE
(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Estd : 2010

Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in

Courses Offered :

| | |
|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| MECH. |

### MAHAVEER DEGREE COLLEGE
### For Arts, Commerce & Science
(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)

Estd : 2014

Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com

Courses Offered :

| | | | |
|---|---|---|---|
| B.Com | Computers & General | B.Sc | MSCs |

Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

## FOR NRI / MANAGEMENT SEATS
Ph: 040-29880079, 29880086, 29880089, 29880081, 29880087

Cell : 9542001907, 9849944411

Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.

74 జాగృతి

జాతీయ తెలుగు వారపత్రిక

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి వారపత్రికలో
చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో పంపుటకు కిందనున్న క్యు.ఆర్. కోడ్‌లను
మీ మొబైల్‌తో స్కాన్ చేయండి.. లేదా లింక్ ద్వారా చందా చెల్లించండి!

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakasan Trust,
A/c No.920010061405325,
Axis, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై Jagriti Prakashan Trust అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

కరోనా కోరలు దిగి విలవిలలాడిన భారత్‌ను తక్కువ నష్టంతో బయట పడేసిన ఘనత నిస్సందేహంగా నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వానిదే. వృత్తులు చతికిల పడ్డాయి. ఉత్పత్తి లేదు. కొనుగోలు శక్తి శూన్యస్థితికి వచ్చింది. ఇలాంటి స్థితికి ఫలితం ఒక్కటే-దారిద్ర్యం. కనీవినీ ఎరుగని అలాంటి సంక్షోభం రెండేళ్లు కుదిపేసినా అతి దారిద్ర్యాన్ని భారతదేశం దాదాపు నిర్మూలించింది. వినియోగ అసమతౌల్యాన్ని 40 ఏళ్ల కనిష్టానికి తీసుకురాగలిగింది. దారిద్ర్యం కూడా 2011-2019 మధ్యకాలంలో 12.3 శాతం తగ్గింది. ఇదంతా ప్రభుత్వం అందించిన, అందిస్తున్న ఆహార పథకంతో సాధ్యమైంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) ఈ ఏప్రిల్ 7న విడుదల చేసిన పత్రం (పాలసీ రిసెర్చ్ వర్కింగ్ పేపర్) ఈ విషయాలను వెల్లడించింది. ప్రఖ్యాత ఆర్థికవేత్తలు సుజిత్ భల్లా, అరవింద్ వీర్‌మణి, కరణ్ భాసిన్ ఈ పత్రాన్ని రూపొందించారు.

భారతదేశంలో అతి దారిద్ర్యం కింద నివసిస్తున్నవారు ప్రస్తుతం ఒక శాతం కంటే తక్కువేనని ఆ పత్రం చెబుతోంది. కరోనా వంటి ఘోర సంక్షోభంలో కూడా ఆ అతి దారిద్ర్యం ఒక శాతం లోపులోనే ఉన్నదంటే అందుకు కారణం- ప్రభుత్వం ఇచ్చిన ఆహార సరఫరా, రాయితీయేనని ఆ ఆర్థికవేత్తలు చెప్పారు. ఇందులో సంతోషించవలసిన అంశం, ఈ తగ్గుదల గ్రామాలలోనే ఎక్కువ. ఆశ్చర్యకరంగా కరోనా వేళ అసమానతలు తగ్గాయని నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్ రిసెర్చ్ సంస్థ కూడా ఇంతకు ముందే తన అధ్యయనంలో వెల్లడించింది.

వాషింగ్టన్ డీసీలోని ప్రపంచ బ్యాంక్ కార్యాలయం మీద ఒక నినాదం కనిపిస్తుంది. అది-'మన స్వప్నం దారిద్ర్యం రహిత ప్రపంచం'. అలాంటి గొప్ప కలను సాకారం చేయడంలో ఎంతో ముందడుగు వేసినట్టు 2016లో ఆ బ్యాంక్ ప్రకటించగలిగింది. ఆ సంవత్సరంలోనే మొదటిసారిగా ప్రపంచంలో అతి దారిద్ర్యం స్థాయి పది శాతానికి దిగువన నమోదైంది. అంతకు ముందు- 1981లో 44 శాతం ఉన్న అతి దారిద్ర్యం, 1990 నాటికి 37 శాతానికి

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ చైత్ర బహుళ దశమి**

**లోపలి పేజీలలో...**



ముఖపత్ర కథనం

**'నవమి'నాటి విధ్వంసం వెనుక...**

6లో



ఆంధ్రప్రదేశ్

**పుణ్యక్షేత్రమా? పునరావాస కేంద్రమా?**

16లో



నేతాజీ - ధారావాహిక

**రష్యా.. చైనా.. గుమ్నామీ బాబా**

- ఎం.వి.ఆర్. శాస్త్రి

18లో

# జాగృతి

## సంపాదకీయం

తగ్గింది. ఇంతకీ అతి దారిద్య్రం అంటే ఏమిటి? ఇది అంతర్జాతీయ దారిద్య్ర రేఖ ఆధారంగా నిర్దేశించినదే. రోజుకు 1.9 డాలర్ల కంటే తక్కువ ఆదాయం, కొనుగోలు శక్తి ఉంటే అలాంటి వారిని అతి దారిద్య్రం అనుభవిస్తున్న వారిగా పరిగణిస్తారు. దారిద్య్రం తొలగే క్రమం ఏమిటి? అది– పేదలకు అవకాశాలను చేరువగా తేవడం. ఆదాయ సృష్టిలో పేదలకూ అవకాశాలను విస్తృతం చేయడం ఆర్థికవృద్ధి బాధ్యత. ఇదే ప్రపంచ దారిద్య్ర నిర్మూలనకు మార్గం.

మోదీ రూపొందించిన ఆహార భద్రత పథకం ‘ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్

## దారిద్య్రం తగ్గింది

అన్న యోజన’ను ఈ తాజా అధ్యయనం శ్లాఘించింది. కొవిడ్ వంటి ఆర్థిక సంక్షోభంలో కూడా అతి దారిద్ర్యాన్ని అదుపులో ఉంచినది ఈ పథకమేనని ఆ పత్రం ప్రశంసించింది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశంలో కొవిడ్ సమయంలో పేద, ధనిక వర్గాల మధ్య అంతరం విపరీతంగా పెరిగిందని కొన్ని అంతర్జాతీయ అధ్యయనాలు ఊదరగొడుతున్న నేపథ్యంలో నిజాలతో ఐఎంఎఫ్ పత్రం బయటకు వచ్చింది. ఈ పత్రం ఏప్రిల్ 5, 2022న వెలువడింది. అతి దారిద్ర్యానికి ప్రపంచ బ్యాంక్ ఇచ్చిన నిర్వచనం పరిధిలోనే అయినా, భారత జనాభాలో, కొవిడ్ సంక్షోభ వేళలోనే దాని బాధితులు 0.8 శాతం. కొవిడ్ కరాళనృత్యం చేసిన 2020లో కూడా దేశంలో అతి దారిద్య్రం జూలు విదల్చలేదు. కారణం, ప్రధాని కల్యాణ్ అన్న యోజన. ఆహార రాయితీ పథకాన్ని విస్తరింప చేయడం వల్ల సామాజిక భద్రతకు కూడా ఆస్కారం ఏర్పడిందని ఆ పత్రం అంగీకరించింది. ఈ పథకం ఫలితాలు సుస్పష్టంగా ఉన్నాయని కూడా శ్లాఘించింది. రాయితీల సర్దుబాట్లు దారిద్య్రం మీద ఎలాంటి ప్రభావం చూపుతాయి అన్న అంశం కూడా ఈ పత్రం పరిధిలో ఉంది. తలా ఒక్కింటికి, నెలకు ఐదు కిలోల వంతున ఆహారం మీద రాయితీ కల్పించారు. అంటే కుటుంబానికి 25 కిలోల ఆహారం మీద రాయితీ లభిస్తుంది. కొవిడ్ సంక్షోభంలోనే 2020లో మోదీ ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు పరిచి కుటుంబానికి నెలకు 25 కిలోల వంతున ఉచితంగా ఆహారధాన్యాలను సరఫరా చేశారు. ఈ పంపిణీకి నిబంధనలు కూడా సడలించారు. దీని పరిధి తక్కువేమీ కాదు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అమలైన ఈ పథకంతో 800 మిలియన్‌ల ప్రజలు లబ్ధి పొందారు. దీనిని ఈ సంవత్సరం సెప్టెంబర్ వరకు కూడా పెంచి సాధించిన మంచిని నిలబెట్టే ప్రయత్నం కూడా చేస్తున్నారు.

భారత్ కంటే పాక్ ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉందని నిస్సిగ్గుగా చాటే అబద్ధాల రాయుళ్ల కళ్లని ఈ పత్రమయినా తెరిపిస్తే మేలే. కానీ మోదీనీ, బీజేపీనీ విమర్శించేవారంతా నిద్ర నటిస్తున్నవారే. కొవిడ్ ఇక గతమని ఎవరూ చెప్పకుండానే ఆ వైరస్ మరణాల మీద భారత ప్రభుత్వం అబద్ధాలు చెబుతున్నదంటూ తొందరపడి మొరుగుతున్నవారు ముందు ఈ పత్రాన్ని అధ్యయనం చేయడం అవసరం. చిన్న రైతుల కమతాల మీద ఆదాయం పెరిగిన సంగతినీ, పట్టణ ప్రాంత పేదరికం కూడా తగ్గిన వాస్తవాన్నీ కూడా ఐఎంఎఫ్ పత్రం చాటింది. దీనికి కంటగించుకోవడం కంటే, వాస్తవాలు చూసి ఆనందించాలి. అంతేకాని, ఇది బీజేపీ ప్రభుత్వం, మోదీ సాధించారు కాబట్టి సంతాపం ప్రకటించాలని చూడడం సరికాదు. బీజేపీ వ్యతిరేకులు ఆ పనికి పాల్పడితే దేశానికి ఈ భావ దారిద్ర్య విపక్షం ఎప్పుడు వదులుతుందా అని జనం ఎదురు చూడవలసి వస్తుంది. ★

25 ఏప్రిల్ 2022, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్




కథ
**మూడు లేఖలు**
- గంగవరపు సునీత
26లో





మహిళ
**‘మాదీ స్వతంత్ర దేశం, మాదీ స్వతంత్ర జాతి’ అని పలికిన గళం**
36లో





కథ
**ఇదీ ఇతగాని చైతన్యం!**
- వెంకటమణి ఈశ్వర్
32లో





2
ధారావాహిక నవల
**లంబసింగి రోడ్డు**
- డా॥ గోపరాజు నారాయణరావు
40లో

| | | |
|---|---|---|
| వివాదాల హలలూయా (ముఖపత్ర కథనం) | - | 12 |
| స్వీడన్‌లో తీవ్రమవుతున్న ఇస్లాం వ్యతిరేకత (అంతర్జాతీయం) | - | 14 |
| మళ్లీ కొవిడ్ అలికిడి (నాలుగో దశ) | - | 15 |
| ప్రధానమంత్రి సంగ్రహాలయ (ఆజాదీ కా అమృత్ మహోత్సవ్) | - | 22 |
| కశ్మీర్‌లో కొత్త కల్లోలమా? (జాతీయం) | - | 24 |
| ఒక గొప్ప స్వయంసేవక్ ప్రయాణం (పుస్తక సమీక్ష) | - | 29 |
| ఆధ్యాత్మికం | - | 30 |
| తాంబూలం-5 (ఆరోగ్యం:ఆనందం) | - | 38 |
| భారత పతకాలకు కామన్వెల్త్ గ్రహణం! (క్రీడ) | - | 43 |
| వార్తా విశేషాలు | - | 44 |
| బాలజాగృతి | - | 46 |
| వారఫలాలు | - | 48 |
| పదరసం | - | 49 |
| మేటర్ తక్కువ - బిల్డప్ ఎక్కువగా పాన్ ఇండియా చిత్రాలు! | - | 50 |

పౌరసత్వ చట్ట సవరణకు నిరసన, షాహీన్‌బాగ్ తిష్ట, సాగు చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దులలో దొంగ రైతుల రగడ, ఎర్రకోట మీద కిరాయి రైతుల దాడి, కర్ణాటకలో హిజాబ్ వివాదం- ఇవన్నీ ఒక పథకం ప్రకారం భారత సార్వభౌమత్వం మీద దాడికి ఉద్దేశించినవే. త్రివర్ణ పతాకం చేతపట్టి, గాంధీజీనీ, అంబేడ్కర్‌నూ స్మరిస్తూ ఈ ఉద్యమాలన్నీ సాగినట్టు కొందరు నమ్మింప చూసినా, వీటిలో ఏదీ రాజ్యాంగ బద్ధ నిరసన కాదు. అదొక విధ్వంసం. భారత ఐక్యత మీద దాడి. మతోన్మాదం, ఉదారవాదం పేరుతో చెలామణి అవుతున్న అరాచకత్వం జమిలిగా సాగించిన దాష్టీకం. భిన్నత్వంలో ఏకత్వం వంటి విశ్వాసాన్ని అవన్నీ నిలువునా పాతరేసేవే కూడా. అంతిమంగా ఇదంతా హిందూత్వ రక్షణ కోసం నిలబడిన ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీల మీద పరోక్ష దాడి.ఇదంతా కాంగ్రెస్, కమ్యూనిస్టులు, ఉదారవాదులు కలసి చేస్తున్న దగా. దీనికి కొనసాగింపే- ఏప్రిల్ 2 నుంచి మొదలై శ్రీరామనవమి, హనుమత్ జయంతి ఉత్సవాల మీద జరిగిన దాడులు. వాటి వేడి ఇంకా చల్లారలేదు.

భారతీయులు భక్తితో కొలిచే రామచంద్ర ప్రభువు పేరిట సాగే గొప్ప ఉత్సవం రోజే దేశంలోని పన్నెండు రాష్ట్రాలలో మత ఘర్షణలు జరిగాయి. అంటే దాదాపు సగం భారతదేశం ఏప్రిల్ మాసంలో మత కల్లోలాలతో భయ విహ్వలమైంది. ఇదంతా ఇస్లామిక్ ఉన్మాదం సాగిస్తున్న అరాచకం. దీనిని ఏమనాలి? ఎలా చూడాలి? ఈ విధ్వంసం మొత్తం ఒకే, కూడబలుక్కుని పన్నిన కుట్ర తీరున

# 'నవమి' నాటి వి

భారతదేశంలో హిందువులు తమ పండుగలను వేడుకగా జరుపుకోకూడదని ఎక్కడైనా ఫత్వా జారీ అయిందా? భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ సాగే హిందూ బంధువుల సామూహిక ఉత్సవాలను ఇకపై సాగనీయరాదని ఏ మసీదు స్పీకరైనా హుకుమిచ్చిందా? ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాలకు కాషాయ జెండాలు, రథాలు, హిందూ దేవతల ప్రతిమలు ప్రవేశించరాదనీ, ప్రవేశిస్తే ధ్వంసం చేయాలనీ, తరిమి కొట్టాలనీ ఏ మౌల్వీ అయినా హుంకరించాడా? రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, జార్ఖండ్, బిహార్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్‌లలో ఉగాది, శ్రీరామనవమి, హనుమత్ జయంతిల రోజునే జరిగిన హింసాకాండను గమనించినట్టయితే ఇలాంటి ప్రశ్నలే ఉత్పన్నమవుతాయి. అలాంటి నిబంధనలను ఇప్పుడే ముస్లిం మతోన్మాదులు హిందువుల పండుగల మీద అమలు జరుపుతున్నట్టే అనిపిస్తుంది. దేశమంతా ఒకే తీరున ఘర్షణలు జరపడానికే అన్నట్టు, హిందువుల ఊరేగింపులు ముస్లింలు అధికంగా ఉన్నచోటకి ప్రవేశించగానే ఇళ్లపై నుంచి రాళ్ల వర్షం కురిసింది. కొన్నిచోట్ల తుపాకీ కాల్పులు జరిగాయి. నిజానికి హిందువులు పండుగల నిర్వహణ మీద తమిళనాడులోని కొన్ని చోట్ల- క్రైస్తవ రాజ్యాలు పరిధవిల్లుతున్న చోట- ఇలాంటి నిషేధాజ్ఞలు ఈ ఘనత వహించిన సెక్యులరిస్టు భారతంలో ఇప్పటికే అమలవుతున్న మాట ఒక చేదు నిజం. ఇక ఏప్రిల్ 10న ఘనత వహించిన ఢిల్లీ జేఎన్‌యూలో నవమి వేడుక మీద ఉదారవాదులు, కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వాళ్లు చేసిన దాడి, దానికి వీళ్లు ఇచ్చిన భాష్యం జుగుప్సాకరంగా ఉన్నాయి. ఇందులోని వామపక్ష, ఉదారవాద, కాంగ్రెస్ విద్యార్థి సంఘాలు ఈ దేశానికే ఒక మచ్చలా మారిపోయాయి.




తెలుగువారి ఉగాది రోజునే, రాజస్థాన్ వారి ఉగాది కూడా వచ్చింది. ఆ సందర్భంగా ఏప్రిల్ 2న ఆ రాష్ట్రంలోని కరౌలీ నగరంలో నిర్వహించిన నవ్ సంవత్సర్ ఉత్సవం ఊరేగింపు మీద దాడి జరిగింది. హిందువుల బైక్ ర్యాలీ హత్వాడా రోడ్డులోని ఒక మసీదు వద్దకు చేరుకున్నప్పుడు ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఆ వెంటనే నగరంలో కీలక కూడలి ఫూటాచౌక్ వద్ద జరిగిన విధ్వంసంలో కొన్ని దుకాణాలు, 70 వరకు వాహనాలు దగ్ధమైనాయి. 50 మందికి వరకు అరెస్టయ్యారు. ఇలాంటి మత ఘర్షణ ఈ ప్రాంతంలో మేము ఎన్నడూ చూడలేదు, ఊరేగింపు నిర్వహించిన వారికీ, రాళ్లు రువ్వడానికీ ఎలాంటి సంబంధం లేదని హత్వాడా ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఇండియా టుడేతో సుస్పష్టంగా చెప్పారు. ఇది ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన దాడేనని కూడా ఆ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి చెప్పారు. మత్లూబ్ అహ్మద్ (ఇండిపెండెంట్ కౌన్సిలర్)ను ఈ అల్లర్లకు సంబంధించి అరెస్టు చేసి ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారు. కానీ కాంగ్రెస్ వైఖరి ఎలా ఉంది? ఇప్పటికీ దేశాన్ని దగా చేయడమే. సెక్యులరిజాన్ని వంచించడమే. మసీదును చూడగానే రెచ్చిపోయి ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలే మొదట రాళ్లు రువ్వారని ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ మొదలు పోలీసు అధికారుల వరకు ఒకటే పాట పాడారు. కేంద్రంలో బీజేపీ

సాగిపోయింది. రాళ్లు రువ్వడం, ఒక వర్గం దుకాణాలు, వాహనాలు తగలపెట్టడం, ఈ మూకలకి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మద్దతు నివ్వడం. జమ్ముకశ్మీర్‌లో మొదలైన ఈ రాళ్లు రువ్వే దుండగీడుతనం ఇప్పుడు దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలకు ముస్లిం మతోన్మాద మూకలు తీసుకువచ్చాయి. పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా, ఆ తానులో భాగం ఎస్‌డీపీఐలు వీటి వెనుక ఉన్నాయని ఇప్పటికే ఆరోపణలు మొదలయినాయి. పీఎఫ్ఐని నిషేధించే యోచనలో కేంద్రం ఉన్నదన్న వార్తలు కూడా వస్తున్నాయి. ముస్లిం మతోన్మాదాన్ని ప్రదర్శించి దేశాన్ని గడగడలాడించడం, సగటు భారతీయునికి బీజేపీని, నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని నిరాకరించక తప్పని పరిస్థితి కల్పించడం ఇక్కడ ముస్లిం మతోన్మాదుల లక్ష్యం. గడచిన ఏడేళ్ల బీజేపీ పాలనలో మత కల్లోలాలు లేవన్న ఖ్యాతిని మంట గలిపితే సామాన్యుడు భయపడతాడని ఉన్మాదుల ఊహ. తద్వారా వచ్చే ఎన్నికలలో భారతీయ ఓటరును సందిగ్ధంలోకి నెట్టడం వీళ్లందరి ఉద్దేశం. ఇదంతా దేశంలో పెరుగుతున్న ముస్లింలలో పెరుగుతున్న మతోన్మాదానికి రుజువు.

ఈ దేశాన్ని మత ప్రాతిపదికన మరొకసారి విభజించాలన్న రాక్షస వ్యూహానికి తార్కాణం. కారణం ఏదైనా ఈసారి దివాంధులైన ఉదారవాదులలో, కాంగ్రెస్ మూర్ఖులలో కనిపిస్తున్న చిరు మార్పు– అల్లర్లకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కారణమంటూ పేలడానికి సాహసించలేదు.

# ధ్వంసం వెనుక....

నాయకత్వంలో ఎన్‌డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత హిందూ ముస్లిం విభజన తీవ్రమైందని గెహ్లోత్ నిస్సిగ్గుగా చెబుతున్నారు. ఇలాంటి విభజన సరికాదని మోదీ దేశ ప్రజలకు నచ్చచెప్పాలని కూడా ఈ వెన్నెముక లేని ముఖ్యమంత్రి చెబుతున్నారు. తన రాష్ట్రంలో పరిస్థితి తెలిసి కూడా ఈ ప్రబుద్ధుడు ఉత్తర ప్రదేశ్‌లో యోగి ప్రభుత్వం అరాచకాలు చేస్తున్నదని ప్రజల దృష్టి అటు మళ్లించే యత్నం చేశారు. అంబేద్కర్ మీద, సర్దార్ పటేల్ మీద బీజేపీకి అసలు భక్తే లేదని గెహ్లోత్ ఆదరాబాదరా ఇప్పుడు ప్రకటించారు. ఈ కాంగ్రెస్ విద్రోహక మూకంతా గమనించవలసిన మొదటి విషయం శ్రీరామనవమి సందర్భంగా యోగి రాష్ట్రంలో ఒక్క శోభాయాత్ర మీద కూడా రాళ్ల దాడి జరగలేదు. ఒక్క ఘర్షణ కూడా లేదు.

ఏప్రిల్ 16న హనుమత్ జయంతి సందర్భంగా ఢిల్లీలోని జహంగీర్‌పురిలో జరిగిన ఊరేగింపు మీద రాళ్ల దాడి జరిగింది. ఇందులో కొందరు పోలీసులు, పౌరులు గాయపడ్డారు. ఢిల్లీ పోలీసు విభాగంలో పనిచేసే ఒక ఎస్ఐకి తూటా తగిలింది. సాయంత్రం ఆరు ప్రాంతంలో శోభాయాత్ర మీద జరిగిన ఆ దాడి కేవలం ఆవేశంతో అప్పటికప్పుడు జరిగింది కాదని, అది కుట్రపూరితమని ఢిల్లీ బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. దేశంలో అక్రమంగా చొరబడి ఎక్కడ బడితే అక్కడ తిష్టవేసిన మతోన్మాదులే ఈ పనికి పాల్పడ్డారని బీజేపీ ఢిల్లీ శాఖ అధ్యక్షుడు ఆదేశ్ గుప్తా, బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ చెబుతున్నారు. రాళ్ల




విసరడంతో పాటు, వాహనాలకు కూడా నిప్పు పెట్టారు. మరొక బీజేపీ నాయకుడు కపిల్ మిశ్రా ఈ దాడులు ఉగ్రవాద దాడులేనని అంటున్నారు. ఈ దాడులలో కీలకపాత్రధారిగా చెబుతున్న మహమ్మద్ అన్సారీ సహా మొత్తం 20 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరంతా ఒకే 'వర్గం'వారు. అన్సారీ పాత నేరగాడు. ఇప్పటికే ఇతడి మీద కేసులు ఉన్నాయి. కర్ణాటకలోని హుబ్లీ, ఆంధ్రప్రదేశ్‌లోని హులగండలలో కూడా హనుమాన్ జయంతి రోజున రాళ్లు రువ్విన సంఘటనలు జరిగాయి.

భారత రాజ్యాంగం సెక్యులరిజానికి పట్టం గట్టింది. కానీ ఆచరణలో చూస్తే సెక్యులరిజం ఇక్కడ పెద్ద అబద్ధం. గత ఏడున్నర దశాబ్దాల చరిత్రను విశ్లేషిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ఓటుబ్యాంకు రాజకీయాలను వంటబట్టించుకున్న గత పాలకులు మెజార్టీ వర్గాల ప్రయోజనాలను పణంగా పెట్టి, మైనార్టీ మతాలవారిని ప్రోత్సహించడం, బుజ్జగించడం, వారికి సర్కారు ఖర్చుతో అనేక సౌకర్యాలను కల్పించడం, వారి పట్ల వల్లమాలిన ప్రేమ కనబరచడం తెలిసిందే. వారి దాష్టీకాలు, ఆగడాల పట్ల చూసీచూడనట్లు వ్యవహరించడం కొత్తేమీ కాదు. మెజార్టీ మతం వారి పండగల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం, వారి ప్రదర్శనలు, మతపరమైన ఊరేగింపులపై దాడులు చేయడం



బిహార్‌లో...

తెలిసిందే. కలకత్తాలో అయితే ముస్లింల ఉత్సవం ముగిసిన తరువాత దసరా ఉత్సవాలు చేసుకోవచ్చునని మమత బాహాటంగానే చెప్పిన సంగతి మరచిపోరాదు. ఇంతకీ శ్రీరామనవమి, హనుమజ్జయంతి సందర్భంగా హిందువులు నిర్వహించిన శోభాయాత్రల మీద దాడులు బీజేపీయేతర పాలిత రాష్ట్రాలతో పాటు, బీజేపీ పాలిత రాష్ట్రాలలోనూ చోటు చేసుకోవడం గమనార్హం. కాబట్టి ముస్లిం మతోన్మాదులకు కాంగ్రెస్, బీజేపీ ఒకటే. వాళ్ల లక్ష్యం హిందూ సమాజం, దాని విధ్వంసం.

శ్రీరామనవమి, హనమజ్జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, గోవా, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలల్లో చోటుచేసుకున్న అవాంఛనీయ ఘటనలు ఆవేదన, ఆందోళన కలిగించాయి. నిందితులపై కేసు నమోదు చేయడం, పరిస్థితిని అదుపులో తెచ్చేందుకు చర్యలు చేపట్టడం మినహా ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ ఘటనలు హిందూ ముస్లిముల ఐక్యతను బలపరచే గంగా యమున తెహజీబ్ సంస్కృతిని అపహాస్యం పాల్జేస్తున్నాయి. హనుమజ్జయంతికి ఢిల్లీ, ఉత్తరాఖండ్, కర్ణాటకల్లో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో

# జేఎన్‌యూలో అదే తంతు

ఉదారవాదం పేరుతో ఉన్మాదాన్ని చెలామణి చేస్తున్న విఖ్యాత విద్యా సంస్థ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ). ఏప్రిల్ 10న, శ్రీరామ నవమి సందర్భంగా ఆ ప్రాంగణంలో జరిగిన రగడ ఇందుకు ఉదాహరణ. దేశ రాజధానిలో ఉండే ఈ విశ్వవిద్యాలయంలో చేరిన 'లెలి' (లెఫ్ట్ లిబరల్స్)లు ప్రజాధనంతో బలుస్తున్న విద్రోహులు. శ్రీరామ నవమి కార్యక్రమం మీద దాడి చేసి, దానిని శాకాహార, మాంసాహార రగడగా చిత్రించిన ఘనత ఈ ఎరుపు, ఉదారవాద గూండాలది. ఈ మధ్య హిందూ ధర్మం మీద దాడి చేస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటున్నది. కాబట్టే హిందుత్వ మీద దాడి చేసి, దానికి వేరే భాష్యం చెబుతున్నారు. ఇప్పుడు జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ వీరి చేతిలోనే ఉంది. చేసినది హిందూత్వ మీద దాడి. కానీ తమను మాంసాహారం తినకుండా అడ్డుకుని తమ హక్కును హరించారని లెలిలు వాదిస్తున్నారు. కావేరీ విద్యార్థి వసతిగృహం ముందు కాపు కాసి మరీ ఏబీవీపీ విద్యార్థుల మీద కర్రలు, రాళ్లు, బ్యాట్లతో దాడి చేశారు. వామపక్ష విద్యార్థి సంఘ సభ్యులకి ఎన్ఎస్‌యూఐ కూడా తోడైంది. ఈ మొత్తం ఘర్షణలో ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు.



వామపక్ష, ఎన్ఎస్‌యూఐ కలసి నవమి పూజా కార్యక్రమాన్ని భగ్నంచేశాయి. అంతేకాని ఇందులో శాకాహారం, మాంసాహారం వివాదం లేనేలేదు. నవమికి ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టడమే వాళ్లకి కన్నెర్ర అయింది అని జేఎన్‌యూ ఏబీవీపీ శాఖ అధ్యక్షుడు రోహిత్ కుమార్ చెప్పారు. మేము




పలువురు పోలీసులు గాయపడ్డారు. పదుల సంఖ్యలో నిందితులను అరెస్టు చేశారు. ఈ అల్లర్లు వేటికవే ప్రత్యేకమైనవి. ఢిల్లీలోని జహంగీర్‌పురి ప్రాంతంలో 8 మంది పోలీసులు, ఒక వ్యక్తి గాయపడ్డారు. 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు మైనర్లు ఉన్నారు. నిందితుల నుంచి 3 తుపాకులు, అయిదు కత్తులు స్వాధీనం చేసుకున్నారు. ఘర్షణల సమయంలో వీరిలో ఒక వ్యక్తి తుపాకీతో కాల్చగా, ఓ ఎస్సై గాయపడ్డారు. ఢిల్లీ లోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో అల్లరిమూకలు దాడులకు తెగబడ్డాయి. ఈ ఘటనలను అరవింద్ కేజ్రీవాల్ ఆప్ సర్కారు విధి లేక ఖండించింది. దేశ రాజధానిలో జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలను విపక్షాలు గట్టిగా ఖండించ లేకపోవడం వాటి ద్వంద్వ వైఖరిని చాటుతోంది. లౌకికవాదానికి తామే అసలైన సిసలైన ప్రతినిధుల మని చెప్పుకునే కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర ప్రాంతీయ పార్టీలు మొక్కుబడి ప్రకటనలే పరిమిత మయ్యాయి. దాడులను ఖండించకపోగా బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతుందని ప్రత్యారోపణ చేయడం వాటి ద్వంద్వ నీతిని బయట పెడుతోంది.

జార్ఖండ్‌లోని లోహర్ దగా జిల్లాలోని హిర్హి గ్రామంలోని భోక్తా బగీచా ప్రాంతంలో శోభాయాత్రపై దుండగులు దాడులు చేశారు. పది మోటారు బైకులకు, వాహనాలకు నిప్పుపెట్టారు. ఈ సందర్భంగా 16 మంది గాయపడ్డారు. ఇక్కడ హేమంత్ సొరెన్ సారథ్యంలోని జేఎంఎం (జార్ఖండ్ ముక్తి మోర్చా) పాలన సాగిస్తోంది. ఈ ఘటనను హేమంత్ సర్కార్ ఖండించిన దాఖలాలు కూడా లేవు. మమతాబెనర్జీ నాయకత్వంలో, ఆమె పార్టీ టీఎంసీ పాలనలో అరాచ కాలకు ఆలవాలంగా మారిన పశ్చిమ బెంగాల్‌లోనూ దుండగులు రెచ్చి పోయారు. కోల్‌కతాలోని హౌరా ప్రాంతంలోని శివపూర్‌లో శోభా యాత్రపై స్థానిక ముస్లిములు దాడులకు తెగబడినా పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారన్న ఆరోపణలు వినిపించాయి. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, దుర్గావాహిని తదితర హిందూ సంస్థల ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది. ఇలాంటి సందర్భాల్లో దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి. కానీ ఇందుకు భిన్నంగా ప్రదర్శకులపైనే పోలీసులు చర్యలు తీసుకున్నారని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) ఉపాధ్యక్షుడు ప్రియాంక శర్మ ఆరోపించారు. ఈ దాడులను, వేధింపులను రాష్ట్ర బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నాయకుడు, నందిగ్రామ్ శాసనసభ్యుడు సువేందు అధికారి ఖండించారు. కానీ మమత సర్కారు స్పందించిన దాఖలాలు లేవు.

---

అసలు మాంసాహారానికి వ్యతిరేకం కానేకాదని కూడా చెప్పారు. ఇతర వసతి గృహాలలో (మరో 17) మాంసాహారం వడ్డించారు కూడా. ఒక వారం క్రితం మాత్రం సర్వసభ్య సమావేశంలో కావేరిని మాంసాహారం నుంచి మినహాయించాలని నిర్ణయించినట్టు కూడా రోహిత్ తెలియచేశారు.

కావేరి వసతి గృహంలో నవమికి హోమం నిర్వహించారు. ఈ సందర్భంలోనే కాదు, ప్రతి హిందూ పండుగకు, పర్వదినానికి ఇక్కడ హోమం జరిపించి, పూజాదికాలు చేయడం ఏబీవీపీ క్రమం తప్పకుండా చేస్తున్నది. తమ కార్యక్రమాన్ని వామపక్ష విద్యార్థి సంఘాల వాళ్లు వచ్చి అడ్డుకున్నారని ఏబీవీపీ చెబుతోంది. కావేరీలో తమను మాంసాహారం తినకుండా అడ్డుకోవడమే కాకుండా, మెస్ సిబ్బంది మీద కూడా ఏబీవీపీ దాడి చేసిందని వామపక్ష విద్యార్థుల కట్టు కథ చెబుతున్నారు. అక్కడ వామపక్ష, ఉదారవాద సంఘాల విద్యార్థులలో హిందుత్వను అవహేళన చేయడం, జాతీయతను ద్వేషించడం సర్వసాధారణం కాబట్టి ఆ లెలిల మాటను ఎవరూ నమ్మడం లేదు. 2014లో కూడా ఇదే విధంగా కావేరి వసతిగృహంలో హోమం వెలిగించి పూజ చేస్తున్న పుడు అందులో వామపక్ష విద్యార్థులు నీళ్లు పోశారు. 2016లో ఈ దేశాన్ని ముక్కలు చేస్తామంటూ నినదించిన ఘనత వీళ్లది. దేశం మీద, హిందుత్వ మీద వీళ్లు కక్ష కట్టారు.ఈ విద్రోహ చర్యలను ఏబీవీపీ నిరంతరం వ్యతిరేకిస్తున్నది.

మావోయిస్టులు, వామపక్ష విద్యార్థి సంఘ సభ్యులు, జిహాదిస్టులు అంటే, ఇస్లామిక్ టెర్రరిస్టు మద్దతుదారులు ఇక్కడ యథేచ్ఛగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇక అర్బన్ నక్సల్స్‌కు ఇది నిలయం. తామే దాడి చేసే, తమనే బాధితులుగా నమ్మించేటట్టు చేయడం వీళ్లందరికి బాగా తెలుసు. అందుకు కొందరు మేధావులు, ఉదారవాదులు, మీడియా శక్తి మేరకు సహకరిస్తున్నది. ఉదారవాదాన్ని అడ్డం పెట్టుకుని తమ వ్యతిరేకులను, మరీ ముఖ్యంగా హిందువులను, జాతీయవాదులను ఏ విధంగా వెంటాడతారో మకరంద్ ఆర్ పరాంజపే పుస్తకం జేఎన్‌యు: నేషనలిజమ్ అండ్ ఇండియాస్ అన్‌సివిల్ వార్' చెబుతుంది. అక్కడి ఇంగ్లిష్ భాషా విభాగంలో పనిచేసిన పరాంజపే వామపక్ష విద్యార్థి సంఘాల దాష్టీకానికి బలైనవారే కూడా. అక్కడ ఉన్నదంతా ఉదారవాద రహిత ఉదారవాదమని ఆయన అంటారు. లెలి అనే మాటను ఈయనే ఉపయోగించారు.

వామపక్ష, ఉదారవాద విద్యార్థులు మేధావులమని భావిస్తారు. కానీ వీరిలో ఎవరికీ సొంత అభిప్రాయాలు లేవని అనిపిస్తుందని పరాంజపే అంటారు. పితృస్వామిక వ్యవస్థ, స్త్రీకి స్వేచ్ఛ లేకపోవడం హిందు జీవనంలోనే ఉన్నదని వీరు నమ్ముతున్నట్టు కనిపిస్తారు. కానీ నిజంగానే పితృస్వామిక వ్యవస్థకు ప్రతీకలైన బురఖా, తలాక్ గురించి మాట్లాడరు. స్థూలంగా చెప్పాలంటే హిందూ ధర్మంలో అనాచారాలు ఉన్నాయంటూ ఊదరగొట్టే ఉదారవాదులు ఇస్లాంలో లేదా క్రైస్తవంలో ఉన్న అనాచారాలు, మూఢత్వం గురించి నోరెత్తరు.

తాజా ఘర్షణ గురించి చెప్పాలంటే, ఏప్రిల్ 12న విశ్వవిద్యాలయం అధికారులు విడుదల చేసిన వివరాల ప్రకారం, హోమం దగ్గర పూజలను నిలువరించాలని ప్రయత్నించడం వల్లనే ఘర్షణ తలెత్తింది. కాబట్టి ఏబీవీపీ చెప్పినదే నిజం. వసతిగృహాలలో మాంసాహారం మీద ఎలాంటి నిషేధం లేదు కాబట్టి ఇక్కడ ఆ వివాదం ఏదీ రాదని జేఎన్‌యు రిజిస్ట్రార్ రవికేశ్ చెప్పారు. రామనవమికి కొందరు విద్యార్థులు కావేరి వసతిగృహంలో హోమం వెలిగించి పూజలు చేశారు. దానిని ఇతర విద్యార్థులు భగ్నం చేయాలని చూశారని కూడా ఆయన చెప్పడం విశేషం. వామపక్ష, ఉదారవాద విద్యార్థులు చెప్పేవన్నీ అబద్ధాలేనని అందరికీ తెలుసు. ★

బంకుర జిల్లా కేంద్రంలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. ఈ సందర్భంగా 30 మందిని అరెస్టు చేశారు. ఈ లోక్‌సభ స్థానం నుంచి కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొత్తగా సెక్యులరిజం స్వీకరించినవారి అత్యుత్సాహం ఎలా ఉంటుందో ఉద్ధవ్ ఠాక్రేని చూస్తే సులభంగా అర్థమవుతుంది. ఆయన నాయకత్వంలోని మహావికాస్ అఘాడి పాలనలో గల మహారాష్ట్రలోనూ శ్రీరామనవమికి దాడులు జరిగాయి. దేశ వాణిజ్య రాజధానిగా పేరుగాంచిన ముంబయి మహానగరంలోని మాద్ ఖుర్ ప్రాంతంలో దుండగులు వాహనాలకు నిప్పు పెట్టారు. కొన్నింటిని అపహరించుకుపోయారు. ఈ మేరకు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. ఎప్పటిలాగానే రాష్ట్ర హోంమంత్రి దిలీప్ వాల్సె పాటిల్ ఘటనను ఖండించి చేతులు దులిపేసుకున్నారు. అంతటితో తమ పని అయి పోయిందనిపించుకున్నారు. ప్రస్తుతం మహారాష్ట్ర నవ నిర్మాణ సమితికీ, ఉద్ధవ్ ఠాక్రేకీ నడుమ స్పీకర్ల యుద్ధం నడుస్తున్నది. ఇది ఎంత దూరం వెళుతుందో చూడాలి. మసీదుల మీద స్పీకర్లు గట్టిగా అరిస్తే తాము వాటిలో హనుమాన్ చాలీసాలు పఠిస్తామని ఎంఎన్ఎస్ నేత రాజ్ ఠాక్రే హెచ్చరించి అన్నంత పనీ చేస్తున్నారు. ఈ వివాదం చాలా మలుపులు




తిరుగుతున్నది. ఇలా ఉండగా నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అని పేరు కూడా పెట్టుకుని జాతీయతకు చేటు చేస్తున్న శరద్ పవార్ బలగం హనుమంతుని ఆలయంలో ఇఫ్తార్ విందు ఇవ్వడానికి సిద్ధపడింది.

హిజాబ్ వివాదంతో కర్ణాటకను అల్లకల్లోలం చేసిన ఎస్‌డీపీఐ కొంత ఆలస్యమైనా మళ్లీ అల్లర్లను సాగించింది. సామాజిక మాధ్యమంలో వచ్చిన ఓ పోస్టింగ్ విద్య, వాణిజ్య కేంద్రమైన హుబ్లీ నగరంలో ఉద్రిక్తత ఏర్పడింది. ఈ పోస్టింగ్‌తో మైనార్టీ మతానికి చెందిన కొంతమంది వ్యక్తులు పాత పోలీసు స్టేషన్‌పై దాడి చేశారు. స్టేషన్ ఎదురుగా గల కార్వార రహదారిలో వాహనాలకు నిప్పు పెట్టారు. 12 మంది పోలీసులు గాయపడ్డారు. 60 మంది అనుమాని తులను అరెస్టు చేశారు. కోలార్ జిల్లా ముళబాగల్ లోనూ ఘర్షణలు చోటు చేసుకున్నాయి. నవమి ప్రదర్శనకారులపై దుండగులు దాడులకు పాల్పడ్డారు. కార్లు, బైకులను దహనం చేశారు. శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 7 నుంచి 11 వరకు వివిధ కార్యక్రమాలు జరిగాయి. కలబురగి (ఒకప్పటి గుల్బర్గా)లోని సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంలోని ఒక ఆలయంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) సారథ్యంలో విద్యార్థులు ప్రార్థనలు చేస్తుండగా దుండగులు దాడులకు దిగారు. ఘటనను ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఖండించారు. పర్వత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లోనూ హనుమజ్జయంతి ఊరేగింపు సందర్భంగా దాడులు జరిగాయి. ఇళ్ల పైకప్పుల నుంచి కొందరు దుండగులు రాళ్లు రువ్వారు. దీంతో తొక్కిసలాట జరిగింది. విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు అక్కడకు చేరుకోవడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ నగరంలో జరిగిన ఘటనలు మళ్లీ దేశం దృష్టిని ఆకర్షించాయి. తలోబ్ ప్రాంతంలో నవమి ఊరేగింపుపై దుండగులు దాడులకు దిగారు. పది ఇళ్లు దహనం చేశారు. ఈ సందర్భంగా 77 మందిని పోలీసులు అరెస్టు చేశారు. బర్వానీ జిల్లాలోనూ దుండగులు తమ ప్రతాపం చూపారు. జిల్లాలోని సెంధ్వా పట్టణంలో శోభాయాత్ర సందర్భంగా దాడి జరిగింది. ఒక పోలీసు అధికారి సహా మరో ఆరుగురు గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ప్రభుత్వం మాదిరిగానే ఇక్కడ కూడా శివరాజ్



సింగ్ రాళ్ల దాడికి పాల్పడిన వారి ఇళ్లను వెనువెంటనే కూల్చివేయించారు. అసదుద్దీన్ ఒవైసీ లాంటి వాళ్లు ఇళ్లను కూల్చే హక్కు ఎవరిచ్చారని వాగుతున్నారు. అలాగే సల్మాన్ ఖుర్షీద్ అనే కాంగ్రెస్‌లోని మేధో ముస్లిం మతోన్మాది పిల్లలు చేసినదానికి పెద్దల ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని ప్రశ్నించారు. అంతేగాని, మొదట ముస్లిం మతోన్మాద మూకలు రాళ్లు ఎందుకు రువ్వ వలసి వచ్చిందన్న సంగతి మాత్రం ప్రస్తావించలేదు. వీళ్లు సరే, ఈ దేశంలో ఎవరూ కూడా ముస్లింలు చేసిన దాడులను ఖండించడం అనే చర్యకు చచ్చినా పూనుకోవడం లేదు. హిందువులు ఉత్సవం మీద దాడి ఎందుకు చేశారు అని దాడులకు దిగినవారిని ఎందుకు ప్రశ్నించరు. హిందువుల ఉత్సవాలను, పవిత్ర స్థలాలను అపవిత్రం చేయడం ముస్లిం మతోన్మాదుల జన్మహక్కు అన్నట్టే ఈ మేధావులు వైఖరి ఉంది. ఇంతకాలమైనా, ఇన్ని దాడులు జరుగుతున్నా వీళ్ల వైఖరిలో మార్పు రావడం లేదు. వీళ్లందరిదీ ముస్లింలు దాడులకు దిగినా హిందువులు మౌనంగా భరించవలసిందేనన్న ధోరణి కూడా.

పశ్చిమ రాష్ట్రమైన గోవాలోనూ దాడులు జరిగాయి. వాస్కోలోని బైనా ప్రాంతంలో గల ఇస్లాంపూర్‌లో శోభాయాత్ర సాగుతుండగా దుండగులు రాళ్ల దాడికి దిగారు.

రెండు దశాబ్దాలుగా బీజేపీ పాలనలో ఉన్న గుజరాత్‌ను అల్లకల్లోలం చేయాలని ముస్లిం మతోన్మాదులకు ఆశ ఉండడం సహజం. దానిని నెరవేర్చుకోవడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. ఈ నవమికి అక్కడా ఇలాంటి ఘటనలే చోటుచేసుకున్నాయి. సబర్‌కాంత్ ప్రాంతంలోని హిమ్మత్‌నగర్‌లో శోభాయాత్ర సందర్భంగా అల్లరి మూకలు రాళ్లు రువ్వాయి. వాహనాలను ధ్వంసం చేశాయి. సాయంత్రం 4.15కు రామ్‌జీ మందిర్ వద్ద ప్రారంభమైన ప్రదర్శన ముందుగా నిర్ణయించిన మేరకు క్లాక్ టవర్‌కు చేరుకోవాలి. అయితే మార్గమధ్యంలో సంఘ విద్రోహ శక్తులు ప్రదర్శనను అటకాయించాయి. ఆనంద్ జిల్లా ఖంబాల్ పట్టణంలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ అరెస్టు చేసిన వారిలో ముగ్గురు మౌల్వీలు ఉండటం గమనార్హం. ఇలాంటి ఘటనలు, దాడులు అన్యమత ఊరేగింపులపై జరిగితే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. విపక్షాలు ఉవ్వెత్తున విమర్శలకు దిగుతాయి. మీడియా కూడా ఇదే విధంగా స్పందిస్తుంది. కానీ ప్రస్తుత ఘటనలను ప్రస్తావించేందుకు సైతం కొన్ని మీడియా సంస్థలు వెనకడుగు వేశాయి. వాస్తవాలను కప్పిపుచ్చేందుకు ఇరువర్గాల ఘర్షణ అంటూ అర్థసత్యాలను రాస్తున్నాయి. కొందరు పోలీసు అధికారులు సైతం పైపై చర్యలతో సరిపెడుతున్నారు.

ముస్లిం మతోన్మాదం కశ్మీర్‌ను ఏ స్థితికి తెచ్చిందో మనందరం చూశాం. దాని పక్కనే ఉన్న పాకిస్తాన్, ఆ పక్కనే ఉన్న అఫ్ఘానిస్తాన్‌లో ముస్లిం మతోన్మాదులు ఏం వెలగబెడుతున్నారో కూడా మనం గమనించాం. వాళ్ల వారసులు, ఆ వారసత్వాన్ని ఇక్కడకు కూడా తెస్తామంటే మిగిలిన భారతీయులంతా మౌనంగా ఉండిపోవలసిందేనా? కనీసం షియాలను కూడా గౌరవించలేని ఈ వర్గం భారతదేశంలో వైవిధ్యాన్ని ఎలా మన్నించగలుగుతుంది? ఎనభయ్ శాతం ఉన్న మిగిలిన భారతీయులపై స్వారీ చేద్దామని కొందరు మతోన్మాదులు అర్రులు చాస్తూ ఉంటే అది సాగదని చెప్పడం మేధావులు కర్తవ్యం. పవిత్ర రంజాన్ మాసంలో కూడా హింసకూ, విధ్వంసానికీ పాల్పడే మతాన్ని, దాని ప్రస్థానాన్ని ప్రపంచం ఇప్పటికే అనుమానాస్పదంగా చూస్తున్నది. అయితే భారత్‌లో గాని, ప్రపంచంలో గాని మెజారిటీ సైలెన్స్ గొప్ప చేటు చేస్తున్నది. ముస్లింల ఉద్దేశాలు ఏమిటో, వాటి సాధనకు వారు అనుసరించదలచిన మార్గం ఏమిటో వారి చేత సూటిగా చెప్పించడం అవసరం. అందుకు తగ్గట్టే ప్రపంచం, భారతదేశం వ్యవహరించక తప్పదు. లేకుంటే ముస్లిం మతోన్మాదులు ఇలా పెట్రేగిపోతూనే ఉంటారు. అప్పుడు హిందువులు మౌనం వీడక తప్పదు. ఈ పరిస్థితి ఇంకా ఎంతకాలం కొనసాగాలి? మత మౌఢ్యానికి అడ్డుకట్ట పడేదెప్పుడు? ప్రజలు చైతన్యవంతులైనప్పుడు కుహనా లౌకికవాదుల ఆటలు, వీరి అండతో హింసను ఆశ్రయిస్తున్న మతోన్మాదుల ఆగడాలు సాగవు. ఈ విషయాన్ని మతశక్తులు, వారి సమర్థకులు ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. ★

## పీఎఫ్ఐ మీద నిషేధం?




పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)– గడచిన ఐదారేళ్లలో భారత్‌లో ఎక్కడ ఏ ఘర్షణ జరిగినా వినిపించిన పేరు ఇది. ఈ వివాదాస్పద, మతోన్మాద సంస్థను నిషేధించాలని సీఏఏ అల్లర్ల సమయం నుంచి ప్రయత్నం జరుగుతున్నది. ఏప్రిల్ 10 నాటి శ్రీరామనవమి ఉత్సవాల మీద దాడితో దీని పాపం పండిందని భావిస్తున్నారు. ఈ నిషేధం గురించి కొద్దిరోజులలోనే కేంద్రం ప్రకటన వెలువరించే అవకాశం ఉందని చెబుతున్నారు. సీఏఏ వ్యతిరేక అల్లర్లు, షాహీన్‌బాగ్ శిబిరం ఏర్పాటు, దొంగరైతులు ఎర్రకోట మీద దాడి చేయడం వంటి ఘటనల వెనుక పీఎఫ్ఐ ఉందని రుజువైంది. కొత్త సంవత్సర వేడుకల సమయంలో రాజస్థాన్‌లోని కసౌలిలో, రామ నవమికి మధ్య ప్రదేశ్‌లోని ఖర్గోనెలో జరిగిన అల్లర్ల వెనుక పీఎఫ్ఐ కీలక పాత్ర పోషించిందని చెబుతున్నారు. 2006లో ఈ సంస్థ ఉనికిలోకి వచ్చింది. నివేదికలను బట్టి 2010లోనే ఈ సంస్థ పురోగమనం ప్రభుత్వానికి గుబులు పుట్టించింది. 2017 నుంచి నిషేధం ప్రతిపాదన కేంద్రం వద్ద ఉందని చెబుతారు. కేరళ, ఆంధ్రప్రదేశ్, మణిపూర్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, రాజస్థాన్‌లలో ఈ సంస్థ కార్యకలాపాలు సాగుతున్నాయి. కర్ణాటక హిజాబ్ వివాదం వెనుక ఉన్నది కూడా ఈ సంస్థే.

కరౌలీ హింసాకాండ తరువాత జైపూర్‌లో పీఎఫ్ఐ ఒక ఊరేగింపును కూడా నిర్వహించింది. ఎంత గడుసుతనమంటే, రాజస్థానీల ఉగాదికి రెండు రోజుల ముందే పీఎఫ్ఐ ఆ రోజు కరౌలీలో హింసాకాండ జరగవచ్చునంటూ భయాందోళనలు వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి లేఖ రాసింది. కేరళలో ఎక్కువ మంది ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ కార్యకర్తలను చంపినది కూడా ఈ సంస్థే. ప్రవక్త మీద వ్యాఖ్యలు చేశాడని చెప్పి ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ చేతులు నరికినది కూడా ఈ సంస్థ సభ్యులే. లవ్ జిహాద్‌లో కూడా ఈ సంస్థదే ప్రధాన పాత్ర. ఇందులో ఎక్కువ మంది సభ్యులు నిషేధిత స్టూడెంట్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియాకు చెందినవారే.

ఆఖరికి ముస్లిం ఉగ్రవాదుల మీద ఈగ వాలినా సహించలేని కేరళ సీపీఎం కూడా పీఎఫ్ఐ ఉగ్రవాద సంస్థ అని చెప్పింది. అక్కడ జరిగిన 27 హత్యలతో ఈ సంస్థకు సంబంధం ఉందని పోలీసులు ఆ రాష్ట్ర హైకోర్టుకు ఇచ్చిన వాఙ్మూలం లో ఆరోపించారు. మహారాష్ట్రలో మసీదుల నుంచి లౌడ్ స్పీకర్లను తొలగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందంటూ థానే దగ్గరలోని ముంబ్రాకు చెందిన పీఎఫ్ఐ నాయకుడు అబ్దుల్ మాటిన్ షెఖాని చేసిన తీవ్ర హెచ్చరికలను ఒక జాతీయ టీవీ చానెల్ ప్రసారం చేసింది. ఎంఎన్‌ఎస్ నాయకుడు రాజ్ ఠాక్రే లౌడ్ స్పీకర్ల తొలగింపును గట్టిగా కోరుతున్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో మరింత గట్టిగా పోరాడేందుకు ముస్లింలు ఇంకా ఎక్కువ నిధులు ఇవ్వాలంటూ పీఎఫ్ఐ ఒక వీడియోను కూడా విడుదల చేసింది. ★



ఒక సిద్ధాంతానికి ఉండే బలం దానిని ఆచరించే వ్యక్తుల గుణశీలాల మీద ఆధారపడి ఉంటుంది. కమ్యూనిజం వైఫల్యానికి కొందరు వ్యక్తుల జఘన్య జీవితాలూ; రష్యా, చైనా, క్యూబా మన కళ్లముందే పెట్టుబడిదారి దేశాలుగా మారడం ప్రధాన కారణం. సరిగ్గా క్రైస్తవానిదీ ఇదే పరిస్థితి. కరుణామయుని పేరు మీద పుట్టిన మతంలో పవిత్ర యుద్ధాలూ, ఇంక్విజిషన్‌లా ఎలా చొరబడ్డాయి? ఇది మేధావులు ఆలోచించవలసిన విషయం.

# వివాదాల హాలలూయా

తిరుమల కొండ మీద క్యూలో నిలబడిన భక్తులకు మదర్ థెరిసా సంస్థ మిషనరీలు వచ్చి కరపత్రాలు పంచిపెట్టారు. శ్రీశైలం హిందువుల మహా పుణ్యక్షేత్రం. అక్కడ గోడల మీద యోహాను సువార్త వాక్యాలు నేను చూశాను. మొన్న ఉగాది నాడు ఒక కర్ణాటక భక్తుని తల మీద శామ్యూల్ అనే క్రైస్తవుడు శ్రీశైలంలోనే గొడ్డలితో దాడి చేశాడు. శ్రీశైలంలో క్రైస్తవులు ఎలా దుకాణాలు నడుపు తున్నారు? ఇది అడగకూడదు? తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం మండలం, కె. గంగవరం గ్రామంలోని రామాలయంలో హాలలూయాలు ఎందుకు కూటములు నిర్వహించారు? భక్తుడైన వెంకటరమణ ఈ అకృత్యాన్ని అడ్డుకుంటే అతని మీద హాలలూయాలు దాడి చేసి కేసు పెట్టడం సమర్థనీయమేనా? ఆంధ్రప్రదేశ్‌లోని చాలా దేవాలయాల వద్ద హైందవేతరులు దుకాణాలు నడుపు కుంటున్నారు. ఆ పేరుతో వారి నిర్వాకాలు, ఫలితాలకు శ్రీశైలం ఘటన చిన్న ఉదాహరణ. 2021 శ్రీశైలంలో స్వామివారికి తెచ్చే పూలగంపల చాటున రజాక్ మద్యం బాటిల్స్ తెచ్చిన మాట నిజమేనా? అన్నదాన సత్రం వెనుక బెల్టుషాపులు ఎలా వచ్చాయి? గోశాలలో ఆవులు ఎందుకు చనిపోతున్నాయి? పాపాల చెరువు ప్రాంతంలో గంజాయి సాగు నిజమేనా? హిందువులు పుణ్యక్షేత్రం పవిత్రతను మంటగలుపుతున్న ఈ దుశ్చర్యలకు సంబంధించి ఎవరు సమాధానం చెబుతారు? ఎవరు కారకులు?



ప్రొ. ముదిగొండ శివప్రసాద్
విశ్రాంత ఆచార్యుడు

తెనాలి ఐతానగర్‌లోని సండే స్కూలులో తొమ్మిది సంవత్సరాల బాలుడిపై పాస్టరు అత్యాచారం చేశాడు. ఆ పిల్లవాడి తండ్రి ఫిర్యాదు చేస్తే కేసు బయటకు రాకుండా మనోరంజని అనే క్రైస్తవ స్త్రీ ఆయనకు కోటి రూపాయలు ఇవ్వజూపింది. 'ఈ వార్త వెలుగులోకి వస్తే ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు మనల్ని విమర్శిస్తారు' అని ఆమె చెప్పిన మాటలు రికార్డయి నాయి. మనోరంజని ఏపీ మైనారిటీ ఫైనాన్షియల్ కమిషన్ చైర్‌పర్సన్. 'నాకు డబ్బు అక్కరలేదు. నా కుమారుడికి పట్టిన గతి మరొకడికి పట్టకూడదు' అన్నాడు ఆ బాధిత విద్యార్థి తండ్రి. ప్రతి సండే స్కూలులోను దేశద్రోహాన్ని నేర్పుతుంటారు. నేను రాముణ్ణి, కృష్ణుణ్ణి, గణేషుణ్ణి పూజించను అని విద్యార్థుల చేత ప్రవీణ్‌కుమార్ అనే ఆఫీసర్ సమక్షంలో ప్రమాణం చేయించిన ఘటన తెలంగాణలో జరిగింది. ఈయన ఇటీవల ఒక రాజకీయ పార్టీని స్థాపించాడు. కేసీఆర్ గడీని నా 'ఏనుగు' (బీఎస్‌పీ ఎన్నికల గుర్తు) బద్దలు కొడుతుంది అని ప్రకటించాడు. మేరీ ఒక క్రైస్తవురాలు. చర్చిలో ఈమెకు సకల మర్యాదలూ దక్కుతూ ఉండేవి. తర్వాతి కాలంలో ఆమె అయ్యర్ అనే తమిళ బ్రాహ్మణుణ్ణి వివాహం చేసుకొని, హిందూమతంలోకి వచ్చింది. దీనితో హాలలూయాలు పగబట్టారు. 'ఏమే పోరంబోకూ!' అని తిడుతూ పాస్టరు సాంబశివరావు ఈమెను అవమానించాడు. సాంబశివరావు తండ్రి హిందువు. తన కొడుకును గుంటూరు సమీపంలోని కాకాని శివాలయానికి తీసుకొని పోయి నామకరణం చేశాడు. ఆర్థిక లాభాలతో సాంబశివరావు క్రైస్తవం పుచ్చుకొని హిందూ పురాణాలను అశ్లీల భాషలో తిట్టడం మొదలుపెట్టాడు. మతం మారిన తర్వాత కూడా ఇతడు హిందువుల పేర్లు పెట్టుకోవడం మోసం కాదా? మనోరంజని, ఆరోగ్యం, ఆశీర్వాదం, లవణం ఇలాంటి సెక్యులర్ నామాలు నాస్తికులు, క్రైస్తవులు కూడా పెట్టుకుంటున్నారు. ఒక వ్యక్తికి చర్చి రిజిస్టర్‌లో ఒక పేరు, గవర్నమెంటు రిజిస్టర్‌లో మరొక పేరు ఉండడం సర్వ సామాన్యం. ఇందుకు కారణం చర్చిలో పదిశాతం వాటా క్రైస్తవ భక్తుల నుండి (దశాంశం) ఈ దైవజనులు సంపాదించు కుంటూ ప్రభుత్వం (రాజ్యాంగం) కల్పించిన ఆరక్షణలను ఎస్.సి., ఎస్.టి.ల కోటాలను కూడా అనుభవిస్తూ ఉంటారు. ఇంకా అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి అనేక క్రైస్తవ దేశాల నుండి భారీగా మత మార్పిడి నిధులు రకరకాల పేర్లతో లభిస్తూ ఉంటాయి. ఎన్‌జీవో ఫండ్స్ ఇలాంటివే. వీటిని దేశంలో అస్థిరత నెలకొల్పడానికి కూడా ఉపయో గించాలని శత్రు దేశాలు నిర్దేశిస్తూ ఉంటాయి.

ఆత్మకూరులో ఏం జరిగింది? ఇది కర్నూలు జిల్లాలోనిది. అక్కడ ఒక ముస్లిం కుటుంబం ఉండేది. భార్యాభర్తలిద్దరూ మరణించాక వారింటి స్థలంలో ఒక మసీదు నిర్మించే ప్రయత్నం జరిగింది (2022). స్థానిక జాతీయ రాజకీయ నాయకుడు శ్రీకాంతరెడ్డి

వెళ్లి నిర్మాణానికి పోలీసుల, మునిసిపాలిటీ అధికారుల అనుమతులున్నాయా? అని ప్రశ్నించాడు. అంతే! అరగంటలో 3000 మంది ఉగ్రవాదులు ఒక్కసారిగా దాడి చేశారు. ఇంత త్వరగా ఈ వార్త ఇన్ని వేల మందికి ఎలా చేరింది? అంటే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలలో క్రియాత్మకంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలు రాయలసీమలో ప్రవేశించాయని అర్థం. పోలీసుస్టేషనును ధ్వంసం చేశారు. ఆ జిల్లాల్లో సంస్థాగతంగా సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా అనే పేరుతో ఈ ఉగ్రవాద సంస్థ బలంగా పనిచేస్తున్నది. ఏపీ హలలూయాలు వీరికి ఎందుకు మద్దతునిచ్చారు? తూర్పుగోదావరి జిల్లా అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయ రథం తగలబడితే ఎవడో పిచ్చివాడు తేనె పట్టుకోసం పొగ పెట్టాడని సర్ది చెప్పారు.

శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడ కనకదుర్గ గుడిలో జరిగిన ప్రత్యక్ష ప్రసారాల వీడియోలో ఏసు నామ ప్రచారం ఎందుకు జరిగింది?

2021లో శ్రీకాళుకుం జిల్లాలోని రామతీర్థం లోని శ్రీరాములవారి విగ్రహం తల నరికి కోనేరులో పడవేసింది ఎవరు? అందరికీ తెలుసు. అయినా పట్టించుకోలేదు. మరిచిపోయాం కూడా! ఇదే వెయ్యేళ్ల భారతదేశ చరిత్ర. 08.04.2022 కాణిపాకం శ్రీ గణేశ దేవాలయంలో వసంతోత్స వాలలో చేసిన అలంకరణలల్లో అన్యమతం ఫ్లెక్సీలు ఎలా వచ్చాయి? శ్రీరాముడి తండ్రి గుర్రమా? భూతమా? అంటూ పాస్టర్ గానీ జాన్సన్ (విశాఖ) ఎందుకు సోషల్ మీడియాలో వీడియో పెట్టవలసి వచ్చింది?

సిరాజ్ రహమాన్ అనే వ్యక్తి ఇటీవల సోషల్ మీడియాలో ఒక వీడియో పెట్టాడు. వాల్మీకి మహర్షి వశిష్ట మహారాజుకు ఆవు మాంసం వండి పెట్టాడన్నది దాని సారాంశం. గీత 7-252లో గోవధ ఉందట. గోవును చంపి ఇంద్రునికి పెట్టినట్టు ఉపనిషత్తులలో ఉందట. ఇవీ సెమిటిక్ మతస్థుల ప్రసంగాలు. వశిష్ట "మహారాజు" ఏమిటి? గీత 7వ అధ్యాయంలో 252 శ్లోకాలు ఉండటం ఏమిటి?

పాల్ దినకరన్ తమిళనాడులో నిర్వహించే కారుణ్య సంస్థలు చేసే భూ కబ్జాలు జగద్విదితం. సహాయ మేరీ, రాక్వెల్ మేరీ పెట్టిన బాధలు తట్టుకోలేక యం. మురగనాథన్ కుమార్తె లావణ్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన 19.01.2022 తమిళనాడు తంజావూరు జిల్లాలో జరిగింది. ఇలా బలవంతపెట్టి మత మార్పిడులు చేయవలసిన అవసరం ఈ హలలూయాలకు ఎందుకు కలిగింది? కేరళలో ఫ్రాంకో ములక్కల్ అనే ఫాదర్ ఎందరో మత కన్యలను (నన్స్) గర్భవతులను చేసినట్టు


సిరాజ్ రహమాన్ అనే వ్యక్తి ఇటీవల సోషల్ మీడియాలో ఒక వీడియో పెట్టాడు. వాల్మీకి మహర్షి వశిష్ట మహారాజుకు ఆవు మాంసం వండి పెట్టాడన్నది దాని సారాంశం. గీత 7-252లో గోవధ ఉందట. గోవును చంపి ఇంద్రునికి పెట్టినట్టు ఉపనిషత్తులలో ఉందట. ఇవీ సెమిటిక్ మతస్థుల ప్రసంగాలు. వశిష్ట "మహారాజు" ఏమిటి? గీత 7వ అధ్యాయంలో 252 శ్లోకాలు ఉండటం ఏమిటి?


ఆరోపణలు ఎదుర్కొన్నాడు. హైదరాబాదు బోడుప్పల్ చర్చిలోని సాధు చినవెంకటేశ్వర్లు అలియాస్ జోసఫ్ చేసిన దుర్మార్గాలు ఇటీవలి కథలే.

ఇటీవల కర్ణాటకలోని శివమొగ్గ (షిమోగా)లో మరికంబ ఉత్సవాల్లో హైందవేతరులు దుకాణాలు నడపకుండా చూచారు. ఇది సెక్యులరిజాన్ని తిరస్కరించడమేనన్నారు కాంగ్రెసు, కమ్యూనిస్టు నేతలు. చైనా ఆర్థిక లాభాల కోసం మహాలక్ష్మి, గణేశ విగ్రహాలను లక్షల సంఖ్యలో నిర్మించి వినాయక చవితి, దీపావళి పండుగలకు భారతీయ మార్కెట్‌లోకి పంపి ఆర్థికంగా దేశాన్ని కొల్లగొట్టడం మాత్రం సెక్యులరిజం అనుకోవాలి. క్రైస్తవ విద్యాసంస్థలు విద్యార్థినుల గాజులు, రిబ్బను, బొట్లు, ఆభరణాలపై చిరకాలంగా నిషేధం అమలు చేస్తూ ఉంటే ఈ కాంగో కమ్యూనిస్టులు ఇప్పటివరకు నోరెత్తలేదు. కాని ఉడిపిలోని ఒక చిన్న పాఠశాలలో డ్రెస్‌కోడ్‌కు భిన్నంగా ముస్లిం ఆడపిల్లలు హిజాబ్ ధరించి రావడాన్ని నిషేధిస్తే అంతర్జాతీయ వివాదమై పోయింది. విద్యార్థులు ఎవరైనా పాఠశాల డ్రెస్‌కోడ్‌ను అనుసరించడవలసిందేననీ, ఇందుకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం ఇచ్చిన ఆదేశం చట్ట విరుద్ధం కాదనీ చెప్పింది. కానీ వివాదం




వివాదమే, కోర్టు తీర్పులు కోర్టు తీర్పులే.

రాలివ్ (ఇస్లాంలోకి మతం మార్చుకోండి), సాలివ్ (లేదా లోయను వదిలిపొండి), గాలివ్ (లేదంటే చావండి)- భారతదేశంలో అంతర్భాగమైన కశ్మీరులో వినబడే నినాదమిది. దీనిని అక్కడి రాజకీయ నాయకులు బహిరంగంగా బలపరుస్తు న్నారు. పొగ చూరిన ఏచూరి వర్గం జెఎన్‌యు విద్యార్థుల చేత ఆజాద్ కశ్మీర్ అనుకూలంగా నినాదాలిప్పించారు. ఇంకా వివరాలు కావాలంటే 'ది కశ్మీర్ ఫైల్స్' సినిమా చూడవచ్చు. 'కశ్మీరీ పండితులారా! ఆడవాళ్లను మా కోసం వదిలి మగవాళ్లంతా కశ్మీర్‌ను వదిలి పొండి'-అన్నది ఉగ్రవాదుల పిలుపు.

ఈ శ్రీరామనవమికి కర్ణాటక, గోవా, జార్ఖండ్, గుజరాత్, బెంగాల్ వంటి వివిధ రాష్ట్రాలల్లో ఊరేగింపుల మీద రాళ్లవర్షం కురిసింది. కొందరు చనిపోయారు. జెఎన్‌యులో శ్రీరామనవమి జరుపుకుంటే వామపక్ష సంఘాల విద్యార్థులు ఎందుకు దాడి చేశారు? ఇప్పుడు అర్థమయింది కదా ఈ అల్లర్ల వెనుక హలలూయాలు, అల్లాహో అక్బర్‌లు ఉన్నారని. రాహుల్ గాంధీ ఈ మధ్య ఒక ఉపన్యాసంలో విద్వేషం దేశాన్ని బలహీన పరుస్తుందంటూ నీతులు చెప్పారు. ఇంతకీ ఆ విద్వేషం ఎవరిది? ఈయన దృష్టిలో దెబ్బలు తిన్న రామ భక్తులదేనని తాత్పర్యం. వంద ఏండ్లుగా ఈయన తాతముత్తాతలు ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషించారు. భిన్న సంస్కృతీ సమ్మేళనమైన భారతదేశాన్ని కాపాడుకుందాం అని రాహుల్ హితవు పలికాడు. ఈ వాక్యానికి అర్థం ఏమిటి? క్రైస్తవీకరణం, జిహాదీ ఉగ్రవాదదాడులు జరుగుతున్నా అదంతా భిన్న సంస్కృతుల సమ్మేళనమేనా? హిందుత్వం తన అస్తిత్వాన్ని కోల్పోవాలని ఈయన ప్రసంగ సారాంశం. ఈ భిన్న సంస్కృతీ సమ్మేళన వాదం పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఏమైంది?

దేశంలో ఎక్కడెక్కడో ఏవేవో సంఘటనలు జరుగుతూ ఉంటాయి. చాలా సంఘటనలు ప్రజలు పట్టించుకోరు. సోషల్ మీడియాలో వాటికి ప్రాధాన్యం ఉండదు. అయితే వీటన్నింటినీ జతకూర్చి సమన్వయం చేసి విశ్లేషిస్తే ఇవి వేరు వేరు సంఘటనలు కావనీ, ఇదొక అంతర్జాతీయ కుట్ర అనీ తెలుస్తుంది. ★



# స్వీడన్‌లో తీవ్రమవుతున్న ఇస్లాం వ్యతిరేకత

ఇస్లాంలో రోజురోజుకూ పెరుగుతున్న విపరీత ధోరణులకు ముల్లును ముల్లుతోనే తీయాలి అన్న సమాధానమే సరైనదని కొందరు భావిస్తున్నారా? చాలా పాశ్చాత్య దేశాలు ముస్లిం సమాజం మీద ద్వేషాన్ని బాహాటంగానే వ్యక్తీకరిస్తున్నాయి. అయితే స్వీడన్ ఇంకొక అడుగు ముందుకు వేసింది. ఆ దేశం ఏప్రిల్ ఆరంభం నుంచి ఇస్లాం వ్యతిరేక ప్రదర్శనలతో, వారి మత గ్రంథం దహనం కార్యక్రమాలతో అట్టుడుకున్నది.

స్వీడన్‌కు చెందిన సంప్రదాయ, మిత వాద సంస్థ ఒకటి ఇస్లాంకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలు పతాక స్థాయికి చేరాయి. ఇటీవల ముస్లిం పవిత్ర గ్రంథం ఖురాన్‌ను ఆ సంస్థ ఒక పథకం ప్రకారం లింకోపింగ్ అనే నగరంలో దగ్ధం చేసింది. దీనితో ఆ దేశంలోని పలు నగరాలలో ఇప్పుడు విధ్వంసం, హింస చోటు చేసుకుంటున్నాయి. ఒక పక్షం నుంచి స్వీడన్ అంతటా ముస్లిం వ్యతిరేక ప్రదర్శనలు, హింసాకాండ జరుగుతున్నాయి. ఈస్టర్ వారంతంలో మత గ్రంథం దగ్ధం ఘటన జరిగింది.

రంజాన్ మాసంలోని ఒక వారాంతంలో సంప్రదాయవాద, అతివాద వర్గాలు ఖురాన్‌ను దగ్ధం చేసే ఉద్దేశంతోనే ఒకచోట చేరాయి. దానితో ఉద్రిక్తతలు పెరిగాయి. ఆందోళనకారులు పోలీసులతో బాహాబాహీకి దిగారు. తొమ్మిది మంది పోలీసులు గాయపడ్డారు. దరిమిలానే దేశంలోని కొన్ని నగరాలకు కూడా ఆ అల్లర్లు పాకాయి. 26 మంది పోలీసులు, 14 మంది పౌరులు గాయపడ్డారు. ఈ వేడి కొనసాగుతూ ఉండగానే డేనిష్-స్వీడిష్ రాజకీయ నాయకుడు రస్మస్ పలూడాన్ తాను స్వీడన్ అంతటా పర్యటించనున్నట్టు ప్రకటించారు. ఈయన పర్యటన ఉద్దేశం ఏమిటో తెలుసుకోవాలంటే ఈయన ఏమిటో ముందు తెలియాలి. పలూడాన్ వలసదారుల రాకను నిరాకరించే, ఇస్లాంను వ్యతిరేకించే సంస్థ హార్డ్‌లైన్ నేత. రంజాన్ సందర్భంగా చేపట్టే తన యాత్ర ఇస్లాంకు గుర్తుగా ఉండిపోతుందని చెబుతున్నారు. పలూడాన్ గత కొద్దికాలంగా వలసలకు, ఇస్లాంకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నాడు. ఇతడిని 2020లో ఫ్రాన్స్‌లో అరెస్టు చేసి ఇక్కడకు తీసుకువచ్చారు. కానీ స్వీడన్‌లో ఇతడు నిర్వహిస్తున్న ఇస్లాం వ్యతిరేక ప్రదర్శనలకు ప్రభుత్వ అనుమతి ఉంది. అదే సమయంలో ఖురాన్‌ను దగ్ధం చేయాలంటూ పిలుపునిచ్చి ఇందుకు ప్రజలను సమాయత్తం చేస్తున్నారన్న ఆరోపణల మీద మరో నలుగురిని బెల్జియంలో అరెస్టు చేయడం విశేషం.

స్వీడన్‌లో కూడా నిరసన ప్రదర్శన అంటేనే రాళ్లు రువ్వడమే. చిత్రంగా దక్షిణ స్వీడన్ పోలీస్ శాఖ అధికార ప్రతినిధి కిమ్‌హిల్డ్ ఒక ప్రకటన చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కాబట్టి తాము ముస్లిం వ్యతిరేక ప్రదర్శనలను రద్దు చేయడం లేదని ఆ ప్రకటన సారాంశం. స్వీడన్ తూర్పు తీరంలోని లింకోపింగ్ నగరంలో జరిగిన ఖురాన్ దగ్ధం ఆందోళనలో ముగ్గురు పోలీసులు గాయపడగా వారిని ఆసుపత్రిలో చేర్చవలసి వచ్చింది. తరువాత నూర్‌కోపింగ్ నగరంలో కూడా ఇదే వివాదంతో అల్లర్లు జరిగాయి. ప్రధాని ఆండర్సన్ కూడా ఒక వివరణ ఇచ్చారు. స్వీడన్‌లో తమ అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి ప్రజలకు స్వేచ్ఛ ఉంది. ఆ అభిప్రాయాలు మంచివి కావచ్చు, అవాంఛనీయమైనవి కూడా కావచ్చు. వాటిని మేం అనుమతిస్తాం. అది మా ప్రజాస్వామ్యంలో భాగం. దీనిని మీరు ఎలా అర్థం చేసుకున్నా మాకు బాదరబందీ కూడా లేదు. కానీ మీరెవరూ హింసను ఎంచుకోకూడదు. హింసను మాత్రం మేము ఎన్నటికీ అనుమతించబోం అన్నారు.

ఖురాన్ దగ్ధం వివాదంతో ప్రస్తుతం దేశమంతటా అల్లరు జరుగుతున్న నేపథ్యంలో మరొక మితవాద పార్టీ నాయకుడు స్ట్రామ్ కుర్స్ కూడా తాజాగా మరొక ప్రకటన చేశాడు. తాను కూడా ఖురాన్‌ను దగ్ధం చేస్తాననీ, అంతేకాకుండా పందిమాంసం రక్తం చల్లుతానని ప్రకటించాడు. దీనిని వ్యతిరేకిస్తూ నిరసనలు చేపట్టిన వారికీ, పోలీసులకీ మధ్య మధ్య స్వీడన్‌లోని ఉరేబ్రోలో ఘర్షణ జరిగింది. స్ట్రామ్ అన్నంత పనీ చేశాడు. ఇతడు నిర్వహించిన మత గ్రంథం దగ్ధం కార్యక్రమానికి పోలీసులు రక్షణ కూడా కల్పించారు. ఇతడు మాల్మో అనేచోట ఈ కార్యక్రమం నిర్వహించాడు. పైగా లాండ్స్‌క్రోనా అనేచోట మొదట స్ట్రామ్ ఈ కార్యక్రమం చేయాలని అనుకున్నాడు. కానీ శాంతిభద్రతల సమస్యను బట్టి వేదికను మార్చారే తప్ప, రద్దు చేయలేదు.

దేశంలో జరిగిన విధ్వంస కాండను ప్రధాన మంత్రి మాగ్దలీనా ఆండర్సన్ ఖండించారు. 'స్వీడన్ పోలీసుల మీద ఎవరు దాడి చేశారో, వారు స్వీడన్ ప్రజాస్వామిక వ్యవస్థ మీద కూడా దాడి చేసినట్టేనని నేను స్పష్టం చేయదలుచుకున్నాను. హింసాకాండకు పాల్పడిన వారు అరెస్టు కావలసిందే. శిక్ష అనుభవించవలసిందే. వీరు కఠిన కారాగార వాస శిక్ష భరించవలసిందేనని ఆమె హెచ్చరించారు.

స్వీడన్‌లో ఇప్పుడు ఇస్లాంకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ దాడికి 1960లోనే బీజాలు పడినాయి. 1970లలో మధ్య ఆసియా నుంచి కూడా వలసలు జరిగాయి. 2019 నాటి లెక్కల ప్రకారం ఇక్కడ 200,445 మంది ముస్లింలు ఉన్నారు. వీరిలో అధికులు ఇరాక్, సోమాలియా, అఫ్ఘానిస్తాన్ నుంచి వలస వచ్చినవారు. 2004–2012 మధ్య ఇక్కడ ముస్లిం జనాభా పెరిగింది. అంటే స్వీడన్ మొత్తం జనాభాలో వీరు ఆరు శాతం. ఇక్కడ మొదటి మసీదును నిర్మించినది 1976లోనే.

2019లో స్కురూప్ అనే పట్టణంలోని మునిసిపాలిటీ విద్యాసంస్థలలో బుర్ఖా ధారణను నిషేధించింది. ఇక్కడ ఆనర్ కల్చర్ కేసులు ఎక్కువ. కుటుంబ సభ్యులే బాలికల చేత బుర్ఖాను బలవంతంగా ధరించేటట్టు చేస్తున్నారని గోటెబోర్గ్స్ పోస్టన్ అనే పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. బుర్ఖా ధరించడానికి బాలికలు నిరాకరిస్తే తీవ్రంగా దండించడంతో పాటు, వంటింటి సామానుతో కాల్చి వాతలు పెడతారని కూడా ఆ కథనంలో ఆ పత్రిక వెల్లడించింది. 1960 నుంచి ఇక్కడ ఇస్లాంలోకి మతాంతరీకరణలు (3,500) కూడా జరిగాయని స్వీడన్ చర్చ్ ఆరోపిస్తున్నది.

ఇలా ఉండగా స్వీడన్‌లో ఖురాన్ గ్రంథం దగ్ధం ఘటన క్షణాలలో ఆ దేశ విదేశ సంబంధాలను ప్రభావితం చేయడం మొదలుపెట్టింది. ఇరాన్ విదేశ వ్యవహారాల శాఖ తమ దేశంలోని స్వీడన్ రాయబారిని పిలిచి, రెండు దేశాల సంబంధాలు ఈ ఘటనతో తీవ్ర పరిణామాలను చూస్తాయని హెచ్చరించారు. అలాగే సౌదీ అరేబియా కూడా ఆ ఘటనను తీవ్రంగా ఖండించింది. ఇదంతా చూస్తుంటే ఇస్లాం మీద ప్రపంచం వైఖరి ఏ రూపు తీసుకోబోతున్నదనే ఆందోళన కలుగుతుంది. ★

# మళ్లీ కొవిడ్ అలికిడి



నాలుగో దశ కొవిడ్‌ను ప్రపంచంతో పాటు భారత్ కూడా ఎదుర్కొనక తప్పదా? ఈ దశ గురించి పెద్దగా భయాలూ, అంచనాలూ లేకున్నా, ఏప్రిల్ 18న హఠాత్తుగా కేసులు రెట్టింపు కావడం మళ్లీ అప్రమత్తంగా ఉండవలసిన పరిస్థితులు తలెత్తాయి. అంతకు ముందు తేదీలలో రోజువారి వేయి వరకు కేసులు నమోదవుతూ ఉంటే, ఆదివారం 1,150 మందిలో వైరస్ లక్షణాలు కనిపించగా, సోమవారం ఒక్కసారిగా 2,183 కేసులు నమోదయ్యాయి. చిత్రం ఏమిటంటే 214 కొవిడ్ మరణాలు నమోదు కాగా, అందులో 213 మరణాలు ఘనత వహించిన కమ్యూనిస్టు పాలక కేరళలో సంభవించాయి. ఏప్రిల్ 19 నాటికి భారతదేశంలో కొవిడ్ మరణాలు 5,21,996. మొత్తం వైరస్ సోకినవారు 43,045,527. కోలుకున్నవారు 42,511,701. ఇక, ప్రపంచంలో ఇంతవరకు నమోదైన కేసులు 50.5 కోట్లు. మృతులు 62 లక్షలు. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్క.

భారత్ మీద, మోదీ పాలన మీద బురద చల్లడమే ధ్యేయంగా ప్రపంచంలో చాలా సంస్థలు, పత్రికలు, నాయకులు శ్రమిస్తున్నారు. అందులో లాన్సెట్ (ఇంగ్లండ్) కూడా ఒకటని అనుకోవచ్చు. మార్చి 11న ఈ సంస్థ విడుదల చేసిన లెక్క ప్రకారం భారతదేశంలో కొవిడ్ కారణంగా మరణించినవారి సంఖ్య 40 లక్షలు. 2020 జనవరి నుంచి, 2021 డిసెంబర్ వరకు సంభవించిన మరణాలుగా వీటిని లాన్సెట్ చూపుతున్నది. ఆ సమయంలో మరణించిన వారు 4.89 లక్షలని భారత అధికారులు చెబుతున్నా, వాస్తవంగా 40.7 లక్షల మంది చనిపోయారని ఆ సంస్థ అభిప్రాయపడుతున్నది. అసలు ప్రపంచంలో సంభవించిన మరణాల సంఖ్యలో కూడా నిజం లేదని ఈ సంస్థ ప్రకటించింది. రెండేళ్లలో 59.4 లక్షల కొవిడ్ మరణాలు సంభవించాయని దేశాలు చెబుతున్నా, అంతకు మూడు రెట్లు మరణాలు(1.89 కోట్లు) సంభవించాయని చెబుతోంది. భారత్ తరువాత అమెరికా (11.3 లక్షలు), రష్యా (10.7 లక్షలు), మెక్సికో (7.98 లక్షలు), బ్రెజిల్ (7.92 లక్షలు)లలో ఎక్కువ మరణాలు సంభవించినట్టు లాన్సెట్ నివేదిక చెబుతోంది.

భారత్‌కు సంబంధించి లాన్సెట్ ఇచ్చిన నివేదిక మరీ హాస్యాస్పదంగా ఉంది. ప్రపంచంలోనే మొత్తం 62 లక్షలు చనిపోయారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. అంటే 40 లక్షలు ఒక్క భారతదేశంలోనే మరణాల సంఖ్య ఉంటే, మిగిలిన దేశాలలో సంభవించినవి 22 లక్షలేనా? అందుకే ఈ లెక్కను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క విధానంతో ఈ లెక్కలు సేకరించారని కేంద్ర ప్రభుత్వ అధికారులు చెప్పారు.

లాన్సెట్ నివేదిక పట్టుకుని 'ది న్యూయార్క్ టైమ్స్' పత్రిక ఒక వార్తను వండి వార్చింది. అది పట్టుకుని రాహుల్ గాంధీ అనే కాంగ్రెస్ నాయకుడు మోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శించడానికి ప్రయత్నించారు. మోదీ తాను నిజం చెప్పరు. మరొకరిని చెప్పనివ్వరు అంటూ ట్విట్టర్‌లో రాహుల్ రెచ్చిపోయారు. న్యూయార్క్ టైమ్స్ క్లిప్పింగ్‌నే స్క్రీన్‌షాట్‌గా చేసుకున్నారు కూడా. భారతదేశంలో భారీగా సంభవించిన కొవిడ్ మరణాల గురించి ప్రచురించనీయకుండా ప్రపంచ ఆరోగ్య సంస్థను భారత్ అడ్డుకున్నదని ఆ వార్తాకథనం సారాంశం. ఆ నివేదిక ప్రకారం భారత్ వెల్లడించిన మరణాల కంటే, ఎనిమిది రెట్లు ఎక్కువ మరణాలు సంభవించినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ కనుగొన్నది. ఈ లెక్కన చూసినా ప్రపంచ మరణాలు 62 లక్షలు ఎలా అవుతాయి? ఇందులో అబద్ధం ఎవరిది? ఎప్పుడూ భారత్‌ను, బీజేపీని ఆడిపోసుకునే న్యూయార్క్ టైమ్స్ పత్రికదా? అడ్డదిడ్డమైన ప్రసంగాలకు, అవాకులూ చెవాకులకూ చిరునామాగా ఉండే రాహుల్‌దా? భారత్ నిరోధించగానే వాస్తవ మరణాల సంఖ్య చెప్పకుండా ఆగిన ప్రపంచ ఆరోగ్య సంస్థదా?

ఆక్సిజన్ అందని కారణంగా చనిపోయిన వారు ఒక్కరు కూడా లేరని ఇప్పటికీ కేంద్రం అబద్ధం చెబుతున్నదని రాహుల్ ట్వీట్‌లో రాశారు. కొవిడ్‌తో మరణించినవారు ఐదు లక్షలు కాదు, నలభయ్ లక్షలు. వాళ్లంతా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే చనిపోయారని రాహుల్ ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం లెక్క చెబుతున్న మృతుల కుటుంబాలకైనా నాలుగు లక్షల వంతున మోదీ నష్టపరిహారం చెల్లించాలని రాహుల్ చెబుతున్నారు.

దేశానికో పద్ధతిన మరణాలను లెక్కిస్తామంటే భారత్ ఎలా అంగీకరిస్తుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు ప్రశ్నిస్తున్నారు. అయినా న్యూయార్క్ టైమ్స్‌కు ఒక్క భారత్‌లో సంభవించిన మరణాల మీద, అందులోని వాస్తవాల మీద ఇంత శ్రద్ధ ఎందుకని కూడా అధికారులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి కొవిడ్ మరణం గురించి రాష్ట్రాలు సమగ్రమైన సమాచారంతో నమోదు చేశాయని అధికారులు చెబుతున్నారు. ఆ నివేదిక కూడా అంతర్జాతీయ సంస్థలు నిర్దేశించిన తీరులోనే ఉన్నాయని కూడా చెప్పారు. చాలా రాష్ట్రాలు ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించిన సంగతి మరచిపోరాదని వారు గుర్తు చేస్తున్నారు.

అదేం చిత్రమో, రాహుల్ ఏది మాట్లాడినా అది అంటువ్యాధిలా వెంటనే పాకిస్తాన్ అధికార టీవీ పీటీవీలో మారుమోగిపోతూ ఉంటుంది. నలభయ్ లక్షల కొవిడ్ మరణాలంటూ రాహుల్ చేసిన ట్వీట్‌ను ఆ టీవీ పెద్ద ఆధారంగా తీసుకుని భారత్‌ను బెదరగొట్టాలని చూసింది. కొవిడ్ మరణాల సంఖ్య విషయంలో భారత ప్రభుత్వం అబద్ధాలు చెబుతున్నదంటూ ఆ దేశ ప్రతిపక్ష నేత ఆరోపిస్తున్నారంటూ రాహుల్ పైత్యానికి కొంత సొంత కవిత్వం చేర్చింది. అందుకే రాహుల్ గాంధీ పాకిస్తాన్‌కీ, చైనాకీ కూడా వ్యూహాత్మక ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని బీజేపీ ఆరోపించింది. బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్, గల్వాన్ లోయ విషయంలో ఇదే జరిగిందని ఆ పార్టీ ఆరోపించింది. ప్రస్తుతం చైనాలో లాక్‌డౌన్ అమలవుతున్నది. నిజానికి అది లాక్‌డౌన్ అనేకంటే యుద్ధ ఖైదీల బందిఖానా అనవచ్చు. వారిని కూడా అంత దారుణంగా చూడరని ప్రపంచమంతా కోడై కూస్తున్నది. మానవత్వం మీద, వాస్తవాల మీద రాహుల్‌కి గౌరవం ఉంటే చైనా నిర్వాకం గురించి ప్రపంచానికి చెబితే బావుంటుంది. కనీసం తన మాటను శిరోధార్యంగా భావించే పాకిస్తాన్‌కు చైనాలో జరుగుతున్నదేమిటో చెబితే మంచిది. అక్కడి ఆర్తనాదాలు, పెంపుడు జంతువుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న అమానుష కాండలను ప్రపంచానికి రాహుల్ చెప్పాలి. ★




తిరుమల కొండమీద జరిగిన తొక్కిసలాట దేశం దృష్టిని ఆకర్షించింది. ఎందరో భక్తుల మనోభావాలను గాయపరిచింది కూడా. సెక్యులర్ అని చెప్పుకునే ప్రభుత్వాల హయాంలో వెంకన్న బాధలు ఒకరకం. క్రైస్తవ అనుకూల ముద్ర ఉన్న వైకాపా ప్రభుత్వ హయాంలో బాధలు మరొకరకంగా ఉన్నాయి. మొత్తానికి తిరుమల వెంకన్నకీ, ఆయన భక్తులకీ ప్రభుత్వాల నుంచి హింస తప్పడం లేదు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం హిందూధర్మ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నది అని ఎవరైనా ఆరోపిస్తే ఖండించడం కష్టం. దేవస్థానంలో ప్రభుత్వం ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పడానికి తిరుమల గొప్ప ఉదాహరణ.

ప్రముఖ ఆలయాల నిర్వహణ విషయాల్లో అనవసర జోక్యం, భక్తులకు సౌకర్యాలు కల్పించక పోవడం, ఇబ్బందులు సృష్టించడం వెనుక హిందూ ధర్మాన్ని కావాలనే అవమానానికి గురిచేస్తున్నట్లు హిందూ సంస్థలు ఆరోపిస్తున్నాయి. పవిత్ర తిరుమల క్షేత్రంలో భక్తులకు దర్శనాలు చేయించడంలో, వారికి వసతి సౌకర్యాలు కల్పించడంలో, ఆర్జిత సేవల టిక్కెట్లు భారీగా పెంచడం వంటి చర్యలన్నీ పథకం ప్రకారం హిందూధర్మంపై ప్రభుత్వం చేస్తున్న దాడిగా చెప్పవచ్చు. దేవాయాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా వైకాపా ప్రభుత్వం మార్చింది. పదవులు ఇవ్వని వారందరికీ తిరుమల, తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమించింది. కాని కార్యనిర్వహణ వహించే పూర్తిస్థాయి ఎగ్జిక్యూటివ్ అధికారిని మాత్రం నియమించలేదు. ఈఓ జవహర్‌రెడ్డికి సిఎంఓలో అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన నెలలో 20 రోజుల పాటు బయటే ఉంటారు. పార్ట్‌టైం ఈవో ధర్మారెడ్డికి సర్వాధికారాలు ఇస్తే ఆయన నిర్లక్ష్యం వహిస్తున్నారు. మూడేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే ఈ ప్రభుత్వం హిందువుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందనేది ఎవరికైనా స్పష్టం అవుతుంది. 150కి పైగా ఆలయాలు, విగ్రహాలు, పవిత్ర వస్తువులు ధ్వంసం చేయడం కొనసాగుతోంది. హిందువులెవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తూ మత మార్పిడికి అనువైన వాతావరణాన్ని వైకాపా ప్రభుత్వం సృష్టిస్తోందని ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్ వంటి సంస్థలు, భాజపా వంటి పార్టీలు ఆరోపిస్తున్నాయి. ముస్లిం, క్రైస్తవుల సంతుష్టీకరణ కోసం ఈ ప్రభుతం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**టోకెన్ల ఆంక్షలు-భక్తుల ఇక్కట్లు**

తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, పాలక మండలి భక్తుల మనోభావాలతో సంబంధం లేకుండా దర్శనానికి సంబంధించి వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటోంది. స్వామివారి దర్శనానికి వెళ్లాలంటే ప్రభుత్వ అనుమతి కావాలనడం లక్షలాదిగా తరలివచ్చే భక్తులంతా టోకెన్లు తీసుకున్నాకే వేంకటేశ్వరుని దర్శనానికి రావాలనడం చాలా విడ్డూరం ఉంది. తిరుమలను పరమ పవిత్ర క్షేత్రంగా భావించే హిందువులు రోజూ వేల సంఖ్యలో దేశం నలుమూలల నుంచి తిరుపతికి వస్తుంటారు. దర్శన టిక్కెట్లు గురించి ఆలోచించరు. గతంలో నడకదారిలో వచ్చేవారికి దారి మధ్యలో టోకెన్లు ఇచ్చేవారు. బస్సుల్లో వచ్చిన వారికి క్యూలైన్ల గదుల్లో ఉంచి వరుసగా సర్వదర్శనం కలిగించేవారు. అక్కడే భక్తులకు ఆహారపదార్థాలు కూడా ఇచ్చేవారు. అక్కడ 24 గంటలున్నా భక్తులు విసుగుచెందక స్వామివారి దర్శనం చేసుకునేవారు. 30కి పైగా వున్న క్యూహాళ్లు నిండిపోతే, ప్రత్యేక దర్శన టిక్కెట్లు లభించకున్నా టోకెన్లు లభించకుంటే అఖిలాండం వద్ద కొబ్బరికాయ కొట్టి, హారతి వెలిగించి అదే స్వామివారి దర్శనంగా భావించి వెనక్కి వెళ్లిపోతుంటారు. కరోనా సమయంలో రెండేళ్లుగా సర్వదర్శనాన్ని రద్దు చేశారు. కరోనా తగ్గడంతో సర్వ దర్శనానికి అనుమతి ఇచ్చారు. ఇక్కడే దేవస్థాన నిర్వహణ అయోమయంగా ఉంది. టోకెన్లు లేకుండా కొండ మీదకు రాకూడదనే కొత్త నిబంధన విధించడం భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగించింది. పైగా టోకెన్లు ఉన్నవారికే వసతి సౌకర్యం ఇవ్వడం మరింతగా సమస్యలు సృష్టించింది. సర్వదర్శనం టోకెన్లు తిరుపతి, అలిపిరి సమీపంలోని కొన్ని కౌంటర్లలో ఇస్తామని ప్రకటించడంతో భక్తులు భారీగా తిరుపతికి రావడం ప్రారంభించారు. రోజుకు 30 వేల టిక్కెట్లు ఇస్తున్నట్లు దేవస్థానం పేర్కొంది. మిగిలినవారు కిందే ఉండిపోయారు. తెల్లారేసరికి మరో లక్షమంది భక్తులు వచ్చేశారు. మిగిలిపోయిన వారితో కలసి టోకెన్ల కోసం క్యూలైన్లలో వెళ్లడానికి పోటీపడటంతో భక్తులు నలిగిపోయారు. ఎక్కువ మంది భక్తులు వచ్చినపుడు వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడం, అదనపు కౌంటర్లు ఏర్పాటుచేయకపోవడం, ఎండ తగల కుండా చలువ పందిళ్లు వేయకపోవడం, మంచినీరు, ఆహార సదుపాయాలు కల్పించక పోవడం, లేదా వసతి సౌకర్యాలు కల్పించక పోవడంలో దేవస్థానం తీవ్రంగా విఫలమైంది. భక్తులు ఇబ్బందిపడ్డ విషయం లోకమంతా తెలిసాక ప్రజలతో అక్షింతలు వేయించుకున్న దేవస్థానం ఇప్పుడు భక్తులు టికెట్ లేకున్నా కొండపైకి అనుమతి ఇస్తున్నట్లు ప్రకటించారు.

**5 రెట్లు పెరిగిన ఆర్జిత సేవల ధరలు**

శ్రీవారి ఆర్జిత సేవల ధరల పెంచుతూ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నిర్ణయం తీసుకుంది. శ్రీవారి ఆర్జిత సేవల ధరలు పెంచాలని బోర్డు సమావేశంలో అధికారులు చేసిన ప్రతిపాదనలకు చైర్మన్ సుబ్బారెడ్డి తలవూపారు. అంతేనా.. వారు 100 శాతం ధరలు పెంచుతామంటే ఆయన 500 శాతం పెంచమని ఆదేశించిన వీడియోను భక్తులంతా చూశారు. పైగా 25 ఏళ్ల క్రితం ధరలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని అందుకే పెంచాలని నిర్ణయించినట్లు బుకాయించుకున్నారు. వారి నిర్ణయం ప్రకారం ఇక నుంచి సుప్రభాత సేవకు రూ. 2,000, తోమాల, అర్చన సేవలకు రూ. 5,000, వేద ఆశీర్వచనానికి రూ. 10,000, కల్యాణోత్సవానికి రూ. 2,500, వస్త్రా




లంకరణ సేవా టికెట్ ధరను రూ.లక్షకు పెంచారు. అసలు తిరుమలను వ్యాపార సంస్థగా భావిస్తున్నందు వల్లే ఈ రకమైన ప్రతిపాదనలు వస్తున్నాయి. దీనిపై భక్తులు, హిందూ సంస్థలు, కొన్ని రాజకీయ పార్టీలు తీవ్ర అభ్యంతరాలను వ్యక్తంచేశాయి. ఆఖరికి లడ్డూ ప్రసాదాల ధరలు పెంచేశారు. గతంలో రూ. 300 టిక్కెట్ తీసుకున్నవారికి 2 లడ్డూలు ఇచ్చేవారు. ఇప్పుడు ఒక్కటే ఇస్తున్నారు. అదనంగా తీసుకొనే ఒక్కొక్క లడ్డూ ధర రూ.50 కి పెంచారు.

**పునరావాస కేంద్రంగా బోర్డు**

తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు రాజకీయ పునరావాస కేంద్రంగా అధికారంలోకి వచ్చిన పార్టీలు భావిస్తున్నాయి. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ తితిదే బోర్డును స్వాధీనం చేసుకుంటుంది. ఛైర్మన్‌ను, బోర్డు సభ్యులను నియమిస్తుంది. గతంలో బోర్డుకు 20 మంది సభ్యులుండేవారు. ఇప్పుడు ప్రత్యేక ఆహ్వానితులతో కలసి 80 మంది సభ్యులయ్యారు. ఒక్కో సభ్యుడి నియామకానికి లక్షల్లో డబ్బు చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనివల్ల కావాల్సిన వారికి పదవులు లభించగా, నాయకులకు దండీగా డబ్బులు లభించాయి. ఇదిలా ఉంటే సభ్యులుగా ఎన్నుకున్నవారిలో నేరచరితులున్న వారు కూడా ఉండటంతో హిందూ సంఘాలు ఆగ్రహించాయి. నేరచరితులను తితిదే బోర్డు సభ్యులుగా నియమించడాన్ని బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి.. హైకోర్టులో సవాల్ చేశారు. దీనిని విచారణకు స్వీకరించిన హైకోర్టు తితిదే బోర్డు నేరచరితులను ఎలా నియమిస్తారని ప్రశ్నించింది. అంతేగాదు, మీకేదో లబ్ధి జరగడం వల్లే ఇలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనల్లో ప్రాథమిక సాక్ష్యాలున్నట్లు భావిస్తున్నామని తెలిపింది. అందరినీ కాకపోయినా.. కొందరినైనా తొలగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇప్పుడీ కేసు విచారణలో ఉంది. ఇక ప్రస్తుత పాలక మండలి సభ్యుల వ్యవహారశైలిపై భక్తులు ఆక్షేపణ వ్యక్తం చేశారు. గతంలో పాలకమండలి ఛైర్మన్ ఎప్పుడో ఓ సారి వచ్చి దర్శనం చేసుకునేవారు. ఇప్పుడు కొండ పైనే తిష్ట వేస్తున్నారని.. వచ్చిన వీఐపీలు అందరికీ దగ్గరుండి దర్శనం చేయించి.. తామే దర్శనం చేయించామన్న అభిప్రాయం కల్పిస్తున్నారు. 80 మంది బోర్డు సభ్యులు కూడా తిరుమలలో తిష్టవేసి దర్శనాలకు వెళ్తుంటే వారి సేవల్లోనే సిబ్బంది తరిస్తున్నారు. అలాగే 80 మంది సభ్యులతో కూడిన తితిదే సమావేశాలు శాసనసభ సమావేశాలు జరిగినట్లుగా జరుగుతున్నాయి. వీరిలో ఒక్కరు కూడా భక్తుల సమస్యలు, సౌకర్యాలు, వారికి కలిగిన అసౌకర్యంపై మాట్లాడే సాహసం చేయడం లేదు.

**హోటళ్ల తొలగింపు వివాదం**

తిరుమల కొండపై ఉన్న ప్రైవేటు హోటళ్లను తొలగించాలనే నిర్ణయం వివాదాస్పదమైంది. తిరుమలకు రోజు రూ.80 వేలకు పైగా భక్తులు వస్తారు. వారికి ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రిళ్లు భోజన సదుపాయాలు అవసరమని వేరే చెప్పనక్కరలేదు. దేవస్థానం అందించే అన్నప్రసాదం పథకంతో రోజుకు 60 వేల మంది భోజనం చేస్తున్నారు. 80 శాతం మంది భక్తులు ఒక పూట మాత్రమే అన్నప్రసాదం తింటారు. మరోపూట బయట హోటళ్లలో భోజనం చేస్తారు. ఇవి కాక అల్పాహారాన్ని కూడా ఎక్కువ మంది తీసుకుంటారు. ఇందుకోసం తిరుమలలో ప్రస్తుతం ఉన్న హోటళ్లు త్రీ స్టార్ కేటగిరీ హోటల్ ఒకటి మధ్య స్థాయి



**తురగా నాగభూషణం**

హోటళ్లు, 8 ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు 150. ఇవి గాక టిఫిన్‌లు నెత్తిన పెట్టుకుని కాటేజిల వద్దకు తెచ్చి అమ్మేవారు పాతిక ముప్పయి మంది ఉన్నారు. ఇన్ని సదుపాయాలు ఉండటం వల్లే భక్తులకు ఆహార కొరత లేకుండా ఉంది. ఇటీవల కొండపై హోటళ్లను తొలగించడం అందరూ దేవస్థానం ఇచ్చే పదార్థాలనే తినాలని ఆదేశించడం కూడా వివాదమైంది. అన్న ప్రసాదాలతో పాటు అల్పాహారాలు, టీ, కాఫీలు, భోజనాలు కూడా విరివిగా లభిస్తేనే దేవస్థానంపై ఎలాంటి వత్తిడి ఉండదు. భక్తులకు అవసరమైన పదార్థాలు తితిదే వండి వడ్డించడం సాధ్యం కాదు. పైగా రాత్రి యే సమయంలో దర్శనం చేసుకుని వచ్చినా ఆహారం దొరుకుతుంది. అన్నదాన కేంద్రాల్లో ఇది సాధ్యం కాదు. సంపన్న వర్గాలు అన్నిపూటలా అన్నదానంతో సరిపెట్టుకునే అవకాశమే ఉండదు. పైగా అన్ని తామే భరించాలనుకోవడం కూడా తితిదేకు శక్తికి మించిన భారం కావచ్చు.

**అధికారుల బాధ్యతారాహిత్యం**

అత్యంత పవిత్రమైన తిరుమల క్షేత్రానికి పార్ట్ టైమ్ ఈవోని నియమించారు. పూర్తిస్థాయి ఈవోని నియ మించకుండా భక్తులతో ఆడుకుంటున్నారు. ధర్మారెడ్డికి సర్వాధికారాలు ఇచ్చారు. ఆయన గతంలో టీటీడీ జేఈవోగా ఉండి ఆల్కహాల్ తీసుకున్నాడని నిరూపితమైనప్పుడు వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి బదిలీ చేశారు. అలాంటి వ్యక్తిని తీసుకొచ్చి జగన్మోహన్ రెడ్డి టీటీడీలో పార్ట్ టైమ్ ఈవోగా నియమించి, సర్వాధికారాలు కట్టబెట్టి తిరుమలను ఏలుకోమని చెప్పారు. అక్కడ పనిచేస్తున్న జవహర్‌రెడ్డిని తీసుకెళ్లి సీఎంవోలో పెట్టుకున్నారు. ధర్మారెడ్డి రిటైర్డ్ ఆర్మీ అధికారి, అలాంటి వ్యక్తికి తిరుమల కొండపై సర్వాధికారాలు కట్టబెట్టడం వెనుక అంతర్యమేమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తితిదే ఈవో 24 గంటలూ పనిచేసినా సమయం సరిపోదని, అలాంటిది అదనపు బాధ్యతలుగా ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. భక్తుల తాకిడి ఎంతో ఎక్కువ ఉన్నా సమన్వయం చేసుకున్న చరిత్ర తితిదేకి ఉంది. తీవ్రమైన ఎండల్లో అన్ని వేల మంది భక్తుల ఇబ్బందులను ఇబ్బంది పెట్టడం సరికాదు. టోకెన్లు ఉన్న వారినే కొండపైకి అనుమతించాలన్న ఏకపక్ష పోకడల వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తుతుంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

సర్వదర్శనం టోకెన్లు తిరుపతి, అలిపిరి సమీపంలోని కొన్ని కౌంటర్లలో ఇస్తామని ప్రకటంచడంతో భక్తులు భారీగా తిరుపతికి రావడం ప్రారంభించారు. రోజుకు 30 వేల టిక్కెట్లు ఇస్తున్నట్లు దేవస్థానం పేర్కొంది. మిగిలినవారు కిందే ఉండి పోయారు. తెల్లారేసరికి మరో లక్షమంది భక్తులు వచ్చేశారు. మిగిలిపోయిన వారితో కలసి టోకెన్ల కోసం క్యూలైన్లలో వెళ్లడానికి పోటీపడటంతో భక్తులు నలిగిపోయారు.





# నేతాజీ 41

రెండో ప్రపంచ యుద్ధం జరిగింది మిత్ర కూటమికీ, అక్ష కూటమికీ నడుమ. మిత్రరాజ్యాలలో ప్రధానమైనవి బ్రిటన్, అమెరికా, రష్యా. అక్ష కూటమిలో ఉన్నవి జర్మనీ, ఇటలీ, జపాన్. సుభాస్ చంద్రబోస్ భారత్ స్వాతంత్ర్యం కోసం అక్షకూటమి సహాయంతో బ్రిటన్, అమెరికాల మీద యుద్ధం ప్రకటించాడు. ప్రపంచ యుద్ధంలో కడకు అక్షకూటమి ఓడిపోయింది. ఇటలీ, జర్మనీల తరవాత జపాన్ కూడా సరెండర్ అయ్యాక బోస్ ఏకాకి అయ్యాడు. తాను సైతం లొంగిపోవటానికి ఇష్టపడక పోరాటాన్ని కొనసాగించాలని నిశ్చయించుకున్నాడు. తరుముకొస్తున్న శత్రువును తప్పించుకోవటం కోసం రష్యా ఆశ్రయం పొందాలనుకున్నాడు. సామ్రాజ్య వాదానికి సోషలిజం బద్ధ వ్యతిరేకి కాబట్టి బ్రిటిష్ సామ్రాజ్యంపై భారత స్వాతంత్ర్య పోరాటానికి సోషలిస్టు రష్యా తప్పక సహకరిస్తుందని బోస్ నమ్మాడు. జపాన్ అధికారుల సాయంతో రష్యా భూభాగం చేరువకు చేరేందుకు జపాన్ యుద్ధ విమానం సైగాన్‌లో 1945 ఆగస్టు 16 సాయంత్రం బయలుదేరాడు.

ఇంతవరకూ వాస్తవం.

దారిలో విమానప్రమాదంలో తాను మరణించినట్టు జపాన్ సాయంతో ప్రపంచాన్ని మభ్యపెట్టి, నేతాజీ ముందుగా అనుకున్న ప్రకారం మంచూరియాలో విమానం దిగాడు. అటు నుంచి రష్యాకు చేరాడు. అక్కడ ఊహించనిది జరిగింది. తమ శత్రువైన హిట్లర్‌తో చేతులు కలిపిన బోస్‌ను రష్యా నియంత స్టాలిన్ క్షమించలేదు. చిక్కిన వెంటనే బోసును సైబీరియా చెరలో పెట్టాడు. అది బ్రిటన్, అమెరికాలకు తెలిసే, వాటి ఆమోదంతోనే జరిగింది. ఇండియాకు తీసుకువచ్చి విచారణ జరిపి బోసును శిక్షించినా, వార్ క్రిమినల్‌గా ఇండియా వెలుపల విచారణ జరిపి మరణదండన విధించినా ఇండియాలో తమ కొంప మునుగుతుంది కాబట్టి అతడిని బయటి ప్రపంచానికి తెలియకుండా రష్యన్ చెరలోనే మగ్గనివ్వటం మంచిదని బ్రిటన్ తలచింది. తనకు పక్కలో బల్లెమైన సుభాస్ చంద్రబోస్ అలా విదేశీ చెరసాలలో అజ్ఞాతంగా కడతేరిపోవటం తనకూ క్షేమమని జవహర్లాల్ నెహ్రూ భావించాడు. అందుకే "వార్ క్రిమినల్ సుభాస్ బోసు"కు స్టాలిన్ ఆశ్రయం ఇచ్చినట్టు తన చెవిన పడగానే కంగారు పడి వెంటనే దానిని అడ్డుకొమ్మంటూ బ్రిటిష్ ప్రధాని అట్లీకి ఉత్తరం రాశాడు. తాను ప్రధాన మంత్రిగా ఉన్నంతకాలం బోస్ ఆచూకీ లోకానికి తెలియకుండా జాగ్రత్తపడ్డాడు. నెహ్రూ, అతడి అనంతరం అతడి కుమార్తె సోవియట్ రష్యాకు అనుకూలంగా మెలగినందువల్ల మాస్కో కూడా సహకరించి, వారి రాజకీయ ప్రత్యర్థి బోసును సైబీరియా గులాగ్‌లోనే నిరవధికంగా బంధించింది. బహుశా సైబీరియా చెరలోనే చిత్రహింసలు అనుభవించి నేతాజీ అనామకంగా మరణించి ఉంటాడు. లేదా స్టాలిన్ మరణానంతరం ఎలాగో రష్యా నుంచి బయటపడి స్వదేశానికి చేరి మారుపేరుతో అజ్ఞాతవాసం చేసి కాలధర్మం చెందాడు.

ఇది ఇప్పటికీ చాలామంది అభిప్రాయం. ఎంతమాత్రం వాస్తవం కాదు.

"సుభాస్ మరణించలేదు. రష్యాలో ఉన్నాడు." అని గాంధీగారు ఏ ముహూర్తాన ఊహాగానం చేశాడో గాని ముప్పావు శతాబ్దం గడిచాక ఇప్పటికీ నేతాజీ పేరు వినగానే ఎంతో మందికి సోవియట్ రష్యా, సైబీరియా చెర మదిలో మెదులుతున్నాయి. అదుగో బోస్, అయ్యో బోస్, పాపం బోస్ – అంటూ ఇప్పటికి ఎన్ని కథలు విన్నాము!

1949–52 మధ్య మాస్కోలో భారత రాయబారిగా ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సోవియట్ జైలులో నేతాజీని చూశాడట. ఖైదీతో ఏమీ మాట్లాడకూడదు అనే షరతుమీద ఆయనకు బోస్‌ను చూపించారట. ఆ వర్తమానాన్ని సర్వేపల్లి న్యూఢిల్లీకి తెలియపరచాడట. ఆయన నోరు మూయించటం కోసం స్వదేశానికి తిరిగి వెళ్ళగానే డాక్టర్ రాధాకృష్ణన్ పేరును ఉపరాష్ట్రపతి పదవికి నెహ్రూ ప్రతిపాదించాడట. అబుల్ కలాం ఆజాద్ లాంటివారు వ్యతిరేకించినా నెహ్రూ లెక్కచెయ్యలేదట. మాస్కోలో ఓరియంటల్ స్టడీస్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్‌గా పని చేసిన, స్టాలిన్ హయాంలో పలుకుబడి కలిగిన గౌఫ్రావ్ అనే సోవియట్ అధికారి ఎవరికో చెపితే వారిద్వారా తనకు ఈ భోగట్టా తెలిసిందని భారత విదేశాంగ శాఖలో సమాచార విభాగం డైరెక్టర్‌గా పనిచేసిన రాయిసింగ్ చౌదరి కథనం.

రాధాకృష్ణన్‌కే కాదు. అతడికి ముందు మాస్కోలో మొదటి భారత రాయబారిగా పనిచేసిన జవహర్లాల్ చెల్లెలు విజయలక్ష్మీ పండిట్‌కు కూడా నేతాజీ సైబీరియా ఖైదులో ఉన్న సంగతి తెలుసట. పదవీ విరమణ చేశాక "నాకు తెలిసిన ఓ సంగతి బయటపెడితే మొత్తం దేశం షాకవుతుంది" అని ఆమె ఓ ప్రైవేటు సంభాషణలో అన్నదట. దానిమీద సర్వత్రా ఉత్కంఠ రేకెత్తేసరికి "చాల్లే. నోరు మూసుకోమ"ని నెహ్రూ గారు గదిమారట. అన్నయ్య మాట చెల్లెలు పాటించిందట. ఇది ఇంకొందరు చెప్పే అక్షర సత్యం.

ఇవే మాటలు 1970ల్లో ఖోస్లా కమిషన్ ముందూ వినపడ్డాయి. నిజమేమిటో వివరించవలసిందని కమిషన్ కోరితే డాక్టర్ రాధాకృష్ణన్, విజయలక్ష్మీ పండిట్ ఇరువురూ తాము బోసును 1941లో దేశం వదిలిపోయాక చూడనే లేదని అఫిడవిట్లు ఇచ్చారు. "చూశారా! చూడలేదు అన్నారే గాని బోసు రష్యాలో ఉన్నట్టు తమకు తెలియదు అనలేదు. కాబట్టి వారికి తెలిసే ఉంటుంది" అని కనిపెట్టిన డిటెక్టివులకు కొదవ లేదనుకోండి!

ఖైదు నుంచి ఎలా తప్పించుకున్నాడో తెలియదు గాని 1964 మేలో తన ప్రియతమ జవహర్లాల్ మరణించినప్పుడు నేతాజీ రహస్యంగా చూడ వచ్చాడట. నెహ్రూ అంత్యక్రియల్లో అనుకోకుండా

## రష్యా.. చై

ఒక కెమెరాకు చిక్కాడట! అదేదో ఫోటోలో కనపడే వాడే బోస్ అని గట్టిగా నమ్మి, ప్రచారం చేసిన ఉత్సాహవంతులు చాలామంది ఉన్నారు.

నెహ్రూ అంత్యక్రియల్లో కనపడిన వాడు మళ్ళీ పోయి సోవియట్ ఖైదులో ఎందుకు కూచున్నాడో తెలియదు. 1965 యుద్ధం తరువాత చర్చల నిమిత్తం ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంటుకు వెళ్ళిన సంగతి తెలుసు కదా? అదిగో అప్పుడే–దేశానికి అద్భుతమైన సర్ప్రైజ్ గిఫ్టుగా ఒక స్పెషల్ పర్సన్‌ను తాను వెంటబెట్టుకు రాబోతున్నట్టు శాస్త్రీజీ తన భార్యకు ఫోన్‌లో చెప్పాడట. బహుశా అది జరగనివ్వకూడదు అనే కాబోలు రాత్రికి రాత్రే ప్రధానమంత్రికి విషప్రయోగం చేసి తాష్కెంటులోనే చంపేశారని నమ్మకంగా చెప్పుకునే వారు ఇప్పటికీ ఉన్నారు.

ఆ విధంగా స్పెషల్ గిఫ్ట్ పాకేజీలో ఇండియా తిరిగొచ్చే ఛాన్సు కోల్పోయిన నేతాజీ సోవియట్ భూమిలోనే సెటిల్ అయినట్టుంది! బోస్ రష్యాలో ఉన్నాడన్న దానిలో డౌటు లేకపోయినా 'లోపల' ఉన్నాడా, కటకటాల వెలుపల ఉన్నాడా, ఉంటే ఏ హోదాలో అన్న విషయంలో భిన్నాభిప్రాయాలు వినవస్తాయి. సైబీరియా జైల్లో అతడిని మరణించే దాకా బంధించి ఉంచారని కొందరు చెబుతారు. చిత్రహింసలు కూడా పెట్టేవారని ఇంకొందరు

# నా.. గుమ్నామీ బాబా





కనిపెట్టారు. లేదు. రష్యన్లు నేతాజీకి గౌరవ మర్యాదలు బాగానే చేశారు. స్వేచ్ఛగా తిరగనిచ్చేవారు అని ఇంకొందరి సమాచారం.

బుద్ధి శుద్ధి కోసం సైబీరియా క్యాంపుకు పంపబడ్డ జెరోవిన్ అనే జర్మన్ యూదుకు అక్కడి విఐపి క్యాంపులో 1948లో ఒకసారి సుభాస్ చంద్రబోస్ తారస పడ్డాడట. తిరగటానికి ఒక కారు, అంగరక్ష కులుగా ఇద్దరు గార్డులను ఇచ్చి రష్యన్ ప్రభుత్వం తనను బాగా చూసుకుంటున్నదని బోస్ చెప్పాడట. త్వరలో ఇండియా వెళదామనుకుంటు న్నట్టూ అతగాడికి నేతాజీ ముందస్తు సమాచారం ఇచ్చాడట. అతడేమో ఆ వైనాన్ని అనంతరకాలంలో సోవియట్ సామ్రాజ్యంలోని ఉక్రెయిన్‌లోని కర్మాగారంలో తనతో కలిసి పనిచేసిన అర్థేందు సర్కార్ అనే సహచరుడి చెవిన వేసి ఈ సంగతి ఎవరికీ చెప్పకు అన్నాడట. చెప్పవద్దన్న సంగతి అందరికీ చెప్పకపోతే ఎలా అని తలచి, ఆ బుద్ధిమంతుడు ఎకాఎకి మాస్కోలోని ఇండియన్ ఎంబసీకి వెళ్లి అక్కడి సెకండ్ సెక్రెటరీకి తాను విన్న తాజా కబురు తెలియపరచాడట. ఆ అధికారి షాకై పోకుండా, కనీసం మంచి బహుమాన మైనా ఇవ్వకుండా "రాజకీయాల జోలి నీకెందుకు? వచ్చినపని చూసుకోరాదా?" అని కసిరాడట. దాంతో సర్కార్ హడలిపోయి నోటికి తాళం వేసుకున్నాడట. కొలకతా తిరిగివెళ్ళి, పిల్లలందరూ సెటిల్ అయ్యే దాకా ఆగి అప్పుడు తాళం విప్పాడట. అలాంటి గాలి కబుర్లన్నీ వినటానికి ఆ ఊళ్లోనే ముఖర్జీ కమిషన్ వారు ఆఫీసు తెరిచి కూచున్నారని ఎవరో చెప్పగా అక్కడికి పోయి బోస్ రహస్యాన్ని సవిస్తరంగా బయటపెట్టాడు.

కారు, గార్డుల భోగంతో సైబీరియా లేబర్ క్యాంపులో బోస్ ఒకరి కంట పడటానికి రెండేళ్ళ ముందు అంటే 1946లో ఇంకో ముచ్చట. అలెగ్జాండర్ కోలెస్నికోవ్ అనే రష్యన్ ఆర్మీ ఉన్నతాధి కారికి నలుగురు పొలిట్ బ్యూరో మెంబర్ల రహస్య చర్చకు సంబంధించిన మీటింగు మినిట్సు కంటపడ్డా యట. సుభాస్‌చంద్ర బోస్‌ను సోవియట్ యూని యన్‌లో ఇంకా ఉండనివ్వాలా వద్దా అన్నది అందులో చర్చించిన అంశమట. ఈ సంగతి అతగాడు చారిత్రక పత్రాల అధ్యయనం నిమిత్తం 1996 లో రష్యా వెళ్ళిన పూరవీ రాయ్ అనే కోలకతా యూనివర్సిటీ పరిశోధకురాలికి చెప్పాడు. రష్యన్ ఆర్కైవ్స్ రహస్య మాళిగల్లో బోలెడు బోసుకు సంబంధించి బోలెడు రహస్య పత్రాలు దొరుకు తాయి. మీ గవర్నమెంటు చేత అడిగిస్తే అవన్నీ చూపిస్తారు – అని అతడు ఉచిత సలహా ఇచ్చాడు. అది మొదలుకుని ఆమె ఆ పత్రాలను బయటకు తీయించటమే జీవిత ధ్యేయంగా పెట్టుకుని, పెద్ద ప్రచార ఉద్యమం చేపట్టింది. ముఖర్జీ కమీషనును పట్టుకుని ఊదరబెట్టి పత్రాల వేట కోసం వెంట బెట్టుకుని రష్యాకు తీసుకు వెళ్ళింది.

గతంలో కమ్యూనిస్టు రష్యా చుట్టూ చీమను కూడా చిటుక్కుమనకుండా దుర్భేద్యమైన ఐరన్ కర్టెన్ ఉండేది. గోర్బచేవ్ హయాంలో గ్లాస్ నోస్త్, పెరిస్త్రోయికాల పుణ్యమా అని ఇనప తెర తొలగి స్వేచ్ఛా వాయువులు వీచాయి. అంతకుపూర్వం 'రష్యాలో బోస్' గురించి మనవాళ్ళు మాత్రమే మాట్లాడేవారు. భావ స్వేచ్ఛ వచ్చాక రష్యన్ మేధావులూ నోరువిప్పసాగారు. A. Vinogradov అనే జర్నలిస్టు ఒక సోవియట్ పత్రికలో "The Life And Death Of Netaji Bose" అనే వ్యాసం



ఎం.వి.ఆర్. శాస్త్రి

రాశాడు. బోస్ ఏమయ్యాడు అన్న విషయంలో న్యూఢిల్లీ, మాస్కో అధికారులు పెదవి విప్పటం లేదు. మాస్కో ఆర్కైవ్స్‌లో దీనికి సంబంధించి వాస్తవ మేమిటో వెల్లడించే డాక్యుమెంట్లు ఉన్నాయి అని అందులో చెప్పాడు. 1994 లో 'ఆసియా ఆఫ్రికా టుడే" అనే రష్యన్ పత్రికలో ప్రధాన సంపాదకుడు Victor Touradjev కెజిబి రహస్య డాక్యుమెంట్ల ఆధారంగా బోస్ మీద ఒక వ్యాసం ప్రచురించాడు. 1944 నవంబరులో టోక్యోలో మకాం చేసిన కాలంలో అక్కడి సోవియట్ రాయబారి యాకోబ్ మాలిక్ నేతాజీ మాస్కోకు పంపిన రహస్య లేఖను అతడు ఆ వ్యాసంలో యథాతథంగా ఉటంకించాడు.

"I am seeking the help of Soviet Government to fulfil the task of our freedom struggle to free India... My earnest desire is to pay a visit to your Excellency and find a way through which your Government can help us for the success of our struggle for freedom." (భారత్‌ను విముక్తి చేయటానికి మేము చేస్తున్న స్వాతంత్ర్య పోరాటానికి సోవియట్ ప్రభుత్వ సహాయాన్ని నేను అపేక్షిస్తున్నాను... మా స్వాతంత్ర్య సంగ్రామ సాఫల్యానికి మీ ప్రభుత్వం సహాయపడగల మార్గాన్ని కనుగొనేందుకు నేను తమరిని దర్శించాలని నా ఆకాంక్ష.) అన్నది ఆ లేఖ సారాంశం.

ఈ లేఖ ను పురస్కరించుకునే నేతాజీ రష్యాకు పయనమయ్యాడని ఆయన అభిమానుల వాదం. అసలు అలాంటి లేఖే తమకు అందలేదని కొంతకాలం, అందిన మాట నిజమే గాని మా టోక్యో రాయబారి దానిని తెరవకుండానే వెనక్కి పంపేశాడని ఆ తరవాత మాస్కో ఖండిస్తూ వచ్చింది. రాయబారి ద్వారా అందిన నాటి నేతాజీ లేఖ సోవియట్ పత్రికలో వెల్లడవటంతో బుకాయింపు బండారం బయట పడింది. అధికార రహస్యాల వెల్లడి కోరే కోరస్ లో సోవియట్ మేధావులు కూడా గొంతు కలపటంతో బోస్ మిస్టరీ మళ్ళీ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.

నిజం ఏదో తేలాలంటే రష్యన్ ఆర్కైవ్స్‌లో వెనకటి ప్రభుత్వ రికార్డులను పరిశీలించాలి. గ్లాస్ నోస్త్ దరిమిలా పూర్వపు సర్కారీ పత్రాలను ఆర్కైవ్స్‌లో అందరూ చూసుకునే అవకాశం కల్పించినా, పార్టీ, ప్రభుత్వ అధినేతలకు, కే.జి.బి.కి, కీలక ప్రభుత్వ

వ్యవహారాలకు సంబంధించిన ఆర్కైవ్స్‌ను మాత్రం రహస్యంగా ఉంచారు. వాటిలోని పత్రాలను సంబంధిత దేశ ప్రభుత్వం కోరితే తప్ప బయట పెట్టరు. ఈ నిబంధన ప్రకారం న్యూఢిల్లీ నుంచి అభ్యర్థన వస్తే చాలు అధికార పత్రాల రహస్య అరలు తెరుచుకుని నేతాజీ మిస్టరీ చిక్కుముడి ఇట్టే విడివడుతుందని పూరవీ రాయ్ ఎంత మొత్తుకున్నా ప్రయోజనం లేకపోయిందట. వెనుకటి కాంగ్రెస్ ప్రభుత్వాల లాగే వాజపేయి ఎన్.డి.ఏ. ప్రభుత్వం కూడా రహస్య పత్రాల కోసం రాయబారి స్థాయి లోనో, అంతకంటే పై స్థాయిలోనో గట్టిగా అడగ కుండా 'నోట్ వెర్బల్' అనే సంతకం లేని సందేశం మాత్రం పంపి ఊరుకున్నదట. దాంతో భారత ప్రభుత్వానికే ఆసక్తి లేదని అర్థమై మాస్కో కూడా లైట్ తీసుకున్నదట. చూశారా వాజపేయి సర్కారు కూడా కాంగ్రెస్ బాపతే.. నేతాజీ అసలు రహస్యం లోకానికి వెల్లడి కాకుండా ప్రభుత్వమే అడ్డుపడు తున్నది అంటూ మేధావి గణం, మీడియా ఈ శతాబ్దం మొదట్లో పెద్ద దుమారం లేపాయి. కొంత కాలానికి ఎన్.డి.ఎ. పోయి యు.పి.ఎ. జమానా వచ్చింది. జస్టిస్ ముఖర్జీ ఆర్కైవ్స్ పరిశీలన నిమిత్తం మాస్కో వెళతానంటే కొత్త సర్కారు అక్కర్లేదు పొమ్మంది. పూర్వ ప్రభుత్వ సీనియర్ మంత్రి మురళీ మనోహర్ జోషీ కలగ జేసుకుని ప్రధాని మన్మోహన్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తే గాని ముఖర్జీ మాస్కో యాత్రకు లైన్ క్లియర్ కాలేదు.

ఈ విధంగా అనేక మలుపులు, కావలసినన్ని వృథా వివాదాల తరవాత ముఖర్జీ కమిషను వారు సపరివారంగా రష్యాకు వేంచేసి, సాక్షులను విచారించి, పూరవమ్మ చెప్పిన ఆరు రహస్య ఆర్కైవ్లను తెరిపించి, వెయ్యి కళ్ళతో తనిఖీ చేస్తే – వాటిలో ఐదు అరల్లో బోస్ కు సంబంధించిన సమాచారం ఒక్కటీ లేదు. ఆఖరు దానిలో ఉన్న సమాచారం

కమ్యూనిస్టు చైనా ఆర్మీలో నేతాజీ పెద్ద జనరల్‌గా పనిచేశాడని ఫోటో కూడా చూపించే వాళ్ళూ ఉన్నారు. నేతాజీ విమాన ప్రమాదం అబద్ధమంటూ పార్లమెంటులో యాగీ చేసి ఖోస్లా కమిషన్‌కు కారణ భూతుడైన సమర్ గుహ కూడా 1979లో నేతాజీ తిరిగొచ్చాడంటూ ఒక ఫోటో చూపించి మీడియాలో పెద్ద హడావుడి చేశాడు. అది– నేతాజీ అన్న శరత్ శరీరానికి సుభాస్ ముఖం అతికించిన ట్రిక్ ఫోటోగ్రఫీ అన్న గుట్టు కాస్తా రట్టు అయ్యాక సమర్ గుహ పరువు పోయింది.

పనికొచ్చేది కాదు! వారూ వీరూ తనకేదో చెప్పారంటూ పూరవీ రాయ్ చెప్పిన మాటా వట్టిదేనని ఆయా సాక్షులను ప్రత్యక్షంగా విచారిస్తే తేలింది.

''The question whether Netaji thereafter landed in Russia or elsewhere can not be answered for dearth of evidence'' (ఆ తరవాత నేతాజీ రష్యాకు గాని, ఇంకో చోటికి గాని చేరాడా అన్న ప్రశ్నకు సాక్ష్యమేదీ కనపడని కారణంగా సమాధానం చెప్పలేము)– అని ముఖర్జీ కమిషన్ చివరికి తేల్చింది.

ఆ విధంగా 'సోవియట్ చెరలో బోస్'' ఉపాఖ్యానం తుస్సుమంది. అయినా ఇప్పటికీ 'రష్యన్ ప్రభుత్వం నిజం చెప్పటం లేదు. మన ప్రభుత్వం గట్టిగా పట్టుబట్టలేదు. నేతాజీ ముమ్మాటికీ రష్యాకే చేరాడు అని మూర్ఖంగా వాదించే తెలివిగలవాళ్ళు మన దేశంలో ఎందరో ఉన్నారు. రష్యాకు కాదు నేతాజీ రెడ్ చైనాకు వెళ్ళాడని నేతాజీ సొంత అన్న శరత్ బోస్ లాంటి పెద్దల విశ్వాసం. అన్నట్టు కమ్యూనిస్టు చైనా ఆర్మీలో నేతాజీ పెద్ద జనరల్‌గా పనిచేశాడని ఫోటో కూడా చూపించే వాళ్ళూ ఉన్నారు. నేతాజీ విమాన ప్రమాదం అబద్ధమంటూ పార్లమెంటులో యాగీ చేసి ఖోస్లా కమిషన్‌కు కారణ భూతుడైన సమర్ గుహ కూడా 1979లో నేతాజీ తిరిగొచ్చాడంటూ ఒక ఫోటో చూపించి మీడియాలో పెద్ద హడావుడి చేశాడు. అది– నేతాజీ అన్న శరత్ శరీరానికి సుభాస్ ముఖం అతికించిన ట్రిక్ ఫోటోగ్రఫీ అన్న గుట్టు కాస్తా రట్టు అయ్యాక సమర్ గుహ పరువు పోయింది.

అన్నిటికంటే పెద్ద జోకు ఏమిటంటే – స్టాలిన్ మరణానంతరం నేతాజీ ఇండియాకు తిరిగివచ్చి సాధువు అవతారం ఎత్తాడట! పశ్చిమ బెంగాల్‌లోని షౌల్మరీలో కొత్తగా ఆశ్రమం పెట్టుకున్న శారదానంద అనే సాధువు నేతాజీ యేనని 1960లో దేశమంతటా పెద్ద సంచలనం. బోస్ పేరు వింటే చాలు చలిజ్వరం వచ్చే జవహర్లాల్ నెహ్రూ ఆ కబురు వినగానే నిజమేమిటో కనుక్కోమని ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ ను పంపించి రెండేళ్ళ పాటు ఆ ఆశ్రమం మీద గట్టి నిఘా పెట్టించాడు. పశ్చిమ బెంగాల్ సీనియర్ పోలిస్ ఆఫీసర్లు ఎప్పుడూ అక్కడే తచ్చాడే వారు. ఆ సాధువు చేతిరాతను నేతాజీ దస్తూరితో పరీక్ష చేయిస్తే రెండిటికీ కాస్త పోలిక ఉన్నట్టే తేలిందట! "నేను నేతాజీని కాను. నాకూ బోసుకూ పోలికే లేదు. నా మానాన నన్ను వదిలెయ్యండి" అని 1962 స్వయంగా ఆ సాదువే చేతులెత్తి అందరికీ దండం పెట్టాక గానీ ఆ గోల నెమ్మదిగా సద్దుమణగ లేదు.

దీనికంటే రసవత్తరమైనది పర్దేవాలా లేక గుమ్నామీ బాబా కథ.

అనగా అనగా ఒక తెర చాటు సాధువు. 1956 లో నేపాల్ నుంచి లక్నో వచ్చాడట. అక్కడ కొన్నేళ్ళు ఉండి నైమిశారణ్యానికి, అక్కడినుంచి బస్తీకీ, అయోధ్యకూ మాకాం మార్చి చివరికి ఫైజాబాద్‌లోని రామ్‌భవన్‌లో స్థిరపడ్డాడట. అక్కడే 1985 సెప్టెంబరులో తనువు చాలించాడట. అయన మొహం ఎలా ఉంటుందో చూసిన వారు లేరు. ఎందుకంటే ఎప్పుడూ తెరచాటున ఉండేవాడు. ఒంటికి మాలిష్ చేయించుకునేటప్పుడు కూడా మొగానికి మంకీ కాప్ అడ్డుపెట్టుకునే వాడు. ఎవరినీ సాధారణంగా కలవడు. ఎవరితోనూ మాటలాడడు. ఏదైనా చెప్పాలంటే పలక మీద రాసి వెంటనే చెరిపేస్తాడు. కాగితం మీద ఏదైనా రాస్తే వెంటనే దాన్ని చించి ముక్కలు చేసేవాడు. తప్పనిసరయి ఎవరికైనా తన చేతిరాత లో ఉన్న కాగితం ఇచ్చినా కాపీ చేసుకుని వెంటనే తిరిగి ఇచ్చివెయ్యాలని పట్టుబట్టేవాడు. పని పడితే రాత్రివేళ మాత్రమే బయటికి వెళ్ళేవాడు. అప్పుడు ఈజిప్షియన్ మమ్మీలా



మొగమంతా కప్పుకునేవాడు. నైమిశారణ్యంలో పర్దావాలా బాబా అని, ఫైజాబాద్‌లో గుమ్నామీ బాబా అని జనం అతడిని పిలిచేవారు. శిష్యులు, భక్తులు అందరికీ ఆయన "భగవాన్ జీ."

లక్నోలో ఉండగా కొత్త కళ్ళద్దాలు కావలసివచ్చి ఓ రాత్రి తన శిష్యుడైన ఓ జమీందారును వెంటబెట్టుకుని కళ్ళజోళ్ళ షాపుకు భగవాన్ జీ వెళ్ళాడు. తలమీద, మొహం మీద ముసుగులు తీసి అద్దాలు సరిపోయాయో లేదో చూసుకుంటూ ఉండగా బట్టతల, మొగం చూసి అక్కడే ఉన్న ఇంకో కస్టమర్ "నేతాజీ" అని కేక పెట్టాడట. వెంటనే అక్కడున్న ముగ్గురు యువకులు సాధువు కాళ్ళ మీద పడ్డారట. వెంటనే భగవాన్ జీ, అతడి శిష్యుడు అద్దాలు అక్కడే పడేసి పరారయ్యారట. ఆ సాహస కృత్యాన్ని వివరించి "అదిగో అప్పటినుంచీ ఎవరూ గుర్తు పట్టకుండా ఇలా గడ్డాలు, మీసాలు పెంచాను" అని వినేవారికి చెబుతూండే వాడు పరదావాలా 'నేతాజీ'!

"నేను దశనామీ సన్యాసిని. పూర్వాశ్రమం అనేది గతించిన వాడిని. నాగతం గురించి అడగొద్దు" అంటూనే తానే నేతాజీ అని అందరికీ స్ఫురింపజేసెందుకు గుమ్నామీ బాబా చాలా హింట్లు పనిగట్టుకుని ఇస్తుండే వాడు. చచ్చిన వాడిని, రికార్డుల్లో పేరు కొట్టివేయబడిన వాడిని అంటూనే బోస్ తల్లిదండ్రుల పేర్లు, చిన్ననాటి ముచ్చట్లు, సబ్మెరైన్ సాహసయాత్ర వంటివి తరచూ ప్రస్తావిస్తూండే వాడు. అతడి ఆకారం, రంగు, దంతాల మధ్య ఎడం నేతాజీని పోలి ఉండేవి. బోస్‌లాగే రౌండ్ ఒమేగా వాచీ, గుండ్రని కళ్ళద్దాలు పెట్టుకునేవాడు. అతడి అలవాట్లు, మానెరిజాలు అచ్చం బోసులాగే ఉండేవి. నేతాజీ లాగే సిగరెట్లు, సిగార్లు చెయిన్ స్మోకింగ్ చేస్తూండేవాడు. అది ముస్సోలినీ అలవాటు చేసిన వ్యసనమని చెప్పేవాడు. నేతాజీకీ, ఇటలీ నియంత ముస్సోలినీకీ నడుమ చుట్టలు, బీడీలు కలిసి కాల్చుకునేంత సావాసం ఉన్న సంగతి బహుశా నేతాజీకి కూడా తెలిసి ఉండదు.

నేతాజీ పూర్వ సహచరులను గుర్తుపట్టటం, పాత విషయాలు గుర్తు చేయటం, అచ్చు నేతాజీ లాగే ఆర్డర్లు వేయటంతో ఇతగాడు నిజంగానే తమ నేతాజీ అని లీలా రాయ్, పవిత్ర మోహన్‌రాయ్, త్రైలోక్యనాథ్ చక్రవర్తి వంటి వెటరన్లు నమ్మారు. దాంతో జన్మలో ఎన్నడూ నేతాజీని చూడనివారికి భగవాన్జీ మీద ఇంకా గురి కుదిరింది. ఆర్.ఎస్.ఎస్. అధినేత ఎం.ఎస్. గోల్వాల్కర్, యు.పి. మాజీ ముఖ్యమంత్రి సంపూర్ణానంద్ వంటి వారితో సన్నిహిత పరిచయం ఉండటం, ప్రతి జనవరి 23న జన్మదిన వేడుకలకు ప్రముఖులు, బోస్ కుటుంబీకులు రావటం, అతిగోప్యత పాటించటం మూలంగా భగవాన్‌జీ యే నేతాజీ అని బాగా ప్రచారం అయింది. ఎంతగా అంటే 1985లో మరణానంతరం గుమ్నామీ బాబా వస్తువులు, కాగితాలు, పుస్తకాలు అన్నీ ప్రభుత్వ ట్రెజరీకి తరలించి, అతడే నేతాజీ అవునో కాదో తేలేంతవరకు భద్రపరచాలని కోర్టు ఆదేశించింది.

బాబానే నేతాజీ అని జస్టిస్ ముఖర్జీ కూడా గట్టిగా నమ్మాడు. నేతాజీ మిస్టరీ మీద తాను చేసిన ఆరేళ్ళ విచారణలో హెచ్చుభాగాన్ని ఈ రహస్యాన్ని నిరూపించటం కోసమే వెచ్చించి ఆయన తెగ కష్టపడ్డాడు. కోర్టు అనుమతితో గుమ్నామీ బాబాకు చెందిన 2673 ఐటెంలను పరీక్షించి, దస్తూరీ నిపుణులను పురమాయించి, డి.ఎన్.ఎ. పరీక్షలకు ఏర్పాట్లు చేసి చాలా శ్రమపడ్డాడు. ఏం లాభం? ఆఖరికి బాబా దస్తూరీ కూడా నేతాజీ దానితో సరిపోలలేదు. అతడే నేతాజీ అనటానికి నమ్మదగిన ఒక్క రుజువూ దొరకలేదు.

గుమ్నామీ బాబా మీద సినిమాలు తీసి, పుస్తకాలు రాసి సందట్లో సడేమియాలు మాత్రం బాగానే బాగుపడ్డారు.

మిగతా వచ్చేవారం

## మోదీని పొగిడితే అంతే!

ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతు పలికితేనే బీజేపీ వ్యతిరేకులు సహించలేరు. మోదీని మాత్రమే శత్రువుగా చూసే వారి సంగతి ఇక చెప్పేదేముంది? మోదీ గుణగణాల గురించి ఒక్క మాట మాట్లాడినా మాటల యుద్ధం ప్రారంభిస్తారు. ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా ఇప్పుడు అదే పరిస్థితిలో ఉన్నారు. ఆయన ఒక్క తమిళ చలనచిత్ర రంగంలోనే కాదు, తెలుగు, హిందీ సినిమా రంగాలలో కూడా మధుర గీతాల రారాజుగా వెలుగొందినవారే.ఆయన ఖ్యాతి అనన్య సామాన్యమైనదంటే అతిశయోక్తి కాదు. కానీ మోదీ గుణగణాలను ఆయన శ్లాఘించారు. అంతే ఇక ఆయన మీద దాడి మొదలయింది.

బాగా వెనుకబడిన ఎస్సీ కుటుంబంలో పుట్టి, తనదైన ప్రతిభతో సినిమా సంగీతంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన వారు ఇళయరాజా. దేశమంతటా ఆయనకు అభిమానులు ఉన్నారు. భారతీయ సినిమాకు, సినీ సంగీతానికి ఆయన చేసిన సేవ నిరుపమానమైనది. ఇవేమీ ఇప్పుడు పరిగణనలోనికి రావడం లేదు. కారణం ఒక్కటే– మోదీని ఇళయరాజా అంబేద్కర్‌తో పోల్చారు.

'అంబేద్కర్ అండ్ మోదీ: రిఫార్మర్స్ ఐడియాస్, పెర్ఫార్మర్స్ ఇంప్లిమెంటేషన్' అన్న ఒక పుస్తకాన్ని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ సంస్థ ప్రచురించింది. ఆ ప్రచురణకర్తలకు ఎలా వచ్చిందో ఆలోచన–ఈ పుస్తకానికి ఇళయరాజా చేత ముందుమాట రాయించారు. 'అంబేద్కర్‌కీ, నరేంద్ర మోదీకీ నడుమ ఉన్న కొన్ని విశిష్ట సారూప్యాలను ఈ పుస్తకం మన ముందుకు తెచ్చింది. సాధికారత లేని వర్గాల నుంచి వచ్చిన ఈ ఇద్దరు కూడా సామాజికంగా అనేక అవరోధాలను అధిగమించారు. ఈ ఇద్దరు సామాజిక అంతరాలనీ, దారిద్ర్యాన్ని సమీపంగా చూసినవారే. ఇలాంటి అంతరాలనూ, దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి శ్రమించినవే వారే. భారత్ కోసం ఇద్దరూ ఉన్నతంగా స్వప్నించారు. ఇద్దరూ కూడా ఆలోచనల ప్రక్రియకే పరిమితం కాకుండా, కార్యాచరణకు పూనుకున్నవారే' నని ఇళయరాజా పేర్కొన్నారు. మోదీ తీసుకువచ్చిన ట్రిపుల్ తలాక్ రద్దు, బేటీ బచావో, బేటీ పడావో వంటి పథకాలను చూసి అంబేద్కర్ కూడా సంతోషిస్తారని కూడా ఇళయరాజా రాశారు.




దీనికే ఆ సంగీతజ్ఞుడి మీద సెక్యులర్ పార్టీలు, కొందరు నెటిజన్లు విరుచుకు పడుతున్నారు. ఎస్‌సీ వర్గం చేస్తున్న పోరాటాలకే కాదు, అంబేద్కర్ సిద్ధాంతాలకు కూడా ఇళయరాజా ఎప్పుడూ దూరంగానే ఉన్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పెరియార్ ఆశయాలకు కూడా ఆయన దూరంగానే ఉండిపోయారని కూడా విమర్శిస్తున్నారు. కొంతకాలం క్రితం ఇళయరాజా తాను ఎస్‌సీ వర్గీయుడని కానని ప్రకటించడం అప్పుడు వివాదాస్పదమైంది. ఇప్పుడు మోదీని శ్లాఘించి మరొకసారి ఆయన వివాదంలో చిక్కుకున్నారు. చాలామంది రాజకీయ నాయకులు ముక్కున వేలేసుకున్నారట పాపం. డీఎంకే ఎంపీ టీకేఎస్ ఇళంగోవన్ అయితే అంబేద్కర్ ఎస్‌సీల కోసం ఎంతో చేశాడు, మోదీ అలాంటిదేమీ చేయలేదని విమర్శించారు.

ద్రవిడ వాసన కొట్టే డీఎంకే నేతల ప్రకటనలు సరే. ఆలోచన లేకుండా చరిత్ర తెలియకుండా నెటిజన్లు చేసే వ్యాఖ్యానాలు చిత్రంగా ఉంటాయి. ద్రవిడ రాజకీయం వెనుకవర్గాలకు తప్ప, ఎస్‌సీలకు చేసిందేమీ లేదన్నది చిరకాలంగా ఉన్న విమర్శ. ఇవన్నీ ఎలా ఉన్నా, తమిళనాడులో కనీసం కొందరు మేధావులలో అయినా ద్రవిడ మూస నుంచి బయటకు వచ్చే లక్షణం మొదలయినందుకు సంతోషించాలి. అందుకు ఇళయరాజా ముందుమాట, దాని మీద వెల్లువెత్తిన విమర్శలే నిదర్శనం. ★

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

**ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలను పురస్కరించుకొని దేశ పూర్వ ప్రధానుల జీవిత విశేషాలను తెలిపే "ప్రధానమంత్రి సంగ్రహాలయ" పేరుతో ఢిల్లీలో ఏర్పాటు చేసిన మ్యూజియంను ప్రధాన నరేంద్రమోదీ ఏప్రిల్ 14న ప్రారంభించారు. అదేరోజు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కావడం విశేషం. మాజీ ప్రధానులు దేశానికి చేసిన సేవలు, చూపిన మార్గదర్శకత్వాలపై ప్రజల్లో అవగాహన కలిగించడం ఈ మ్యూజియం ఏర్పాటు ప్రధాన ఉద్దేశం.**

# ప్రధానమంత్రి సంగ్ర






దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన ఈ 75 సంవత్సరాల కాలంలో మనదేశం గర్వించదగ్గ ఎన్నో సంఘటనలు జరిగాయి. మనదేశ చరిత్ర గవాక్షంలో ఈ సంఘటనల ప్రాముఖ్యాని వేటితోనూ సరి పోల్చలేం. ఈ కాలంలో ప్రధానులుగా పనిచేసిన వారు రాజ్యాంగపరమైన ప్రజాస్వామ్య లక్ష్యాలను సాధించడానికి అహరహం కృషి చేశారనడంలో సందేహంలేదు. ఇక్కడ ఎవరు ఏ సిద్ధాంతాన్ని అనుసరించారన్నది కాదు ముఖ్యం. వారి నిబద్ధత దేశ ప్రగతికి ఎంతగా దోహదం చేసిందనేది ప్రధానం. అటువంటి మాజీ ప్రధానులకు, ఈ సంగ్రహాలయను ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ అంకితం చేశారు. ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలను అందిపుచ్చుకోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రధాన లక్షణం. అందుకనే ఎన్ని సైద్ధాంతికతలు ప్రచారంలో ఉన్నా ప్రగతి పథం అప్రతిహతంగా ముందుకు సాగుతోంది. పరంపరాగతంగా భారత ప్రజలు నమ్మిన ధర్మం, ప్రజాస్వామ్యాన్ని పెంచి పోషిస్తోంది. ఇందుకు గుర్తుగా ఈ సంగ్రహాలయం లోగో 'ధర్మచక్రం' ప్రజానీకం అంటిపెట్టుకొని ఉండే ధర్మాన్ని సూచిస్తుంది. నిరంతరం దేశ సౌభాగ్యం కోసం చేసే కఠోర శ్రమకు ఈ ధర్మచక్రం లోని 24 ఆకులు చిహ్నం. ఇది మన జాతి, ధర్మం, ప్రజా స్వామ్యాలకు గుర్తు. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ప్రధానులుగా పనిచేసిన ప్రతి ఒక్కరి జీవిత చరిత్రలను ఈ మ్యూజియంలో పొందు పరచారు. ఒక్కొక్క మహనీయుని జీవితం ఒక్కొక్క స్ఫూర్తినిస్తుంది.

**చాలామంది పేదకుటుంబాలనుంచి వచ్చినవారే**

మాజీ ప్రధానుల జీవిత చరిత్రలను చూస్తే వీరిలో చాలామంది పేద, మధ్యతరగతి, రైతు కుటుంబాలనుంచి వచ్చినవారేనన్న సంగతి తెలుస్తుంది. అత్యంత సాధారణ కుటుంబం నుంచి వచ్చినవారు కూడా ప్రధాని పదవిని అధిష్టించ వచ్చునని మన ప్రజాస్వామ్యాన్ని పరిశీలిస్తే స్పష్టమవు తుంది. ఇది యువతకు రాబోయే తరాలవారికి ఎంతో ఆత్మవిశ్వాసాన్ని కలిగించే అంశం. అందు వల్లనే ఈ మ్యూజియం సందర్శించేవారు విజ్ఞానంతో పాటు 'స్ఫూర్తి'ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. అంతేకాదు స్వాతంత్ర్యోద్యమం, స్వాతంత్ర్య సాధన తర్వాత నెలకొన్న పరిస్థితులపై అవగాహన ఏర్పరచు కున్న యువత వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా సరికొత్త నిర్ణయాలతో దేశాన్ని కొత్త మార్గంలో ముందుకు తీసుకెళ్లేవిధంగా ఈ సంగ్రహాలయం స్ఫూర్తినిస్తుంది.

ఇప్పటివరకు జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు ప్రపంచంలో రాజకీయ, భౌగోళిక పెనుమార్పులకు దోహదం చేశాయి. ప్రస్తుతం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రోజురోజుకూ మారుతున్న పరిణామాలు ప్రపంచ క్రమాన్ని మార్చి వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ధర్మం, నిజాయితీ, ఆపన్నులకు సహాయం అందించడం వంటి లక్ష్యాలతో ముందు


నెహ్రూ


లాల్‌బహదూర్ శాస్త్రి


ఇందిరా


మొరార్జీ

కెళుతున్న భారత్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ఏ అగ్రరాజ్యమూ మనపై కత్తిదూసే పరిస్థితి లేదు. మరి మనం నేడు ఈ స్థాయికి చేరుకున్నామంటే, స్వాతంత్ర్యం అనంతరం నుంచి దేశ ప్రధానులుగా వ్యవహరించిన వారు చేసిన నిరంతర కృషి, చేసిన కఠోరశ్రమ, దేశానికి దిక్సూచులై వ్యవహరించిన తీరే కారణం. ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం లేకపోయినా, జీ7 దేశాల్లో సభ్యురాలు కాకపోయినా, ప్రపంచ రాజకీయాలకు కేంద్రస్థానంగా భారత్ నేడు వెలుగొందుతోంది. నేడు మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానం ఎన్నో దేశాలకు మార్గదర్శకం.




వీటన్నింటికి ప్రధానకారణం మన దేశ ప్రధానులు చూపిన మార్గదర్శకాలు మాత్రమే కాదు ప్రస్తుత ప్రధాని అనుసరిస్తున్న విధానాలు కూడా.

**తీన్‌మూర్తి భవన్‌లో నిర్మాణం**

ప్రధానమంత్రి సంగ్రహాలయ మ్యూజియం నిర్మాణానికి సంబంధించి రూ.271కోట్లతో రూపొందించిన బడ్జెట్‌కు 2018లోనే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ సంగ్రహాలయాన్ని న్యూఢిల్లీలోని తీన్‌మూర్తి భవన్‌లో ఏర్పాటు చేశారు. ఇందులో బ్లాక్-1, బ్లాక్-2 అనే రెండు విభాగాలుండగా, బ్లాక్-2 కొత్తగా నిర్మించినది. ఈ రెండో బ్లాక్‌లోనే సంగ్రహాలయను నిర్మించారు. ఈ రెండు బ్లాక్‌లు కలిపి 15,600 చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని కలిగి వున్నాయి. ఈ సంగ్రహాలయ నిర్మాణం 10,000 చదరపు మీటర్ల ప్లాట్‌లో, నెహ్రూ మెమోరియల్ మ్యూజియంకు, తీన్‌మూర్తి భవన్‌లోని లైబ్రరీకి సమీపంలో కొనసాగింది. నెహ్రూ మెమోరియల్ మ్యూజియంలో నెహ్రూ రచనలు, ఆయనకు సంబంధించిన సేకరణలు పొందుపరచి ఉన్నాయి.

ఈ సంగ్రహాలయాన్ని అత్యంత ఆధునిక రీతుల్లో నిర్మించారు. హోలోగ్రామ్‌లు, వర్చువల్ రియాలిటీలు, మల్టీ-టచ్, మల్టీ మీడియా, ఇంటరాక్టివ్ కియోస్క్‌లు, కంప్యూటరైజ్డ్ కైనెటిక్ శిల్పాలు, స్మార్ట్ ఫోన్ యాప్‌లు, ఇంటరా క్టివ్ స్క్రీన్‌లు, ఎక్స్‌పర్ మెంటల్ ఇన్‌స్టాలేషన్స్ వంటి ఆధునిక సాంకేతిక సౌ కర్యాలు మ్యూజియం విశేషాలను, అందులోని అంశాలను పరస్పరం తెలియ జెప్పుకునేందుకు, విషయపరిజ్ఞానాన్ని గ్రహించేందుకు దోహదం చేస్తాయి.

ఈ సంగ్రహాలయంలో మొత్తం 43 గ్యాలరీలున్నాయి. మాజీ ప్రధానుల అత్యంత అరుదైన చిత్రాలు, ఉపన్యాసాలు, వీడియో క్లిప్‌లు, ఇంటర్వ్యూలతో పాటు వారి స్వదస్తూరితో రచించిన రచనలను ఈ మ్యూజియంలో ప్రదర్శిం చారు. స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన ఎగ్జిబిట్స్‌తో ప్రారంభమై, రాజ్యాంగ రచనతో పాటు, మనదేశ ప్రధానులు అప్పట్లో ఎన్నో సవాళ్ల మధ్య మనదేశ పురోగతికి మార్గదర్శనం చేసిన కథనాలను ఈ సంగ్రహాలయం వివరిస్తుంది. 14మంది మాజీ ప్రధానుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీలకు, వారి పదవీకాలాలకు అనుగుణమైన రీతిలో గౌరవిస్తూ అవసరమైన ప్రదేశాలను నిర్దేశించినట్టు కేంద్ర సాంస్కృతికశాఖ అధికారులు చెప్పారు. ఈ ప్రదర్శన శాలలో ఆర్కైవ్స్‌ను సముచిత రీతిలో వినియోగించి నట్టు స్పష్టమవుతుంది. మాజీ ప్రధానులకు సంబంధించిన వ్యక్తిగత వస్తువులు, బహుమతులు, జ్ఞాపికలు, వారి ఉపన్యాసాలు, వారి సైద్ధాంతిక చరిత్ర, జీవితాల్లోని ముఖ్యాంశాలను పొందుపర చారు. ఈ మ్యూజియంలోకి ప్రవేశించేందుకు



**జమలాపురపు విఠల్‌రావు**

ఆన్‌లైన్ టిక్కెట్ ధర రూ.100 కాగా ఆఫ్‌లైన్ టిక్కెట్ ధర రూ.110. అదే విదేశీయులైతే రూ.750 చెల్లించాలి. 5-12 సంవత్సరాల మధ్య వయస్కులైన పిల్లలకు యాభైశాతం రాయితీ ఉంటుంది.

**ఇందులో పొందుపరిచిన ప్రధానుల వివరాలు**

1. **జవహర్‌లాల్ నెహ్రూ:** 1947 ఆగస్టు నుంచి 1964 మే. ప్రథమ ప్రధాని.
   గుల్జారీలాల్ నందా: 1964 మే నుంచి 1964 జూన్. నెహ్రూ మరణానంతరం తాత్కాలిక ప్రధానిగా పనిచేశారు.
2. **లాల్‌బహదూర్ శాస్త్రి:** 1964, జూన్ నుంచి 1966 జనవరి. రెండో ప్రధాని. పదవిలో ఉండగానే దివంగతులయ్యారు.
   గుల్జారీలాల్ నందా: 1966 జనవరి నుంచి 1966 జనవరి. లాల్ బహదూర్ శాస్త్రి మరణానంతరం తాత్కాలిక ప్రధానిగా వ్యవహరించారు.
3. **ఇందిరాగాంధీ:** 1966 జనవరి నుంచి 1977 మార్చి. తొలి విడత.
4. **మొరార్జీ దేశాయ్:** 1977 మార్చి నుంచి 1979 జులై. 81వ ఏట ప్రధాని అయ్యారు.
5. **చరణ్‌సింగ్:** 1970 జులై నుంచి 1980 జనవరి. పదవీకాలంలో పార్లమెంట్ ముఖం చూడలేదు.
   **ఇందిరాగాంధీ:** 1980 జనవరి నుంచి 1984 అక్టోబర్. రెండో విడత ప్రధాని. 1984లో హత్యకు గురయ్యారు.
6. **రాజీవ్‌గాంధీ:** 1984 అక్టోబర్-1989 డిసెంబర్. అత్యంత పిన్న వయస్కుడైన ప్రధాని. 40వ ఏటనే ప్రధాని పదవిని చేపట్టారు.
7. **వి.పి.సింగ్:** 1989 డిసెంబర్-1990 నవంబర్. నేషనల్ ఫ్రంట్ కూటమి. బీజేపీ మద్దతు ఉపసంహరించుకోవడంతో రాజీనామా


చరణ్ సింగ్


రాజీవ్ గాంధీ


వి.పి.సింగ్


చంద్రశేఖర్


పి.వి.


వాజ్‌పేయి

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్


దేవెగౌడ


ఐ.కె. గుజ్రాల్


మన్మోహన్

చేశారు.

**8. చంద్రశేఖర్:** 1990 నవంబర్–1991 జూన్. ఏ ప్రభుత్వశాఖను నిర్వహించని తొలి భారత ప్రధాని.

**9. పి.వి. నరసింహారావు:** 1991 జూన్ –1996 మే. మైనారిటీ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపిన ప్రధాని. ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు.

**10. అటల్ బిహారీ వాజ్‌పేయి:** 1996 మే–1996 జూన్. ఈయన ప్రభుత్వం కేవలం 13 రోజులు మాత్రమే అధికారంలో కొనసాగింది.

**11. హెచ్.డి. దేవెగౌడ:** 1996 జూన్ –1997 ఏప్రిల్. వి.పి. సింగ్ తర్వాత ప్రధాని పదవి చేపట్టిన రెండో జనతాదళ్ నాయకుడు.

**12. ఇందర్‌కుమార్ గుజ్రాల్:** 1997 ఏప్రిల్–1998 మార్చి. కాంగ్రెస్ మద్దతు ఉపసంహరించు కోవడంతో రాజీనామా చేశారు.

**అటల్ బిహారీ వాజ్‌పేయి:** 1998, మార్చి – 2004 మే. రెండోసారి ప్రధాని. కేవలం ఒక్క ఓటు తేడాతో అవిశ్వాస తీర్మానంలో ఓడిపోయి 1999లో పదవికి రాజీనామా చేశారు. 1999లోనే మళ్లీ మూడోసారి ప్రధాని అయ్యారు.

**13. మన్మోహన్ సింగ్:** 2004 మే –2014 మే. నెహ్రూ, ఇందిరల తర్వాత రెండు పూర్తి పదవీకాలాలు పనిచేసిన మూడో కాంగ్రెస్ నేత.

**14. నరేంద్రమోదీ: 2014** మే నుంచి ప్రధానిగా కొనసాగుతున్నారు. భాజపా తొలిసారి సొంత బలంతో మెజారిటీ సాధించింది.

మార్పు ప్రకృతి ప్రధాన లక్షణం. సకల జీవజాలాలలో క్రమానుగత పరిణామమే చివరిగా మార్పుకు దోహదం చేస్తుంది. అంటే ప్రతి మార్పునకు ఆధారం దాని పూర్వ చరిత్ర, రూపం. ఆ ఆధారం నుంచే పరిణామక్రమం జరుగుతుంది. ఆకస్మికంగా వచ్చేది ఏదైనా అది శాశ్వతం కాదు. పరిణామ క్రమం ద్వారా వచ్చే మార్పే శాశ్వతం. మనదేశ చరిత్ర ప్రాచీన, మధ్యయుగం, ఆధునిక యుగాల్లో ఎన్నో పరిణామాలను చూసింది. ఆటుపోట్లను భరించింది. మధ్యయుగాల్లో ప్రారంభమైన పరాయిపాలనా ప్రభావం అనేక మార్పులు చెందుతూ చివరకు 1947లో మనం స్వాతంత్ర్యం వచ్చేవరకు కొనసాగింది. మనల్ని మనం పాలించుకునే అవకాశం రావడానికి దేశం ఇన్ని వందల సంవత్సరాలు వేచిచూడాల్సి వచ్చింది. ఇటువంటి మన దేశ చరిత్రపై పటిష్టమైన అవగాహన కలిగిన ఉద్దండులే మన ప్రధానులుగా వ్యవహరించారు. వారి అనుభవాలనుబట్టి తమ సైద్ధాంతిక నిబద్ధతను బట్టి దేశాన్ని ముందుకు తీసుకెళ్లారు. అయితే ఈ ముందుకు తీసుకెళ్లడం అనేది కాలంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా లేకపోతే దెబ్బతినాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి సంగ్రహాలయ ప్రస్తుత తరానికి, రాబోయే తరాలవారికి స్ఫూర్తిదాయక అవగాహన కల్పిస్తుందని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

పదిరోజులలో ప్రధాని నరేంద్ర మోదీ కశ్మీర్‌ను సందర్శిస్తారనగా ఉగ్రవాదులు లోయలో కొత్త కల్లోలానికి పథకం వేశారు. ఇది మానసిక కల్లోలం. మీ మోదీ, మీ అమిత్‌షా మిమ్మల్ని రక్షించలేరని సవాలు విసిరారు. మోదీ కశ్మీర్ పర్యటన ఏప్రిల్ 24. ఏప్రిల్ 14న ప్రధాని ఆవాస పథకం కింద లోయకు వచ్చి నివసిస్తున్న పండిత్‌లకు మరణ శాసనాన్ని పోలిన లేఖ అందింది. వివేక్ అగ్నిహోత్రి నిర్మించిన 'ది కశ్మీర్ ఫైల్స్' సినిమా ద్వారా ఇప్పటికే కశ్మీర్‌లో ఉగ్రవాదుల చర్యలు ప్రపంచం దృష్టికి వెళ్లాయి. చాలామంది ఇప్పుడు కశ్మీర్‌లో ముస్లిం మతోన్మాదుల దుశ్చర్య గురించి అర్థం చేసుకుంటున్నారు. ఆ కిరాతకాలు నిజమని నమ్ముతున్నారు. ఇలాంటి నేపథ్యంలో కూడా మళ్లీ అదే రక్తదాహంతో, అదే పథకంతో పండిత్‌లను, కశ్మీరీ హిందువులను భయపెట్టడానికి ఉగ్రవాదులు లేదా ఉగ్రవాదుల మద్దతుదారులు ప్రయత్నిస్తున్నారు. మోదీ యాత్రకు ముందే మళ్లీ రక్తపాతం సృష్టించాలని ఉగ్రవాదులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్న అనుమానాలు కశ్మీరీ హిందువులను వెంటాడుతున్నాయి కూడా. కొందరు పండిత్‌లు 1990 నాటి పరిస్థితులు పునరావృతం అవుతాయన్న భయంతో ఉన్నారు.


LASHKER – E – ISLAM

Beware Kafirs,

This is a final warning, leave Kashmir or get killed.

You are being watched by followers of "Allah". You people are have betrayed the people of Kashmir. One by one all of you will be killed and sent to hell. Neither Modi nor Shah or any other person in India can save you for us. Every Kashmiri Pandit will die. Kashmir is only for those who accept and follow Allah (SWT) and His Prophet (P.B.U.H.). Every Kashmiri Pandit is a threat to Islamic Kashmir and Quran is clear on the issue to kill all the Kafirs who do not accept Allah (SWT) and His Prophet (P.B.U.H.). Our brothers have started what was left unattended in 1990. We started this again with killing of Kafir Nischal Jwellers and Kafir Bindroo. Every Kashmiri Pandit who is in Kashmir will be dispatched to hell. Every Muslim in Kashmir should not make Kafirs their friends. If Muslims of Kashmir do not remain aloof from Kafirs, they will also be killed. For the freedom of Muslims of Kashmir from Kafir India and its men we will not hesitate to go to any extreme. We have supporters everywhere in Kashmir even in the Police so Kafirs either accept Allah (SWT) and His Prophet (P.B.U.H.) as only Supreme Divine, or leave Kashmir else be ready to be dispatched to hell. Whenever we wish we can kill you and for that even if a few of us get martyred there is no issue but yes before meeting Allah (S.W.T.) every one of us will send you and your family to hell.

Commander
Lashker-e-Islam

# కశ్మీర్‌లో కొత్త కల్లోలమా?

కశ్మీర్‌లోయలో వారు చూసిన గతానుభవాలు అలాంటివి. మూడు దశాబ్దాల తరువాత కూడా ఆ జ్ఞాపకాలు గుండెను రంపంతో కోస్తున్న అనుభవాన్ని కలిగిస్తున్నాయి. అందుకే ఆ లేఖను చూసి పండిత్‌లు తల్లడిల్లిపోతున్నారు. లోయలోని బారాముల్లాకు తిరిగి వచ్చి వీర్‌వాన్ కాలనీలో ఉంటున్న పండిత్‌లకు వచ్చిన లేఖలో మళ్లీ అవే పదాలు కనిపించాయి. అవి ఒక్కసారిగా 1990 నాటి వాతావరణాన్ని గుర్తు తెచ్చేవే. రాలివ్ (ఇస్లాంలోకి మతం మారు), సాలివ్ (లేదా లోయ వదిలిపో), గాలివ్ (లేదంటే చావాలి) ఇవే మాటలతో వారికి లష్కర్ ఏ ఇస్లామ్ అనే సంస్థ పేరుతో తలొక లేఖ అందింది. ఈ లేఖ పేరు 'లెటర్స్ టు కాఫిర్స్' (ముస్లిమేతరులకో ఉత్తరం).

ఏప్రిల్ 14న అందిన ఈ లేఖలో తమ ఆజ్ఞలు ధిక్కరించిన హిందువులను చంపుతామని, ప్రధాని నరేంద్ర మోదీ గానీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గానీ మీ ప్రాణాలు కాపాడలేరని పేర్కొన్నారు. కశ్మీరీ పండిత్‌లకు, వలస వచ్చినవారికి, ఆర్‌ఎస్‌ఎస్ ఏజెంట్లకి ఇదే తుది హెచ్చరిక అని కూడా రాశారు. లేఖాంశం. ఇలాంటి హత్యలకు ప్రేరేపించేదీ ఒక మతమేనా అని ఇప్పుడు పండిత్‌లు ప్రశ్నిస్తున్నారు.

ఈ ఉత్తరం, గత నెత్తుటి అనుభవాలను బట్టి ఏ కొందరైనా భయపడక తప్పదు. 'ముస్లిమేతరు లందరిని' ఉద్దేశించి, 'అల్లా అనుచరులు మిమ్మల్ని గమనిస్తూనే ఉంటారు. లోయలోనే ఉండిపోవాలని అనుకుంటే అలాంటి వారు మతం మారాలి. (మార కుంటే) ఒకరి తరువాత ఒకరిగా మొత్తం అందరినీ చంపి నరకానికి పంపుతాం. ప్రతి కశ్మీరీ పండిత్ చస్తాడు. కశ్మీర్ కేవలం అల్లాను ఆమోదించే వారికీ, అనుసరించేవారికే' అని తేల్చేశారు. అందుకే ఈ ఉత్తరం ఎక్కువ మంది పండిత్‌లను భయపెడు తున్నది.

తపాలా శాఖ ద్వారా బారాముల్లా పండిత్‌లు అందరికీ అందిన ఈ ఉత్తరం అభూత కల్పన అని అల్ట్‌న్యూస్ చెబుతోంది. ఆ ఉత్తరం మీద ఎవరి సంతకమూ లేదు. లష్కర్ ఏ ఇస్లాం అన్న పదం తప్పుగా రాశారు. ఉత్తరం మీద ఉంచిన గుర్తు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే జమాత్ ఉద్ దవా సంస్థకు చెందినది. అచ్చంగా ఇలాంటి లేఖనే చూస్తున్నారని టికూ చెబుతున్నారు. ఇలాంటి హత్యా కాండ స్థానికుల సహకారం లేకుండా మాత్రం జరగదనే ఆయన స్పష్టం చేస్తున్నారు. టికూ ఇచ్చిన వివరాల ప్రకారం ఇప్పుడు లోయలో తుపాకీ పట్టుకు తిరుగుతున్న ప్రతి సాయుధుడు స్థానికుడే. అతడికి సాయమందిస్తున్న వారు కూడా స్థానికులే. ఇలాంటి దుస్థితి నుంచి మైనారిటీలను (హిందువులు) రక్షించి, లోయలో సర్వమత సహనం నెలకొల్పడానికి ముస్లిం మత పెద్దలంతా కదలాలని కొందరు పండిత్‌లు కోరుతున్నారు. బారాముల్లాలోని వీర్‌వాన్ కాలనీలో 350 మంది పండిత్‌లు నివాసం ఉంటున్నారు. వీరిలో 150మంది వరకు నిత్యం వారి వారి పనులు, ఉద్యోగాలు, వృత్తుల నిమిత్తం బయటకు వెళ్లివస్తుం టారు. తమ పరిస్థితి ఏమిటి అన్నదే వారి ఆరాటం.

లోయలో కశ్మీరీయేతరుల హత్యలు తగ్గాయి కానీ, ఆగిపోలేదు. ఈ ఏప్రిల్ 4న బాలకిషన్ భట్ అనే ఔషధ వ్యాపారి మీద ఆయన దుకాణం ఎదురుగానే కాల్పులు జరిపారు. షోపియాన్ జిల్లా చోటీగామ్‌లో ఇది జరిగింది. చోటీగామ్‌లో కేవలం

బారాముల్లాలో ఏర్పాటు చేసిన పండిత్‌ల వీర్‌వాన్ కాలనీకి ప్రధాని నివాస యోజన కింద వచ్చి నివాసం ఉంటున్న వారందరికి లష్కర్ ఏ ఇస్లామ్ సంస్థ పేరుతో లేఖలు వచ్చాయి. అయితే తాము ఈ ఉత్తరం చూసి భయపడడం లేదనీ, తాము కశ్మీర్‌కు చెందినవారమనీ పండిత్‌లకు చెందిన డోగ్రా ఫ్రంట్ నాయకుడు విజయ్ రైనా స్పష్టం చేశారు. కశ్మీర్ అభివృద్ధినీ, సాటి ముస్లిములతో కలసి జీవించాలనీ కోరుకుంటున్నారని రైనా చెప్పారు.

అయితే పండిత్‌లు ధైర్యంగా నిరసన ప్రకటిస్తు న్నారు. ఈ లేఖలు పంపినందుకు నిరసనగా ఏప్రిల్ 15న బారాముల్లాలో డోగ్రా ఫ్రంట్ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించింది. ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడానికి కేంద్రం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరింది. ఇప్పుడు ఉగ్రవాదులు కశ్మీర్ లోయను వదిలి పోవలసిన సమయం వచ్చిందే తప్ప, తాము వెళ్లబోమని వారు నినదించారు. ఈ ఉత్తరం చదివితే మతోన్మాదంతో ఊగిపోతున్న వ్యక్తులు రాసినట్టే ఉంది. 'ఎవరు అల్లాను ఆరాధిస్తారో వారికి మాత్రమే కశ్మీర్ చెందుతుంది. ఇతర దేవతలను ఆరాధించేవారికి మాత్రం కాదు. పండిత్‌లు అవిశ్వాసులు. ఖురాన్ ఆదేశించిన ప్రకారం మేం అవిశ్వాసులను చంపుతాం' ఇదే 2016లోనూ బట్వాడా చేయించారు. అయినా ఇప్పుడు పండిత్‌లకు నమ్మకం కుదరడం లేదు. గడచిన మూడేళ్లుగా జమ్ముకశ్మీర్‌లో పాలన సాగిస్తున్న ప్రభుత్వం లోయలో నివసిస్తున్న పండిత్‌లకు భరోసా కల్పించడంలో విఫలమైందని కశ్మీరీ పండిత్ సంఘర్ష సమితి అధినేత సంజయ్ టికూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్ల పండిత్‌లు మరొకసారి లోయను వదిలి వెళ్లిపోవలసిన పరిస్థితులు తయారవుతున్నాయని అన్నారు. నిజానికి టికూ 1990 నాటి ఊచకోతలో కూడా లోయని వదిలి పోకూడదని అక్కడే కష్టనష్టాలకు ఓర్చి జీవనం గడిపిన పండిత్‌ల సంఘానికి అధ్యక్షుడు. అయితే ఇలాంటి ఉత్తరం రాయడం పట్ల టికూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆయన చెప్పిన ఇంకొన్ని విషయాలు కూడా ఒళ్లు గగుర్పొడిచేవిగా ఉన్నాయి. 1990 దశకంలో ఉగ్రవాదుల చేతులలో చనిపోయిన వారి జాబితాను మసీదులలో పంచిపెట్టేవారు. అవే జాబితాలను 2022లో ఇంటర్నెట్ ద్వారా ప్రకటిస్తున్నారని టికూ చెప్పారు. కాబట్టి ఉగ్రవాదుల ఆలోచనా ధోరణిలో ఎలాంటి మార్పూ లేదని ఆయన అన్నారు. భయానికి మూలం ఈ మార్పు లేని ఉగ్రవాద మూకల గురించే. తలంతా విషంతో నిండిన వారు, మానసిక రోగులు కొందరు మరొక వర్గానికి చెందిన వారిని తుదముట్టించాలని రెండు పండిత్‌ల కుటుంబాలే ఉన్నాయి. ఆయనను వెంటనే శ్రీనగర్ సైనిక ఆసుపత్రికి తరలించారు. ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే సంస్థ ఈ ఘాతుకానికి బాధ్యత వహిస్తున్నట్టు ప్రకటించింది. ఈ ఫ్రంట్ లష్కర్ ఏ తాయిబా సంస్థ కనుసన్నలలో పనిచేస్తుంది. ఈ ఘటన తరువాతనే కశ్మీర్ లోయలో పండిత్‌ల ఊచకోత మీద దర్యాప్తు జరిపించాలని బీజేపీ నినాదం అందుకుంది. కాబట్టి ఈ ఉత్తరంలో ఉన్నది ముందస్తు హెచ్చరికేనని, దానిని అమలు చేయడానికే ఉగ్రవాదులు ప్రయత్నిస్తారని ఎక్కువమంది అనుమానిస్తున్నారు. ఇటీవలి కాలంలోనే ఉగ్రవా దులు పాఠశాల ఉపాధ్యాయులను, తోపుడు బండి వ్యాపారులను, దుకాణదారులను చంపిన సంగతిని అప్పుడే ఎలా మరచిపో గలమని వారు ప్రశ్నిస్తున్నారు. 1990లో జరిగిన పండిత్ వర్గ నిర్మూలన క్రమాన్ని కొందరు గుర్తు చేసుకుంటున్నారు. అప్పుడు కూడా మొదట వార్తా పత్రికలలో ప్రకటనలు వేయించేవారు. తరువాత ఇంటి తలుపులకే హెచ్చరికల పత్రాలు అతికించేవారు. ఈ లేఖ నిజమైతే, ఉగ్రవాదులు మళ్లీ భారత సార్వభౌమాధికారం మీద సవాలు విసిరినట్టే. కాబట్టి భారత ప్రభుత్వం గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధం కాక తప్పదు. అంతకంటే ముందు అక్కడ ఇప్పుడు 370వ అధికరణం అమలులో లేని సంగతి ఉన్మాదులకు గుర్తు చేయడం అవసరం. ★

## కథ

# మూడు లేఖలు

గంగవరపు సునీత

ప్రియమైన శేఖర్‌కు!

ఎక్కడున్నావు? ఎలా ఉన్నావు? నువ్వు ఊరెళ్లి దాదాపు మూడు నెలలవుతుంది. నిన్ను చూడక.. నీ గుండె సవ్వడి వినపడక రోజులన్నీ నిర్లిప్తంగా సాగుతున్నాయి. దిండుకింద దాచుకున్న నీ ఫోటో ఒకటి ఎవరూ లేనప్పుడు చూసుకోవడం.. మళ్లీ దాచుకోవడంతో భయము.. ఉద్వేగం లాంటి ఓ వింత అనుభూతి మనసుకీ దేహానికీ కొత్తగా పరిచయమవుతున్నాయి. నువ్వు మీ పిన్ని ఇంటికని ఈ ఊరు రావడం, మీ పిన్ని ఇల్లు మా ఇంటి పక్కనే ఉండడం, మన మాటలు.. స్నేహం.. అవి ప్రేమగా పరిణమించిన తీరు.. జ్ఞాపకం చేసుకుంటూ ఆ జ్ఞాపకాల్లో నిన్ను వెతుక్కుంటూ.. నీతో సంభాషిస్తూ.. నువ్వు వస్తావన్న ఆశతో ప్రతిరోజు నిద్ర మేల్కొంటున్నాను. అదే ఆశతో నిద్రపోతున్నాను

మన స్మృతిపథంలో ఎన్ని జ్ఞాపకాలు? వేసవి కాలం డాబా మీద ఒకవైపు నీవు మీ పిన్ని కొడుకుతో పడుకుంటావు. మరోవైపు నేను, చెల్లి, తమ్ముడు. అందరం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటూ అసలు సమయమే తెలిసేది కాదు. మిగతా వాళ్లంతా నిద్రపోయాక మనం కూడా కళ్లు మూసుకునే నిశ్శబ్దంగా ఒకరి ఆలోచనల్లో ఒకరం ఉండే వాళ్లం.

మన హృదయ స్పందనలు మీటుతూ ఎన్ని వెన్నెలరాత్రులు కరిగిపోయాయో! ఎన్ని చీకటి గాలులు మన తనువుల్లో వెచ్చదనాన్ని నింపాయో!

ఏదో ఉద్యోగం కోసమని, ఆ ఉద్యోగం నీకు తప్పక వస్తుందని చెప్పి వెళ్లావు. ఉద్యోగం రాగానే మన పెళ్లి విషయం కూడా మీ ఇంట్లో మాట్లాడుతానన్నావు. మరి నీకు ఉద్యోగం రాలేదా.. లేక మన పెళ్లికి మీఇంట్లో అంగీకరించలేదా? లేక ఉద్యోగం రాలేదని నువ్వే ఇంట్లో చెప్పలేదా! నాకు ఏ విషయం తెలియక దిగులుగా ఉంది.

శేఖర్! నీకు గవర్నమెంట్, లేదా పర్మినెంట్ జాబ్ లేకపోయినా ఫర్వాలేదు. నేను కూడా డిగ్రీ చేశాను కదా! ఇద్దరం ఏదైనా ప్రైవేట్ ఉద్యోగం చూసుకుందాం. అది చేస్తూనే మరో మంచి ఉద్యోగం కోసం ప్రయత్నిద్దాం.

ఉద్యోగం మార్చుకోవచ్చు.. డబ్బు సంపాదించుకోవచ్చు.. కానీ, నన్ను నీవు - నిన్ను నేను కోల్పోయాక తిరిగి సంపాదించుకోలేం కదా! నాకు ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఈ మధ్యే ఓ సంబంధం వచ్చింది. అతని పేరు విశ్వనాథం. బ్యాంకులో పనిచేస్తాడట. ఇంట్లో అందరికీ నచ్చాడు. వాళ్లు కూడా కట్నకానుకలు అవసరంలేదు, అమ్మాయి నచ్చింది చాలు అన్నారు.

శేఖర్! నీ ప్రమేయం లేకుండా ఇంట్లో పెద్ద వాళ్లకు అడ్డుచెప్పే శక్తి నాకులేదు. వారం పది రోజుల్లో మీ వాళ్లతో వచ్చి నువ్వు మాట్లాడకపోతే మనం శాశ్వతంగా దూరంకావాల్సి ఉంటుంది. వస్తావు కదూ! ఎదురుచూస్తూ..

నీ స్నేహితురాలు
శారద

* * *

**ప్రియమైన విశ్వానికి,**

నీవు లేవని.. ఇక రావని తెలిసినా నీతో చెప్పాలనుకున్న విషయాల్లో కొన్నింటిని అప్పుడప్పుడు ఇలా డైరీలో రాసుకోవడం అలవాటుగా మారింది. ఇది నువ్వు చదవలేవని..నీ నుంచి ఏ స్పందన రాదని నాకు తెలుసు. అయినా కాస్త గుండె బరువు దించుకోడానికి ఈ నాలుగు మాటలు..

పదికాలాలపాటు తోడుగా ఉంటావని..నీతో ఏడడుగులు నడిచిన పదేళ్లకే.. ఓ జీవితకాలానికి సరిపడే దుఃఖాన్ని మిగిల్చి నువ్వు దూరమయ్యావు. ఆరోజు బాబుని స్కూల్ నుంచి బైక్ మీద తెస్తుండగా జరిగిన యాక్సిడెంట్‌లో.. గాయాలతో మిగిలిన మన బాబు నా ప్రేమలో సంరక్షణలో పెరిగి పెద్దవుతూ నీవు చేసిన గాయానికి మందు రాస్తున్నాడు. నీవు లేని ఆ గాయం పూర్తిగా నయం కాదని తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో నన్ను నేను ఓదార్చుకుంటూ మన బాబులో నిన్ను చూసుకుంటూ, వాడిని ప్రయోజకుడిని చేసే బాధ్యతలో నిమగ్నమయ్యాను. అయినా కుటుంబంలో నీ లోటు ప్రతి రోజు ఏదో సందర్భంలో తెలుస్తూనే ఉంది. నా అసహాయతని గుర్తు చేస్తూనే ఉంది. స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ జరిగినా, ప్రయాణం చేయాలన్నా, శుభ కార్యానికి వెళ్లాలన్నా.. ఒంటరితనం నాలో శూన్యాన్ని నింపుతుంది. నీతోనే చెప్పుకోగల ఎన్నో రహస్యాలు నన్ను జాలిగా చూస్తూ నాలోనే మిగిలిపోతున్నాయి.

బాబు పెరిగి పెద్దవాడయ్యాడు. సన్నని మీసాల కింద ఎర్రని పెదాలతో అచ్చం నీలాగే ఉన్నాడు. నువ్వు నా పెళ్లి చూపులకు వచ్చినప్పుడు ఎలా ఉన్నావో.. అలా! కానీ.. 'నేను ఒక అమ్మాయిని ప్రేమించాను మమ్మీ' అని వాడు చెప్పేదాక వాడికి పెళ్లీడు వచ్చిందనే విషయాన్ని గ్రహించలేకపోయాను. అమ్మను కదా..! నా కోణంలోంచి చూస్తున్నప్పుడు ఇంకా చిన్న పిల్లాడిలాగే నా కొంగు పట్టుకొని కాళ్లకు అడ్డుపడుతున్నట్లే ఉంది. నేను వాడు ప్రేమించిన అమ్మాయితో మాట్లాడాను. ఫోటోలు కూడా చూపించాడు. చాలా చక్కగా ఉంది. చక్కగా మాట్లాడుతుంది. వాళ్ల పెద్దవాళ్లు కూడా పెళ్లికి అంగీకరించారట. మనవాడు పెద్దవాడై ఒక ఇంటివాడు అవుతున్నందుకు ఓవైపు సంతోషంగా ఉన్నా.. నాకు ఉన్న ఒకే ఒక తోడు కూడా దూరమవుతుందని మరోవైపు బెంగగా ఉంది. వాడు ఎక్కడో సిటీలో ఉద్యోగం చేస్తూ నన్ను కూడా రమ్మంటున్నాడు. కానీ నీ జ్ఞాపకాలతో కట్టుకున్న ఈ ఇంటిని వదిలి ఎక్కడికీ పోలేను. వాడికంటూ ఒక కుటుంబం ఏర్పడ్డాక నేను కూడా వాడికి ఒక బంధువు లాగా కనిపించడం సాధా రణమే కదా! నేను బంధువుల ఇంట్లో ఎక్కువ కాలం ఉండలేను. ఈ భూ పరిభ్రమణంలో మనం యాత్రికులం. అన్ని దశలనూ దాటుకుని ఓ చోట ప్రయాణాన్ని ముగించక తప్పదు. కానీ ఏ ఆనందాన్నయినా, అనుభూతినయినా పంచుకునేందుకు ఓ తోడు లేని జీవితం.. ఎంతటి నరకప్రాయమో కొన్ని వందల సార్లు నాకు అనుభవంలోకి వచ్చింది. నా బాధ్యతలన్నీ తీరాక వీలైనంత త్వరలో ఈ నరకం నుంచి తప్పించుకొని నీకు దగ్గరయ్యే అవకాశాన్ని అదృష్టాన్ని ఇవ్వమని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. బయట వెన్నెల కాస్తోంది. నా అంతరంగంలోని చీకటిని పారద్రోలేందుకు విఫలయత్నం చేస్తూ..



ఇట్లు
నీ అర్ధాంగి
శారద

* * *

**ప్రియమైన కుమారుడు శ్వేతన్‌కు,**

నేను క్షేమము. నువ్వు, కోడలు, మనవడు కూడా బాగున్నారని ఆశిస్తున్నాను. మొన్న పండుగకు మీరు ఇక్కడికి వచ్చిన ఆ పదిరోజులు నాకు లోకమే తెలియలేదు. నీ కొడుకును చూస్తుంటే చిన్నప్పుడు నిన్ను చూసినట్లే ఉంది. నువ్వు నాతో మాట్లాడుతుంటే మీ నాన్న మళ్లీ వచ్చి ఆప్యాయంగా పలకరించినట్లే ఉంది

కొన్ని అనుభూతులు అందవని తెలిసినా అందు

కోలేమని గ్రహించినా మనసు వాటి చుట్టూ పరిభ్రమి స్తూనే ఉంటుంది. గతంలో అనేకసార్లు నీతో ఎన్నో విషయాలను పంచుకోవాలని ప్రయత్నించాను. కానీ నీది అర్థం చేసుకోలేని చిన్న వయసు అనో, కొడు కుగా నీతో చెప్పుకోలేని సందేహం వల్లనో అవి నా తోనే ఉండిపోయాయి. కానీ.. ఇప్పుడు నీకు చెప్పా ల్సిన సందర్భం, అవసరం కూడా వచ్చాయి. ఇప్పుడు చెప్పకపోతే ఇక ఎప్పటికీ నీకు చెప్పలేనేమోనని అనుమానం. ఎందుకంటే 75 వసంతాలు నిండి.. ఎప్పుడు రాలిపోతానో తెలియని పండుటాకులాంటి దాన్ని. రోజురోజుకు ఆరోగ్యం నా నుంచి దూర మవుతూ మీ నాన్న జ్ఞాపకాలను చేరువ చేస్తున్నాయి. తొందరగా చేరుకొనమంటూ ఆహ్వానం పలుకు తున్నాయి

నా బాల్యమంతా ఓ చిన్న పల్లెటూరులో గడిచింది. మానాన్న.. అంటే మీ తాతయ్యకు మద్యం అలవాటుంది. ఉన్న కాస్త పొలం మీద వచ్చే కాసిన్ని డబ్బులు కూడా తాగుడుకు తగలేసేవాడు. మా అమ్మ కూలిపనులు చేసి తినీ తినక నన్ను చదివించింది, తాను కడుపు మాడ్చుకొని. తాగి ఏ అర్ధరాత్రో ఇంటికి



వచ్చిన భర్తకు సేవలు చేసి బతిమిలాడి భోజనం పెట్టేది. మా నాన్న మద్యం మత్తులో అన్నం కూడా సొంతగా తినలేని పరిస్థితి. అంత మత్తులో పడి జోగుతుంటే బలవంతంగా చిన్న పిల్లలకు పెట్టినట్లు అన్నం కలిపి తినిపించేది మా అమ్మ. ఎప్పుడైనా బంధువులు ఇరుగుపొరుగు వారు అంటుండేవారు 'అతనితో నువ్వేమి సుఖ పడుతున్నావే.. పిచ్చితల్లీ! అలాంటివాడు ఉంటేనేమి పోతేనేమి' అని. దానికి అమ్మ నవ్వి అనేది..

'సుఖం లేకపోయినా మనిషి తోడుగా ఉంటే అది ఒక ధైర్యం కదా' అని. నా 15వ యేటనే అదే తాగుడు కారణంగా మంచాన పడి మా నాన్న చని పోయాడు. అప్పుడు కొన్నాళ్ల తర్వాత మా అమ్మను చూశాక అర్థమైందినాకు.. ఆ తోడును బతికించుకోవడం కోసం అమ్మ ఎందుకంత తాపత్రయపడిందో అని! ఏ మధ్య రాత్రో నాకు మెలకువ వచ్చి చూసినప్పుడు ఏడ్చి ఎండిన కళ్లతోనో.. ఇంకా తడి ఆరని కళ్లతోనో అమ్మ నాకు కనిపించేది. ఒక అసంతృప్త భారాన్ని మోస్తున్న దైన్యస్థితి అమ్మ ముఖంలో చీకటి నింపేది. మా అమ్మ తలరాతనే ఆ భగవంతుడు నాకు రాశాడేమో.. నీకు తొమ్మిదేళ్ల వయసప్పుడే మీ నాన్న దూరమై.. నేను కూడా ఒంటరితనాన్ని అనుభవించాను. అనుభవిస్తూనే ఉన్నాను. ఇప్పుడు..నీకు తెలియని ఒక కొత్త విషయాన్ని నీకు చెప్పాలనుకుంటున్నాను.



'సుఖం లేకపోయినా మనిషి తోడుగా ఉంటే అది ఒక ధైర్యం కదా' అని. నా 15వ యేటనే అదే తాగుడు కారణంగా మంచాన పడి మా నాన్న చని పోయాడు. అప్పుడు కొన్నాళ్ల తర్వాత మా అమ్మను చూశాక అర్థమైందినాకు.. ఆ తోడును బతికించు కోవడం కోసం అమ్మ ఎందుకంత తాపత్రయపడిందో అని! ఏ మధ్య రాత్రో నాకు మెలకువ వచ్చి చూసి నప్పుడు ఏడ్చి ఎండిన కళ్లతోనో. ఇంకా తడి ఆరని కళ్లతోనో అమ్మ నాకు కనిపించేది.

మా నాన్నే కాదు.. మీ నాన్న చనిపోవడానికి కారణం కూడా.. మద్యపాన వ్యసనమే. మీ నాన్న తాగి బండి నడపడంవల్లనే ఆరోజు యాక్సిడెంట్ జరిగింది. మా నాన్న వల్ల మా అమ్మ ఎంత నరకం అనుభవించిందో ప్రత్యక్షంగా చూసిన నేను దురలవాట్లు ఉన్న వ్యక్తిని చేసుకోకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాను.

నేను డిగ్రీ చదువుతున్నపుడు..మా పక్కింటికి చుట్టపు చూపుగా శేఖర్ అనే కుర్రాడు వచ్చాడు. అతనికి సరైన ఉద్యోగం లేకపోయినా ఎలాంటి దురలవాట్లు లేవని తెలుసుకొని.. అతని ప్రేమను అంగీకరించాను. అతను ఉద్యోగ ప్రయత్నంలో ఉండగానే నాకు మరో సంబంధం వచ్చింది. ఉద్యోగస్తునికి ఇస్తే నా బిడ్డ సుఖంగా బ్రతుకుతుందని మా అమ్మ ఆలోచించింది. పెద్దలతో వాదించి గెలిచేందుకు నాకు తగిన కారణాలు కనపడలేదు. ఫలితంగా.. మీ నాన్నతో నా పెళ్లి జరిగింది. నేను కూడా సంతోషంగానే భర్తతో కొత్త కాపురాన్ని మొదలుపెట్టాను. కానీ మీ నాన్నకు అప్పటికే తాగే అలవాటు ఉండేదట. తరచుగా తాగి ఇంటికి వచ్చేవాడు. ఆ తర్వాత క్రమంగా అది వ్యసనంగా మారింది. ఒక్కోసారి మరీ ఎక్కువ తాగేసి ఒళ్లు తెలియకుండా ప్రవర్తించేవాడు. మామూలుగా ఉన్నప్పుడు మనిద్దరినీ ఎంతో ప్రేమగా చూసుకునేవాడు. అన్ని విషయాల్లోనూ.. అందరి తోనూ చాలా మర్యాదగా ఉండేవాడు. కానీ తాగుడు అనే బలహీనత తనను మరణం దగ్గరకి ఈడ్చుకు పోయింది. నన్ను ఒంటరిని చేసి.. నీకు తండ్రి లేని లోటును మిగిల్చింది. మాట పంచుకునే తోడు లేనప్పుడు ఆ జీవితం ఎంత అసంపూర్ణమో అర్థమై ఏమీ చేయలేని నిస్సహాయ బతుకును కన్నీళ్లతోనే వెళ్లబుచ్చాను

శ్వేతన్.. ఇప్పుడు నీకు ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.. మొన్న మీరు వచ్చినప్పుడు నీ భార్య ముఖంలో ఒక అసంతృప్తినీ అశాంతినీ నేను గమనించాను. మీరు వెళ్లడానికి ముందు రోజు సాయంత్రం నేను దీప్తి తల దువ్వుతూ నెమ్మదిగా ఆమె అంతరంగాన్ని కదిలించాను. ఆమె ఆవేదనతో తన మనసు విప్పింది.

నువ్వు కూడా తరచుగా తాగుతూ ఆఫీస్ నుంచి ఆలస్యంగా ఇంటికి వస్తున్నావని, స్నేహితులతో పార్టీలని ఫంక్షన్లనీ తిరుగుతూ బాబుని తనని సరిగా పట్టించుకోవడం లేదనీ. ఏ అర్ధరాత్రో ఇంటికి వచ్చి ఓసారి తనమీద చెయ్యి కూడా చేసుకున్నావని చెప్పింది. ఆమె చెప్పినవన్నీ నిజాలే అని నాకర్థమయింది.

మా నాన్న తాగుడుకు బానిసై మా అమ్మను ఒంటరిని చేశాడు. అదే నరకాన్ని నేను కూడా అనుభవించాను. నాలాంటి మరో స్త్రీ అదే శిక్ష అనుభవించకూడదని నిన్ను చాలా జాగ్రత్తగా క్రమశిక్షణతో పెంచాను. అయినా నా పెంపకంలో లోపమో, చుట్టూ ఉండే పరిస్థితుల ప్రభావమో కానీ.. నువ్వు కూడా ఆ వ్యసనానికి లోనయ్యావని తెలిసినప్పటినుంచీ గుండెల్లో ఎవరో మంట పెట్టినట్టే ఉందిరా!

నిన్ను ఇష్టపడి వచ్చిన కోడలికి ..నా తల రాతనే రాయకురా! క్షణికమైన మత్తు కోసం బంగారం లాంటి జీవితాన్ని ఎందుకు పాడుచేసుకుంటావు నాన్నా? నిన్ను చదివించడానికి నేను ఎంత కష్ట పడ్డానో నాకు తెలుసు. అయినా నేను బాధపడలేదు. కుంగిపోలేదు. ఆ బాధ నుంచే సానబెట్టిన వజ్రంలా రాటుదేలి పైకిలేచాను. నిన్ను ప్రయోజకుడిని చేసి ముచ్చటైన మీ సంసారాన్ని చూసి మురిసిపోవాలనుకున్నాను. కుటుంబంలో.. ఉద్యోగపరంగా ఎన్నో సమస్యలు రావచ్చు. ఒత్తిళ్లు ఉండవచ్చు. కానీ దానికి తాగుడు పరిష్కారం కాదు. దయచేసి ఆ తాగుడు మానుకోరా! నీ కోసం, నీ ప్రేమ కోరి వచ్చిన నీ భార్యను దగ్గరకు తీసుకో. ఆమె కోసం, నీ బాబు కోసం సమయాన్ని కేటాయించు. పక్కన మనిషి ఉండి కూడా ఒంటరితనంలో బ్రతకాల్సిన రావడం ఇంకా పెద్ద నరకం. అలాంటి పరిస్థితి నీ భార్యకు తీసుకురావద్దు. నా ఆరోగ్యం బాగుండడం లేదు. ఏ క్షణంలో ఏమవుతుందో తెలియదు. నేను పోయేలోపు మారిన నీ వ్యక్తిత్వాన్ని.. మీ అన్యోన్య దాంపత్యాన్ని చూసి తృప్తిగా పోవాలని ఉందిరా!

ఉన్నది ఒక్కటే జీవితం. దాన్ని వ్యసనాలకు లోను చేసి నిన్ను నమ్మి వచ్చిన భార్యను మా అమ్మ లాగా.. నాలాగా ఒంటరిని చేయకు. నిన్ను అనకూడని మాటలు ఏమైనా అని ఉంటే.. ఈ ముసలి తల్లిని పెద్ద మనసుతో క్షమించు నాన్నా!

నా మాట వింటావు కదూ..

ప్రేమతో.. అమ్మ

శారద

* * *

ఆ ఉత్తరం పోస్ట్ చేసిన వారం రోజుల తర్వాత.. కొడుకు దగ్గర నుంచి ఫోన్ వచ్చింది శారదమ్మకు. కొడుకు గొంతు వింటూనే కుశల ప్రశ్నలు వేయ సాగింది. కానీ.. అతను మాట్లాడలేదు. దుఃఖాన్ని దిగమింగుకుంటూ..” నన్ను.. క్షమించమ్మా !” అని మాత్రం అనగలిగాడు.

అంతే.. ఆ తల్లి గాజుకళ్లు ఆనందంతో చెమ్మగిల్లాయి! ★

బి.ఎస్.శర్మ

# ఒక గొప్ప స్వయంసేవక్ ప్రయాణం

త్వరలో నూరేళ్ల సందర్భాన్ని చూడబోతున్న మహోన్నత సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. జాతీయతా స్ఫూర్తితో, హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంతో, హిందూ ఐక్యత కోసం ఆవిర్భవించిన ఆ సంస్థ అసంఖ్యాకమైన దేశభక్తుల చెమటతో, రక్తంతోనే కాదు, ఎందరో తమ జీవితాలను అంకితం చేయడం వల్లనే ఈ అనన్య సామాన్యమైన ప్రయాణం సాగిస్తున్నది. వారందరి త్యాగఫలమే నేటి సంఘ స్వరూపం. అలాంటి త్యాగధనులలో ఒకరు సోమేపల్లి సోమయ్య. ఆయన జీవిత విశేషాల ఆవిష్కరణ– 'స్ఫూర్తిప్రదాత శ్రీ సోమయ్య' గ్రంథం. 200 పేజీల ప్రేరణాత్మక సంఘటనల సమాహారం. స్వర్గీయ పులుసు గోపిరెడ్డి ప్రారంభించిన ఈ పుస్తకం పనిని కె. శ్యాంప్రసాద్ పూర్తి చేశారు.

ఈ పుస్తకాన్ని ప్రధానంగా ఐదు భాగాలుగా విభజించవచ్చు.

మొదటి ఐదారు పేజీలలో సంఘాన్ని మన తెలుగు ప్రాంతానికి పరిచయం చేసిన 'ఆది ప్రచారకుల' విశేషాలూ, సంఘ విస్తరణ ప్రారంభదినాల్లో వారు ఎదుర్కొన్న సవాళ్లు, గాంధీ హత్యానంతర విపత్కర పరిస్థితులూ, వీటిని తట్టుకుని ఆర్ఎస్ఎస్ నిలబడిన తీరు పరిచయమవుతాయి. తొలిదశలో సంఘ వ్యాప్తికి నడుం గట్టిన ఆ మహానుభావుల పేర్లు వింటేనే పాఠకులు పులకించిపోతారు. కాలి నడకన, సైకిళ్లపై ఊరూరా తిరుగుతూ శాఖల స్థాపనకు వారు పడ్డ శ్రమను మన కళ్లముందు సాక్షాత్కరింపజేసారు సంకలనకర్తలు!

రెండవ భాగంలో సోమయ్య జీవనయానం ఎలాంటిదో చెప్పారు. ఆయన 1942 సంవత్సరంలో తెనాలిలో బాల స్వయంసేవక్‌గా సంఘానికి వచ్చారు. 1943లో గుంటూరు శివార్లలో జరిగిన బృహత్ హేమంత శిబిరంలో పాల్గొన్నారు. 1944లో బెల్గాం ఓటీసీలో పాల్గొన్న విషయం కూడా ఈ భాగంతో తెలుస్తుంది. 1948లో పూర్తి సమయం సంఘం కోసం అంకితం చేసే ప్రచారక్ బాధ్యతలు స్వీకరించారు.

ఆయన 1959 నుంచి 1989 వరకూ ప్రాంత ప్రచారక్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆపై ఐదు దక్షిణ రాష్ట్రాల 'సేవాభారతి' పనిని పర్యవేక్షించారు. ఆ సమయంలోనే ఒక ప్రమాదంలో సోమయ్య స్వర్గస్థులయ్యారు.

ఒక ప్రచారక్ జీవిత చరిత్ర అంటే సంఘ చరిత్రే. గడచిన నాలుగు దశాబ్దాల సంఘ చరిత్ర అంటే అది భారతదేశ సామాజిక, రాజకీయ, సాంస్కృతి చరిత్రే అవుతుంది. ఆర్ఎస్ఎస్ తెచ్చిన చింతనా ధోరణితో కోల్పోయినదేమిటో భారతజాతి తెలుసుకుంటున్న క్రమంలో జరిగిన అనేక పరిణామాలకు సోమయ్య ప్రత్యక్ష సాక్షి. వాటిలో ఆయన అంతర్భాగం కూడా. గురూజీ నిష్క్రమణ, 1975-77 నాటి అత్యవసర పరిస్థితి, ఏకాత్మతా యజ్ఞ రథయాత్ర, రామ జన్మభూమి ఉద్యమం వంటి కీలక ఘట్టాలలో ఆయన ఒక భాగం. ఈ విశేషాలను క్లుప్తంగా పొందుపరిచినా దాదాపు అరవై పేజీలు కేటాయించడం ముదావహం. వ్యక్తిగత ప్రతిష్ట కోసం తాపత్రయ పడకుండా నిర్విరామంగా, నిశ్శబ్దంగా భారతమాతకు అర్ధ శతాబ్దం అసాధారణమైన సేవ చేసిన అత్యున్నత సంఘ కార్యకర్త సోమయ్య. వ్యక్తి నిర్మాణం, రాష్ట్ర నిర్మాణకార్యంలో మమేకమై, మూర్తీభవించి ఆదర్శంగా నిలిచారు. నేడే కాదు, నాడు కూడా కమ్యూనిస్టులు కక్ష కట్టిన సంస్థలలో ఆర్ఎస్ఎస్ ప్రధానమైనది. కమ్యూనిస్టుల దాష్టీకానికి గురైన వారిలో సోమయ్య ఒకరు. కానీ వారు చేసిన శారీరక దాడి సోమయ్య సంకల్పాన్నీ, లక్ష్యాన్నీ మరింత ధృఢతరం చేసింది. ఈ వివరాల వేదిక ఈ భాగం.




**స్ఫూర్తి ప్రదాత శ్రీ సోమయ్య**

**సంకలనం :** స్వ. పులుసు గోపిరెడ్డి, కె. శ్యాంప్రసాద్

**ప్రతులకు : సాహిత్యనికేతన్**, బర్కత్‌పురా, హైదరాబాద్. ఫోన్ : 040-27563236. **సాహిత్య నికేతన్**, విజయవాడ. సెల్: 6303541244

**పే. :** 200, **వెల:** రూ.200/-

సోమయ్య కన్నుమూసిన తరువాత ఆయనకు సంతాపం ప్రకటిస్తూ విఖ్యాతుల వ్యాఖ్యలు ఎలా ఉండి ఉంటాయి? మూడవ భాగం వీటి గురించి తెలియచేస్తున్నది. సోమయ్య తుదిశ్వాస విడిచిన తర్వాత జరిగిన శ్రద్ధాంజలి సభలో శేషాద్రి, చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి, హల్దేకర్ జీ, అశోక్ సింఘాల్ వంటివారి నివాళులు అందించారు. ఏమి చేస్తే సోమయ్యకు నిజమైన నివాళి కాగలదు? అదే ఇందులో చర్చించారు.

డిగ్రీలు లేకపోయినా వన్నెకొచ్చిన సుగుణాలు, ఆదర్శాలు సోమయ్య సొంతమని వారు వర్ణించడం ఎంతో సబబుగా ఉంది. ఈనాడు మనం చూస్తోన్న 'పాంచజన్యం' పుస్తకం ఆలోచనలు సోమయ్యకు తాత్విక పునాదులు ఇచ్చాయి.

నాల్గవభాగంలో సేవా కార్యక్రమాల మీద, స్వయంసేవకుల మీద సోమయ్య వేసిన ముద్ర గురించి వివరించారు. వారితో కలసి సన్నిహితంగా పనిచేసిన దాదాపు నలభై మంది జ్యేష్ఠ కార్యకర్తల అనుభవాలను ఇందులో పొందుపరిచారు. సోమయ్య ఆత్మీయత, నిరాడంబర వ్యక్తిత్వం, మనోనిబ్బరం, వ్యూహ రచనా నైపుణ్యం, సూక్ష్మదృష్టి, ఒడుదుడుకుల్లో చలించని తత్త్వం, స్థితప్రజ్ఞత, నిశ్చల సముద్రం వంటి గాంభీర్యం, సంఘటనా కౌశలం, కార్యకర్తలకు పని నేర్పించడంలో వారి ప్రత్యేకత, ప్రతి స్వయంసేవకును పేరు పెట్టి పిలిచే వారి పద్ధతి ఈ భాగం ద్వారా అవగతమవుతాయి.

10 పేజీల చివరిభాగంలో 20 వరకు అపురూప చిత్రాలకు చోటిచ్చి ఎన్నో చరిత్రాత్మక ఘటనలను గుర్తు చేశారు.

అధిక విస్తృతిని నివారిస్తూ, పెద్దల సందేశాలలో అవసరమైన ఘట్టాలను క్లుప్తంగా ఇస్తూ, ముఖ్యమైన విశేషాలను అన్నింటినీ స్పృశిస్తూ, పునరుక్తులను సాధ్యమైనంత వరకు పరిహరిస్తూ, ఆసక్తికరంగా చదివించే రీతిలో ఈ సంకలనాన్ని రూపొందించారు. దీనితో పాతతరం వారు జ్ఞాపకాలు నెమరు వేసుకొంటారు. కొత్తతరానికి అలనాటి పరిస్థితులపై అవగాహన కలిగిస్తుంది. కార్యకర్తల నిర్మాణంలో వహించవలసిన మెలకువలను నేర్పిస్తుంది. సంస్థను నడపటంలో పాఠాలను నేర్పిస్తుంది. ఈ పుస్తకం వెలువరించిన 'నవయుగ భారతి' వారు అభినందనీయులు! ఇది నవతరానికి సంఘ స్ఫూర్తిని పంచే శక్తిమంతమైన ఆయుధం. ఒక సిద్ధాంతం కోసం జీవితాన్ని అర్పించడం అసాధారణమైన విషయం. ఇది కొందరే చేస్తారు. అందుకు సిద్ధాంతం గొప్పదై ఉండాలి. సార్వకాలికమైనదై ఉండాలి. దానిని గాఢంగా నమ్మి జీవితాన్ని అర్పించిన వారి నైతిక బలాన్ని చెక్కుచెదరనీయకుండా ఉంచే లక్షణం ఆ సిద్ధాంతంలో ఉండాలి. అలా జీవితాన్ని ఇచ్చిన వారి ద్వారా సమాజంలో వచ్చిన గుణాత్మకమైన మార్పు, కలిగిన మేలు శాశ్వతంగా, నిర్మాణాత్మకంగా ఉండాలి. మనసా వాచా నమ్మిన సిద్ధాంతం సామాన్యుడిని అసామాన్యుడిగా ఎలా మలచగలగుతుంది? ఈ అన్ని అంశాల మధ్య ఉండే అంతస్సూత్రాన్ని తెలియచేసేదే ఈ పుస్తకం. ★

దోర్బల పూర్ణిమాస్వాతి

# అణగదొక్కింది బలిని కాదు,



(గత సంచిక తరువాయి)

వామనావతారంలో విష్ణువు బలిచక్రవర్తిని మూడడుగుల నేల దానమడిగాడు. వచ్చిన వాడు విష్ణువని, ఇవ్వడం వల్ల తనకు నాశనం తప్పదని తెలిసీ బలి దానం ఇచ్చాడు. విష్ణువు తీసుకున్నాడు. అలా అడగడం, ఇవ్వడం రెండూ అద్భుత సన్నివేశాలు.

యాచించే వాడు ఎంత గొప్పవాడయినా చేయి చాస్తాడు. ఎదుటి వాని ఆధిక్యతను అంగీకరిస్తాడు. వాని చేయి కింద ఉంటుంది. ఇచ్చేవాడూ చేయి చాస్తాడు. తీసుకునే వాని గొప్పదనాన్ని గుర్తిస్తాడు. కానీ, వాని చేయి పైన ఉంటుంది.

ఈ ప్రక్రియలో ఇచ్చేవాడు 'నేను ఇస్తున్నాను' అనే అహంభావాన్ని తెలిసిగానీ, తెలియకగానీ ప్రదర్శిస్తాడు. ఆ అహంకారం తామస, రాజస, సాత్వి కాహంకారాలుగా ప్రదర్శితమౌతుంది. తీసుకునే వానిపై ఆధిక్యతాభావన చూపితే అది తామసాహం కారమవుతుంది. ఉన్నది పంచుకుంటున్నాననే భావనతో ఇస్తే అది రాజసాహంకారమవుతుంది. ఇవ్వడం వల్ల నా సంపద చరితార్థమవుతుందనే భావనతో ఇవ్వడం సాత్వికాహంకారమవుతుంది.

ఏ భావనా లేకుండా ఇవ్వడం దివ్యత్వం అవుతుంది.

వామనుడు బలి వద్దకు వస్తూనే 'స్వస్తి జగత్రయీ భువన శాసనకర్తకు' అనడంలో 'ముల్లోకాలనూ శాసించగలిగిన బలికి శుభము' అంటూ ఆశీస్సు లున్నా 'ఇక నీ శాసనానికి, నీకు కూడా స్వస్తి!' అనే భావన వ్యక్తమవుతుంది.

బలి చేయి చాచి 'ఆదిన్ శ్రీసతి కొప్పుపై' అంటూ తీసుకునే వాని అర్హతను చెప్పి.. 'తిరుగన్ నేరదు నాదు జిహ్వ' అనడం ద్వారా ఇచ్చేవాని నిబద్ధత చెప్పారు.

ఇక్కడ ఆడిన మాట ప్రకారం దానాన్ని ఇచ్చిన బలిని విష్ణువు శిక్షించడం కనిపిస్తుంది. బలి చక్రవర్తిలో సాత్వికాహంకారం ఉంది. 'నా జన్మ సఫలమయింది, నేను ధన్యుడ నయ్యాను, ఇక నాకు కల్యాణమే!' అని చెప్పడం ద్వారా తన లక్ష్యాన్ని గుర్తించిన విధానం, ఈ భౌతిక విభవం చాలనే భావన వ్యక్తమైనా, ఆయనలో 'నా' అనే అహంభావం కనిపిస్తుంది.

ఏదైనా ఎంతైనా ఇవ్వగలిగిన నన్ను 'ఈ అల్పంబు (కొద్దిగా) అడుగుతావా' అనడంలో సాత్వికాహంకారం వెలుగు చూస్తుంది. ఆ అహంకారాన్ని తొలగిస్తే కాని బలికి ముక్తిని ఇవ్వలేదు భగవంతుడు. అందుకే బలి తలపై మూడవ పాదం పెట్టి ఆ అహంభావాన్ని తొలగించి ఐహిక బంధనాల నుండి విముక్తుడిని చేసాడు. ఇదే సందర్భంలో అందరికీ సామాన్యంగా ఒక సందేహం వస్తుంది. అదేమంటే మహావిష్ణువు ఒక అడుగుతో భూమిని, రెండవ అడుగుతో ఆకాశాన్ని కొలిచాడు కదా! మొదటి అడుగు కిందే బలి పడిపోలేదా? ఆయన ఉండడానికి స్థలం ఎక్కడిది? మూడో అడుగు అడగడానికి గానీ, తన నెత్తిపై పెట్టమనడానికి గానీ చోటు మిగిలి ఉందా?

జ: భూమిని కొలవడం అంటే మన కాలితో తొక్కడంకాదు. భూమి అంతా ఆయన పాదానికి సరిపోయిందని తెలియజేస్తూ, తాకకుండానే కొలవ వచ్చు. అలాగే దివినంతా. 'మూడడుగుల మేరయే కదా' అని అహంకరించిన బలికి బుద్ధిచెబుతూ 'నీకు ఉన్న లోకాలన్నీ రెండడుగులతోనే సరిపోయాయి. ఇంక మూడో అడుగు మాటేమిటి?' అని ప్రశ్నించాడు త్రివిక్రముడు (వామనుడు).

అప్పుడు తన తలపై పాదం పెట్టమన్నాడు బలి. దీని అర్థం తనవి అయిన లోకాలనిచ్చాడు. ఇంక




❄ 'మొక్క'బడి ❄

# అమృతం వంటి ఔషధాల



**జి**ల్లేడు చెట్టు తెలియని వారు కానీ, జిల్లేడు చెట్టును చూడని వారు కానీ ఉండరంటే అతిశయోక్తి కాదు. కారణం వినాయక చవితినాడు చేసే పూజలో జిల్లేడు ఆకులను కూడా ఉపయోగిస్తారు. ఇంకా రథసప్తమినాడు జిల్లేడాకులు తలమీద పెట్టుకుని స్నానం చేస్తారు. ముక్కంటికి కూడా జిల్లేడు పూలంటే చాలా ఇష్టం. లోకాలనంతటినీ భస్మీపటలం చేయగలంతటి గరళాన్ని కంఠాన ధరించినవాడికి జిల్లేడులోని గరళం ఏమి చేస్తుంది?

ఎక్కడ జనసంచారం తక్కువగా ఉంటుందో అక్కడ జిల్లేడు చెట్లు మొలుస్తాయి. బడి ప్రాంగణంలో, కాలి నడకన వెళ్లే దారికి అటూ, ఇటూ, రైల్వేపట్టాలకు పక్క నుండే స్థలాలలో ఇది విరివిగా కనిపిస్తుంది. మనలో చాలామంది ఇది పిచ్చి చెట్టుగా అను కొంటుంటాం. ఇది ఎంత ఉపయోగపడే చెట్టో తెలిస్తే ప్రతి ఒక్కరూ దీన్ని ఇంట్లో తులసిచెట్టుతో సమాన గౌరవం ఇచ్చి పెంచుకుంటారు. దీనివల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం!

# అహాన్ని మాత్రమే!

ఏమీ మిగలలేదు. మిగిలినది తానే. తనను తానే మూడో అడుగుకి సమర్పించుకున్నాడు అంతే. రెండడుగులతో 'నావి' అనే మమకారాన్ని, ఒక్క అడుగుతో 'నేను' అనే అహంకారాన్ని విష్ణువునకు సమర్పించడమే ఈ కథలోని ఆంతర్యం.

ఇక్కడో విషయాన్ని గమనించాలి – బలి తన తలపై పాదం పెట్టమనడంతో విష్ణువు నెత్తిమీద పాదం పెట్టి తొక్కలేదు. ఇంక బలికి స్వతంత్రత లేదనీ, విష్ణు ఆజ్ఞకు బద్ధుడని.. ఆ సమర్పణలోని భావం.

కొందరు నాస్తికులు, హేతువాదుల వాదన ఏమంటే, దానశీలి అయిన బలిచక్రవర్తిని విష్ణువు తన పాదంతో అణచి వేయడం అన్యాయమని. నిజానికి ఆయన అణచివేసింది బలిని కాదు, అతనిలోని అహాన్ని మాత్రమే. పాతాళ లోకంలో బలిచక్రవర్తి ఇప్పటికీ సుఖంగా ఉన్నాడు. విష్ణుమూర్తి ఆయన రాజ్యానికి కాపలా కాస్తూనే ఉన్నాడు తన మరో అంశతో. అది బలికి విష్ణువు ఇచ్చిన వరం. కేరళవాసులు బలిచక్రవర్తి ప్రతి సంవత్సరం భూమిపైకి వస్తాడని విశ్వసిస్తూ అందుకు ప్రతీకగానే ఓనం పండుగ జరుపుకుంటున్నారు. మిగిలిన వారు ధన త్రయోదశిని జరుపుకుంటారు. అది కూడా బలిచక్రవర్తి ఆగమానికి ప్రతీకగానే అని కొందరు పెద్దలు చెబుతారు. ఏదిఏమైనా, బలి చక్రవర్తి కథ ఒకటే. అందులో నుంచి మనం తీసుకోవలసిన నీతులెన్నో ఉన్నాయి. కాదంటారా? ★

# రేడు జిల్లేడు

పాము కరిస్తే విషప్రభావం తగ్గించడానికి దీని ఆకులు నమిలిస్తారు. దీని వేరు నుంచి తీసిన రసాన్ని పాము కాటేసిన చోట వేస్తారు.

దీని ఆకుల నుంచి తీసిన రసాన్ని తేనెలో కలిపి తాగితే జ్వరం తగ్గిపోతుంది.

దీని రసం తాగితే కడుపులో ఉండే నులి పురుగులు చనిపోతాయి.

ప్రేవులలో ఉండే పుండ్లు తగ్గడానికి దీని ఆకులను ఎండబెట్టి పొడిచేసి పాలలో కలిపి తాగిస్తారు.

దీని రసం విరేచనం అవడానికి మలబద్ధకం పోవ డానికి వాడుతుంటారు.

కీళ్లనొప్పులు పోవడానికి వీటి ఆకుల నుండి వచ్చే పాలను పూస్తారు.

నరాల బలహీనతకు, అస్థమాకి, రక్తప్రసరణకి, చర్మ వ్యాధులకు కూడా ఇది ఉపయోగపడుతుంది.

ఇప్పుడు ఒప్పుకుంటారా ఈ మొక్క మానవాళికి ఉప యోగపడే అత్యంత అద్భుతమైన మొక్క అని. జిల్లేడులోనే మరో రకం ఉంది. దాని గురించి వచ్చేవారం. ★

❄ 'తాత్త్వి'కథ ❄

# సూకర జీవితమే సుఖంగా ఉంది నాయనా...

ఆయన ఓ సాధువు. నగరం వెలుపల ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకుని అక్కడ నివసిస్తున్నాడు. ఆయనకు చాలామంది శిష్యులు ఉన్నారు. ఆశ్రమం దగ్గర ఓ వరాహం తన పిల్లలతో ఉంటోంది. అయితే సాధువు శిష్యులు ఆ పంది సమూహాన్ని తరిమికొట్టే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. దాంతో సాధువు "సరేగానీ, వాటి మానాన వాటిని ఉండనివ్వండి. పర్వాలేదు, అవి కూడా భగవంతుడి సృష్టిలో ఒకటి" అన్నారు సన్యాసి. కాలం సాగుతోంది.

ప్రతిరోజు ఆ సాధువు తన శిష్యులతో కలిసి నదిలో స్నానానికి వెళ్లేవారు. అప్పుడు ఆయన వరాహ కుటుంబాన్ని చూసేవారు. కానీ శిష్యులకేమో అవి నచ్చక ముఖం చిట్లించేవారు.

అప్పుడప్పుడు ఆ సాధువు వాటికి ఆహారం పెట్టమని చెప్పేవారు. శిష్యులేమో అయిష్టంగా ఆ పని చేసేవారు. సాధువు ముసలివారయ్యారు. ఒకరోజు ఆయన అనారోగ్యం పాలయ్యారు. తన జ్ఞాన నేత్రంతో ఆయన తనకు మరణం ఆసన్నమైందని, తదుపరి జన్మలో ఆశ్రమం సమీపంలోని పందుల గుంపులో పుడతానని గ్రహించారు.

అంపశయ్యపై ఉన్న ఆ సాధువు ఓరోజు ప్రధాన శిష్యుడిని పిలిచి "ఇదిగో నీకొకటి చెప్తున్నాను. శ్రద్ధగా విను. ఇది భగవంతుడి రహస్యం. నేను ఈ రాత్రికి చనిపోతున్నాను. నేను మన ఆశ్రమానికి సమీపంలో ఉంటున్న వరాహ గుంపులోని ఓ ఆడపంది గర్భంలోకి ప్రవేశిస్తాను. నేను పంది పిల్లగా పుడతాను. నువ్వు ఈ వాస్తవాన్ని గ్రహించి మిగిలినవారికి చెప్పు. ఇవాళ్టి నుంచి నూట ఇరవై రోజుల్లో పుట్టబోయే పంది పిల్లను నేనేనని గుర్తుంచుకుని మూడో రోజున హతమార్చు. నేను రెండు రోజులు పంది జీవితాన్ని గడుపుతాను" అన్నారు.

ప్రధాన శిష్యుడితో చెప్పినట్టే సాధువు ఆరోజు రాత్రి మరణించి ఓ పంది గర్భంలోకి ప్రవేశించారు. ప్రధాన శిష్యుడు అప్పటి నుంచి రోజులు లెక్కపెట్టుకుంటూ వస్తున్నాడు. గురువుగారు చెప్పినట్టే నూట ఇరవయ్యో రోజు ఆడపంది ఈనింది. గురువుగారు చెప్పినట్టు దాన్ని మూడో రోజున హతమార్చడానికి శిష్యుడు ఓ కర్ర తీసుకున్నాడు. అయితే సాధువు జాలిగా చూడటంతో శిష్యుడు పంది రూపంలో ఉన్న తన గురువుగారిని వారం రోజులపాటు ఉండనిచ్చాడు. మరో వారం తర్వాత శిష్యుడు మళ్లీ కర్రెత్తాడు. అప్పుడూ జాలిగా చూసారు. ఆ తర్వాత ఒకరోజు ఆ పంది పిల్లను చంపడానికి శిష్యుడు కత్తి తీసినప్పుడు పంది పిల్ల రూపంలో ఉన్న గురువు యోగశక్తితో "నేను గత జన్మలో నీతో పంది గురించి చెప్పినదంతా తప్పు. ఈ జీవితం ఎంతో సుఖంగా ఉంది. నువ్విది తెలుసుకో. కనుక నన్ను హతమార్చకు. నువ్వు నా మాటను తప్పినవాడివి కాబోవు. నేను పంది జీవితాన్ని పూర్తిగా గడపాలను కుంటున్నాను. నన్ను విడిచి పెట్టేసేయ్" అన్నారు.

ఆయన చెప్పిన మాటలన్నీ విన్న శిష్యుడు "గురువుగారూ, మీరు తక్షణమే మరణిస్తేనే భగవంతుని కృపతో మోక్షం పొందగలరు" అన్నాడు. కానీ గురువుగారు అదెవరికి కావాలి. "భగవంతుని అనుగ్రహం కన్నా ఈ పంది జీవితం ఎంతో సుఖంగా ఉంటోంది. మరొక మాటలో చెప్పాలంటే ఇదొక స్వర్గమనుకో! ఇకముందు కూడా నేను అన్ని జన్మలలో పందిగానే పుట్టాలని కోరుకుంటాను. నువ్వూ పందిగా పుడితేనే నీకా నిజం అర్థమవుతుంది.." అన్నారు.

సాధువు తను పందిగా పుట్టిన మూడో రోజే ఆ దేహం చాలించి ఉంటే బాగుండేది. కానీ ఇప్పుడేమో ఆ జీవితానికి బానిసయ్యారు. అన్నట్టు, ఏమిటీ కథ అనిపించొచ్చు. కానీ ఈ కథలో ఓ జీవన సత్యం దాగి ఉంది.

ఈరోజుల్లో చాలామంది దురలవాట్లకు బానిసలై అవేవో సుఖమని బతుకుతున్నారు. ఏదో చూసెయ్యాలనే తపనతో ఆశతో ఆ అలవాట్లను వదిలించుకోలేని స్థితికి చేరుకుంటున్నారు.

మద్యం, ధూమపానం, జూదం, అవినీతి, దొంగతనంవంటి దుర్గుణాలకు లోనై గతి తప్పుతున్నారు. రెండు రోజులేగా అనుకున్న ఆ సాధువు తీరా ఆ బతుకే బాగుందనుకున్నారు. ఏదో సరదా కోసం మద్యం సేవించినా అది అలవాటైపోయి క్రమక్రమంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందన్న విషయం మరచిపోకూడదు. ★

కథ

**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథలపోటీకి ఎంపికైన రచన**

తిరుపతయ్య నేరేడు చెట్టు కింద సగంకట్టి వదిలేసిన ఓ పునాదిపై కూర్చుని, ఆ చెట్టు పక్కగా ఉన్న చిన్న మేడింటి పైన ఓ కన్నేసి ఉంచాడు. ఇప్పటికి రెండు రోజులుగా ఆ ఇంటి చుట్టూనే తిరుగుతున్నాడు అతడు. ఆ ఇంటి పెద్దమనిషి రంగారావుతో పనిబడింది అతడికి. రంగారావేమో దొరక్కుండా ఉన్నాడు. నిన్నా మొన్నా చూసి చూసి వెళ్లిపోయాడుగానీ ఈ రోజు ఎంత రాత్రయినా అతనికోసం వేచి చూడాలని నిశ్చయించుకుని మరీ వచ్చి కూర్చున్నాడు. గంట క్రితమెళ్లి ఆ ఇంట్లోవాళ్లని అడిగితే మనిషి ఎక్కడకుపోయాడో, ఎప్పుడొస్తాడో తెలియదని చెప్పారు. పొద్దు నెత్తి కెక్కుతోంది. చెట్టు పక్కగా ఉన్న చిన్న సిమెంటు రోడ్డు మీదుగా అవతల వీధికి పోయేవాళ్లు పోతున్నారు; ఇవతలి వీధికి వచ్చేవాళ్లు వస్తున్నారు కానీ రంగారావు మాత్రం ఇంటికి రావడం కనబడ్డంలేదు.

ఇంతలో అటుగా పోతూ తోటి పనోడు నాగరాజు ‘వోరేత్రా తిరుపతీ! ఇక్కడ కాసినావు.’’ అని పలకరించాడు.

“ఏం నేదురా. రంగరావు కూలి డబ్బులు ఇయ్యాల.. వచ్చినాను” అని చెప్పాడు తిరుపతయ్య.

“ఏది, సింహాచలంకాడ కట్టిన అగ్గిపెట్టినాటి ఆ సిన్న డాబా ఇల్లు డబ్బులేనా?”

“అవును.. ఆట్లీ డబ్బులేపర..”

“అదేటిది.. నీతోటోళ్లకి వాప్పుడో ఇచ్చీసినాడు గదా..”

“ఇచ్చీసినాడు.. అందరూ తీసీసుకున్నారు గానీ నాను తీసుకోనేదుమరి..”

“అదేవలగ..”

“అడుగుతావా.. పని ఇప్పించినందుకు రోజు కూలిలో ఆ బావు కమిసను కింద రోజుకి యాభై లెక్కన జమకట్టీసుకుంతాడట..”

“రంగారావు మా గొప్ప మనిసిలే.. ఏటి ఆ సిన్న ఇంటికాడ కూడా లేబరి కూలిలో కమీసను తీసీసుకోవాల.. మా భళేగుందిలే యవ్వారం! ఈ రోజున లేబరి కాంట్రాట్టర్ల పని బాగున్నాదనుకో.. లేబర్ని బుక్ సేసుకోవడం, ఆళ్ల రోజు కూలీ నుండి ప్రతి రోజూ కమిసను గుంజుకోవడం.. కట్టపడి పన్జేయకుండా తేరగా డబ్బులొత్తన్నాయి. ఇదే బోగుందని, నిన్నమొన్నటిదాకా మామూలుగా కూలీల్ని తమ యెనకాల తీసుకుపోయిన మేస్త్రీలు కూడా ఈయాళ ఆళ్లకి పని ఇప్పిత్తాం.. రోజు కూలీలో ఇంత కమిసను ఇయ్యాలని సెప్పి తీసుకుపోతున్నారు.. ఇదో పద్ధతికింద సేసినారు. ఈ రంగారావు మట్టుకు మనతోటి కూలీకి తిరిగినోడు గాదా.. అలాగ కూలీగా సేసీ సేసీ తాపీ మేస్త్రీ అయిపోనాడు.. ఇయ్యాల లేబరి సప్లయి చేసీ మేస్త్రీ కూడా అయిపోనాడు.. పన్లోకొచ్చాక నానూ పనిజేస్తన్నానని ఏదో తాపీ అటూ ఇటూ ఓ గంట పావుతాడు.. ఆయెనకాల పనంతా కూలోలమీదే వొగ్గేసి పోతాడు. అయినా వుప్పుడు ఆ బావు పనిజెయ్యాల్సిన పనేముందిలే.. కూలీల కట్టంనుంచి అప్పనంగా కమిసను కింద వేలకువేలు సొమ్ముొచ్చి పడతంటే..”

“ఆс.. యేటి మరీ ఇంతన్నాయవా అనడిగినాను.. రోజు కూలీలో పాతిక కోసుకుని నాకు రావలసిన కూలీ ఇయ్యమన్నాను.. రేపంతాడు మాపంతాడు.. మనిసి దొరక్కుంటన్నాడు.. అందుకే ఇంటికాడ కాసినాను..”

“సర్నే.. ఏదో రాజీకొచ్చియ్యి.. లేబరి మేస్త్రీలతో ఎట్టుకుంటే మనకి రోజులెల్లవు.. ఎందుకొచ్చినాది..” అని చెప్పిపోయాడు నాగరాజు.

భోజనం వేళ కావొస్తోంది. ఎండకి ఎవరిళ్లల్లో వాళ్లున్నారు. ఊరి చివర కావడంతో వీధంతా నిర్మానుష్యంగా ఉంది. ఆ వేళలో అవతలి వీధినుండి ఓ కుక్కల గుంపొకటి సిమెంటు రోడ్డుమీదుగా ఇవతలి వీధికి వచ్చింది. ఆ కుక్కల్ని చూసి ఇవతలి వీధికి చెందిన నల్లకుక్క మొరగడం మొదలెట్టింది. అంతలో తెల్లమచ్చల కుక్కపిల్ల దానికి తోడొచ్చి బొయ్యిమంది. దాని అరుపు పది కుక్కల పెట్టు అన్నట్లుగా ఉంది. అవతలి వీధి కుక్కలూ తమ గొంతులు పెంచాయి. వాటి అరుపులు ఇవతలి వీధిలో అక్కడక్కడా ఉన్న కుక్కల చెవుల్లో పడ్డాయి. అంతే! తమ వీధిలోకి వేరే వీధి కుక్కలేవో వచ్చిపడ్డాయని భౌ.. భౌ.. భౌమని అరుచుకుంటూ చిరుతల్లా పరుగెత్తుకుని వచ్చి అవతలి వీధి కుక్కలపై పడ్డాయి. రెండు గుంపుల మధ్య భీకరంగా కాట్లాట జరిగింది. నోరున్న కుక్కలు అరుచుకున్నాయి; కోరలున్న కుక్కలు కరుచుకున్నాయి. తిరుపతయ్య ఆ కుక్కల కాట్లాటను తిలకిస్తూ ఉండిపోయాడు. మొత్తానికి ఇవతలి వీధి కుక్కలు స్థానబలిమి చేత అవతలివీధి శత్రు కుక్కలపై పైచేయి సాధించి వాటి వెంటబడి తరిమేశాయి. అటుపైన తిరిగి అన్నీ మొదట గొడవపడిన చోటుకే వచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించుకున్నట్లుగా కాసేపు మొరిగి, ఒకదాన్నొకటి మూచూసుకుని వేటి దారిన అవి పోయాయి.



# ఇదీ ఇతగాని చైతన్యం!

## వెంకటమణి ఈశ్వర్

తెల్లమచ్చల కుక్కపిల్ల మాత్రం మొరగడం ఆపలేదు. తోకముడిచి బెదురు చూపులతో చాలాసేపు బొయ్యి మంటూనే ఉంది. నల్లకుక్క రంగారావు ఇంటెదురు పెద్దింటి పెరటిగోడ పక్కన ఉన్న చెత్తకుప్ప వద్దకు పోయింది. అరిచి అరిచి నోరు పీకిందేమో కాసేపటి తర్వాత తెల్లమచ్చల కుక్కపిల్ల కూడా అక్కడినుండి వెళ్లిపోయింది. అది పోవడంతో గాలివాన వెలిసినట్లు ఆ ప్రాంతంలో ప్రశాంతత అలుముకుంది. కానీ తిరుపతయ్య మనోఫలకం పైనుండి కుక్కల కాట్లాట దృశ్యం చెరిగిపోలేదు. అది అంతవరకూ స్పష్టంగా అర్థం కాకుండా ఉండిపోయిన తనలోని కొన్ని భావాలకు ఏవేవో అర్థాలు తీస్తూ ఉంది.

తిరుపతయ్య తాపీ పనివాడు కావడంచేత తను భవన నిర్మాణ కార్మిక సంఘంలో సభ్యుడిగా ఉన్నాడు. సంఘం మీటింగుల్లో తరచూ వర్గ పోరాటం గురించి ఇప్పటికి అనేకమార్లు విని ఉన్నాడు. ఐదో తరగతి వరకూ చదువుకున్నోడు కావడం మూలాన అది అద్దాగుద్దంగా తలకు కొంత పట్టింది. తీరిక వేళల్లో ఆ పోరాటం గురించి తోటి కార్మికులతో చర్చలు పెట్టేవాడు. బుద్ధి బాగున్నప్పుడు భార్యకూ ఆ సంగతులు చెప్పేవాడు. సమాజం రెండు వర్గాలుగా విభజింపబడి ఉందని, ఒకటి దోపిడీ వర్గమని, రెండోది దోపిడీకి గురయ్యే వర్గమని, భూమి – ఫ్యాక్టరీలు దోపిడీవర్గం చేతుల్లో ఉంటాయని, కార్మికుల శ్రమను, వినియోగదారులను ఆ వర్గం దోచుకుంటుందని, మన సమాజంలో పెట్టుబడిదారులు, భూస్వాములు, వడ్డీ వ్యాపారులు, దొంగ వ్యాపారులు ఆ వర్గానికి చెందుతారని చెప్పాడు. ఇక రెండో వర్గమైన దోపిడీకి గురయ్యే శ్రామికవర్గంలో శ్రామికులు దోపిడీ వర్గం చేతుల్లో ఉన్న భూమి, ఫ్యాక్టరీల్లో పని చేస్తారని, కూలికి తమ శ్రమను అమ్ముకోవడం మినహా మరే అధికారం వారికి ఉండదని, దోపిడీదారుల దోపిడీకి గురవుతూ వీరు దారిద్ర్యంతో సతమతమవుతున్నారని, అందువల్ల దోపిడీదారులపై దోపిడీకి గురయ్యేవాళ్లు పోరాటం చేసి ఆదర్శ సమాజాన్ని స్థాపించాలని చెప్పాడు. ఆ దోపిడీకి గురయ్యే వర్గంలోనే తామున్నామని, అందువల్ల నిత్యం ఆ వర్గ చైతన్యంతో మసులుకోవాలని చెప్పాడు. బుచ్చమ్మకు ఆ విషయాలేవీ అర్థమయ్యేవి కావు. ఎప్పుడు చెప్పినా "ఏవోనయ్యా.. ఆ విసయాలేవీ నాకు తెల్దు.." అనేసేది. ఎంత విన్నా, ఎంత ఆలోచించినా ఆ సిద్ధాంతం తిరుపతయ్యకూ అర్థమయ్యా కానట్టే ఉండేది.

ఇప్పుడు కాట్లాటలో కుక్కలు ప్రదర్శించిన ముతాతత్వాన్ని చూసి మర్మమేదో బోధ పడినట్లని పించింది తిరుపతయ్యకు. అవతలి వీధి కుక్కలు ఇవతలి వీధికి రాగానే ఇవతలి వీధి కుక్కలు ఏకమై తమ వర్గచైతన్యం ప్రదర్శించడంతో వర్గదృష్టి అంటే ఏమిటో స్పష్టంగా తెలిసొచ్చినట్లని పించింది అతగాడికి.

"కమూనిస్టోళ్లు సెప్పింది కరెస్టే.." అంటూ లేచాడు. ఆవులిస్తూ ఒళ్లు విరుచుకుని రంగారావు ఇంటివైపు చూసి "ఏటీ దేవులాట ఈ మనిసి కోసం.." అని విసుక్కున్నాడు. గభాగభా ఇంటికెళ్లి భోంచేసి వచ్చేస్తే బాగుంటుందని చెప్పి అక్కడ్నుంచి కదిలాడు. పక్క వీధిలోనే అతనిల్లు. రంగారావు ఉంటున్న అడవివరానికి అరకిలోమీటరు దూరం. మనిషి ఇలా వెళ్లి అలా వచ్చేసి యథాప్రకారం చెట్టుకిందకు పోయి కూర్చున్నాడు. వడగాల్పు కొడుతోంది. నేరేడు చెట్టు ఆకులు సన్నగా కదుల్తున్నాయి. వాతావరణం నిర్లిప్తంగా ఉంది.

పెద్దింటివైపు యథాలాపంగా ఓసారి చూసి ముఖం తిప్పుకున్నాడు తిరుపతయ్య. నల్లకుక్క ఇంకా చెత్తకుప్ప దగ్గరే ఉంది. ఎండకు నాలుక వేలేసుకుని రొప్పుతూ కూర్చునుంది. భోజనాలు అయిపోయాయేమో, పెద్దింటావిడ రెండు గిన్నెలతో మిగిలిన అన్నం, కూరలు తెచ్చి చెత్త కుప్పవద్ద పారబోసింది. నల్లకుక్క గబుక్కున లేచి ఇంటావిడవైపు క్రీగంట చూస్తూ మెల్లగా అడుగులో అడుగేసుకుంటూ వెళ్లి ఆబగా తినడం మొదలెట్టింది. ఎక్కడినుండి చూసిందోగానీ తెల్లమచ్చల కుక్కపిల్ల ఉత్సాహంతో తోక ఊపుకుంటూ అక్కడికి వచ్చేసింది. రావడమైతే వచ్చిందిగానీ నల్లకుక్క దానిని చూసి గుర్రుపెట్టడంతో అది ఆహారం అందనంత దూరంలో తటపటాయిస్తూ నిలబడిపోయింది. కాసేపు చూసి, తననూ తిననివ్వమన్నట్లు తోకాడిస్తూ ముందుకు వెళ్లబోయింది. అది ఒక్క అడుగు వేసిందో లేదోగానీ నల్లకుక్క తన కోరలు బయటపెట్టి కరవడానికి దాని మీదకొచ్చింది. అదింకా కరవనేలేదు; ఆ కుక్కపిల్ల భయంతో కయ్ కయ్‌మని అరుస్తూ దూరంగా పారిపోయింది.

"మళ్లీ ఏటయ్యినాదే మీకు.." అని గొణుక్కున్నాడు తిరుపతయ్య.

ఓ కోడి దుమ్ము ఒకటి నల్లకుక్క కంటబడింది. దాని దృష్టి దానిపైకి మళ్లింది. తింటున్న ఆహారాన్ని వదిలిపెట్టి ఆ దుమ్ము నోటకరుచుకుని ఓ మూలకు పోయి దానిని కొరుకుతూ, లోపల మూలుగును



ఎలాగైనా జుర్రుకోవాలని దానితో కుస్తీ పడుతూ కూర్చుంది. ఇదే సందని మెల్లగా తెల్లమచ్చల కుక్కపిల్ల పిల్లిలా ఆహారం దగ్గరకు వెళ్లి తినడం మొదలెట్టింది. అంతే! తన ఆహారం ముడతావా అన్నట్లు నల్లకుక్క ఆగ్రహోదగ్రురాలై అది పిల్ల అని కూడా చూడ కుండా తెల్లమచ్చల కుక్కని కరిచిపారేసింది. పాపం! కుక్కపిల్ల కుయ్యో మొర్రోమని రోడ్డుమీదకు పారి పోయి బిక్కుబిక్కుమంటూ చూస్తూ నిల్చుండి పోయింది. వీటి గొడవతో ఆ వీధిలోని మిగిలిన కుక్కలు కూడా అక్కడకొచ్చిపడ్డాయి. దున్నపోతులా ఉన్న కుక్కొకటి అంతవరకు చెత్తకుప్పమీద ఆధిపత్యం చెలాయిస్తున్న నల్లకుక్కను తరిమేసి తను ఆహారం తినడం ప్రారంభించింది. అది తినడం సహించలేక పందుల్లాంటి మరో రెండు కుక్కలు కలిసి దానిమీద పడి అరుస్తూ దానిని తిననివ్వకుండా చేసి తాము తినేందుకు ప్రయత్నించాయి. అవి ఒకదానికొకటి కలబడి గొడవపడుతుండగా, తెల్లమచ్చల కుక్కపిల్ల ఓ వారగా వెళ్లి తను తినేందుకు మళ్లా ప్రయత్నిం చింది. అదిలా ఒక్క ముద్ద నోట్లో పెట్టిందో లేదో కుక్కలన్నీ వెళ్లి అన్నంమీద కలబడ్డాయి. ఎనుబోతుల మధ్య లేగదూడలా తెల్లమచ్చల కుక్కపిల్ల నలిగి పోయింది. అది చూసి విస్తుపోయాడు తిరుపతయ్య. లేచి వాటిని కొట్టి తరిమేద్దామనుకున్నాడు. లేచాడు. కానీ కుక్కల గొడవలోకి తను పోవడం ఎవరైనా చూస్తే బాగోదని చెప్పి ఆగిపోయాడు. రంగారావు ఇంటివైపు చూసి "ఈ బావొకడు.. నా డబ్బులేయో నా మొఖాన పారేత్తే నా మానాన నాను పోతాను గదా.. ఇయ్యడూ సెయ్యడూ.." అని ఈసడించు కుంటూ మళ్లీ పునాది పైకి ఎక్కి కూర్చున్నాడు.

బయటకు మాట్లాడే అలవాటుగల మనిషి తిరుపతయ్య. పక్కన ఎవ్వరూ లేకపోయినా కొన్ని సందర్భాలలో తనలో తానే మాట్లాడేసుకుంటుం టాడు. అలా మాట్లాడుతుంటేనే "పిచ్చేటి నీకు" అని అప్పుడప్పుడూ కసురుకుంటుంది అతని భార్య బుచ్చమ్మ. కుక్కలు కాట్లాడుకుంటూనే ఉన్నాయి. వాటివైపు నిర్లిప్తంగా చూస్తుండిపోయిన తిరుప తయ్యలో కొత్త ప్రశ్నలు ఉదయించాయి; అవి పాత వాటితో ఘర్షణపడ్డం మొదలుపెట్టాయి. ఇందాక అవతలి వీధి కుక్క అని, తమలోనిది కాదని ఒక వర్గ స్పృహతో కలిసి వాటిని తరిమికొట్టిన కుక్కల గుంపేనా ఇది! అవతలి వీధి కుక్కలను తరిమికొట్టే టప్పుడు చూపిన వర్గ స్పృహను తమకు ఆహారం దొరికినప్పుడు తినే దగ్గర ఎందుకు చూపలేదు? తామంతా ఒక వీధివాళ్లం, సోదరుల్లా కలిసిమెలిసి తిరుగుతున్నాం.. కలిసి పంచుకు తిందాం అని ఎందుకు అనుకోలేకపోయాయి? అతడిలో ఒకటే తర్జన భర్జన! అంతవరకు అర్థమైనట్టే అనిపించిన సిద్ధాంతంమీద మళ్లీ సందేహాలు ముసురుకున్నాయి. వర్గచైతన్యంపై తను విన్నదీ, తెలుసుకున్నదీ అంతా కలగాపులగమైపోయి గందరగోళంలో పడిపోయాడు మనిషి.

రంగారావు ఇంటికి ఎప్పుడు వచ్చాడోగానీ లోపల్నుంచి ఎంగిలి చేయి కడుక్కోవడానికి బయటకు వచ్చాడు. తిరుపతయ్య అతడిని చూసి "హమ్మ! దొరికినాడ్రా మనిసి.." అనుకుంటూ పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ గభాగభా అతని వద్దకు వెళ్లాడు. రంగారావు ఎంగిలి చెయ్యి కడుక్కుని భుజా నున్న తువ్వాలుతో మూతి తుడుచుకుంటూ "ఇదుగో తిరుపతీ.. నీకెందుకు సెప్పు ఈ యాతన.. నలుగు రితో పాటే నీకూనూ.. ఇంతివ్వాల.. అంతివ్వాలని అల్లరిపెడితే ఎలాగ.." అన్నాడు అనునయంగా.



"అదేటి రంగబాబు అలగంతావు.. నీ కమిసను కింద అంత తెగ్గోసేసుకుంతే ఎలగ.. అది నా కట్టం!" "అదిగో మళ్లీ అదే మాట.. నాను నీకు పనిచ్చి నాను కదా.. నానే నీకు పనియ్యకపోతే ఎవుడయ్యా నిన్ను పిలిచి పనిత్తాడు.. ఆ మాత్రం కమిసను నాకు తినీ హక్కునేదా.."

"అదేటి రంగబాబు అలగంతావు.. నీ కమిసను కింద అంత తెగ్గోసేసుకుంతే ఎలగ.. అది నా కట్టం!"

"అదిగో మళ్లీ అదే మాట.. నాను నీకు పనిచ్చి నాను కదా.. నానే నీకు పనియ్యకపోతే ఎవుడయ్యా నిన్ను పిలిచి పనిత్తాడు.. ఆ మాత్రం కమిసను నాకు తినీ హక్కునేదా.."

"అదికాదు రంగబాబూ! నాను పది రోజులు పనిజేసినాను. రోజు కూలీ 350 రూపాయలన్నావు.. అంటే పదిరోజులకి మూడేల ఐదొందలు. ఆ కట్టంలో నీ కమిసను రోజుకి యాభై రూపాయలు. అంటే ఐదొందలు! అంత నాను ఇచ్చీసుకుంతే ఎలగ.. ఆ అప్పారావు మేస్త్రీ పాతికే తీసుకుండీవోడు.. పోనీ అలగజేసి తీసుకున్నా మనసుకు అంత కట్టం అనిపించదు.. యేటీ మరీ యాభై రూపాయలంతే.."

"ఎవుఁకు.. మూడు నెల్ల కిందట సచ్చిపోందు ఆ అప్పారావా.. ఆ బావు దారేరు.. ఉప్పుడు లేబరి మేస్త్రీలందరూ ఏ లెక్కన కూలీలకాడ తీసుకుంత న్నారో నానూ అంతే తీసుకుంతన్నాను.. ఎక్కువ తీసుకోడంనేదు.. కూలీలు సాలకపోతే ఎవుళినన్నా తీసుకురమ్మని జోగారావుకి సెబితే నిన్ను తీసుకొచ్చి నాడు. ఈ లెక్కలు ఆడేటీ సెప్పనేదా నీకు.." అనడిగాడు విసుక్కుంటూ రంగారావు.

"నువ్వా భవన నిర్మాణ కార్మిక సంఘంలో మనిసివే.. నానూ అందులో వోడినే.. కూలోల కట్టం తెలిసిన నువ్వా అలాగే అనీసి.. అల్లాడూ అలగే అనేత్తే ఇంకేటి నాయమున్నాది.."

"నువ్వు సెప్పింది బానే వుందిగానీ తిరపతీ, లేబరి కాంట్రాక్టర్లందరూ ఒక కట్టుబాటుగా ఆ లెక్కనే తీసుకుంతన్నారు.. ఎవులైనా కూలీలకాడ్నించి కమిసను తక్కువ సేసి తీసుకుంటే ఆళ్లు వొల్ల కోరుమరి.."

ఇక అడిగి ప్రయోజనం లేదనుకున్నాడు తిరుపతయ్య. "సచ్చినోడి పెల్లికి వచ్చిందే కట్నం.." అనుకుని అతనిచ్చింది పుచ్చుకుని రోడ్డునపడ్డాడు.



రంగారావు చేసిందానికి తనలో తానే తిట్టుకుంటూ ఇంటిదారి పట్టాడు.

"వల్లకోరంట.. వల్లకోరు ఎవుళోగానీ.. ఈయన గోరి తల తీసి మొలేత్తారు మరి.. ఎంతసేపూ పక్కోడిది పడేసుకుందామనే పెతీవోడికీ.. అందుకే లోకం ఇలగన్నాయం అయిపోతంది.. అయినా నా రూపాయి తిన్నోడెవుడూ బాగుపడిపోడులే.." ఉద్రేకంతో అడుగులు వేగమందుకున్నాయి.

"తోటి భవన నిర్మాణ కారిమికుడిననీ సూన్నేదు.. ఏటి సూసినాడు వొర్గం.. ఎవుడో కంపెనీవోడు శ్రామిక జనాల్ని దోసెత్తన్నాడంటే ఆడి వర్గ బుద్ధి అంత అనుకోవచ్చును.. మరి ఇతగాడి బుద్దేవైనాది.. గడ్డితిన్నాదా? ఓ కూలోడు ఇంకో కూలోడిని దోసియ్యడమేటి.. దోపిడీకి గురయ్యే కూలోడికి దోపిడీ చేసీ గుణమెలగొచ్చినాది.."

అనాలోచితంగా తన నోటనుండి వచ్చిన ఆ మాట అతడిలో కొత్త ఆలో చనల్ని రగిలించింది. నోట్లో నోట్లో గొణుక్కోవడం మానేశాడు. వీధి కుక్కల కాట్లాట దృశ్యం మళ్లీ తన మనోఫలకం మీదకొచ్చింది. వాటి గొడవతో తన గొడవకు లంకె కుదిరింది. అంతవరకు అర్థం కాకుండా ఉండిపోయిన వీధి కుక్కల ద్వంద్వ బుద్ధి తాలూకా ఆంతర్యం బోధపడింది. అవతలి వీధి కుక్కలను తరిమేసినప్పుడు అవి వర్గ స్పృహను ఎందుకు చూపాయో, తమకు ఆహారం దొరికినప్పుడు తినే దగ్గర ఎందుకు చూపలేదో అవగతమైంది. చెత్తకుప్పపై ఆహారం దొరికినప్పుడు వేటికవి స్వార్థంతో ఆ ఆహారాన్ని దక్కించుకుని తినెయ్యాలని కలబడ్డాయని, అలాగే తమ వీధిలో తమ ప్రాంతంపై తమ ఆధిపత్యాన్ని కాపాడుకోకపోతే అంతవరకు తమ బతుక్కి ఆసరా అవుతూ వస్తున్న ఆ ప్రాంతం తమకి కాకుండా పోతుందన్న భయంతో అవన్నీ వర్గ స్పృహను స్వార్థంతోనే ప్రదర్శించాయని గ్రహించాడు. అంతలో ఇల్లు వచ్చేసింది.

వాకిలిలో నులక మంచం వాల్చుకుని "ఎవుడి జాగాలో ఎవుడు జొరబడితే ఎవుడూరుకుంతాడు.. ఎవుడైనా అడ్డగింతాడు.. కుక్కలూ అదే పని సేసినాయి.. కడుపుదగ్గరకొచ్చీసరికి దేని కడుపు అయ్యి సూసుకున్నాయి.." అనుకుంటూ కూర్చున్నాడు. "ఓలి బుచ్చమ్మా! ఎక్కడ సచ్చినావే.. లోటాతో మంచినీళ్లట్రాయె.." అని కేకేశాడు. బుచ్చమ్మ ఆ సమయంలో ఇంట్లోలేదు. ఏవో సరుకుల కోసమని కొట్టుకెళ్లింది. ఇంటివద్ద అతడి కొడుకున్నాడు.

"మళ్లా ఇతగోడు కార్మిక సంఘంలోన ఏదో పదవి ఎలగబెడతన్నాడు.. ఎవర్ని ఉద్దరించేద్దారనో.. ఇసుమంటోళ్లే కార్మికరాజ్జెం తెచ్చేత్తారు.."

కొడుకు మంచినీళ్లు తెచ్చిచ్చి "ఎవరినయ్యా అలా తిడుతున్నావు.." అనడిగాడు. విషయం చెప్పాడు తిరుపతయ్య.

"చూడయ్యా.. కార్మిక రాజ్యంకోసమని కార్మిక సంఘం కట్టేవాళ్లు ఎంతమంది చెప్పు? ఎవరో సమాజంకోసం జీవితాలను ధారపోసే కొంతమంది మహాను భావులు తప్ప ఎవరన్నా సంఘాల్లో చేరేది వాళ్ల సంక్షేమం చూసుకోవడానికే.. ఈ రంగారావు అలాగ సంఘం కట్టినోడే.. మనిషి ఎప్పుడైనా ఎక్కడైనా తన ప్రయోజనమే చూసుకుంటాడు. వ్యక్తికి తన స్వార్థమే పరమావధి. తన స్వార్థం కోసమే మనిషి వర్గంలో ఉంటాడు తప్ప, కేవలం వర్గ ప్రయోజనం కోసం కాదు. తన ప్రయోజనం నెరవేరదు అంటే మనిషి ఏ సంఘమూ కట్టడు.." అని చిలక్కి చెప్పినట్లు చెప్పాడు తండ్రికి.

"నీ మాట నిజవేపర.. నాదారోడిలోనా సోర్దం వున్నాది.. దోపిడిదారుడిలోనా వున్నాది.. ఎవుడు దోపిడీదారుడు.. ఎవుడు కాడని.. ఎవుళో కొద్దిమంది నీతికీ జాతికీ కట్టుబడినోళ్లు తప్ప ఎవుడికి అంకింది ఆడు దోత్తన్నాడు.. పెద చేప చిన చేపను తింటే, ఆ చినచేప తనకన్నా చిన చేపను తింటన్నాది.. సోర్దంతో పెట్టుబడిదారుడు కారిమికుడిని దోత్తంటే, ఆ సోర్దం సూసుకోనే పెట్టుబడిదారుడి కాడ ఆ కారిమికుడు సర్దుకుపోతన్నాడు.. ఇదీ ఇతగాని సైతన్యం! ఇంకేటి వొర్గపోరాటంలే! సర్నే ఈ కబుర్లకేంగానీ.." అని నిక్కరుజేబులో చెయ్యిపెట్టి రంగారావిచ్చిన డబ్బులు తీసి "జార్తపెట్టు.." అని కొడుక్కిచ్చాడు. ★


## జాగృతి/స్వర్గీయ ఎం.డి.వై. రామమూర్తి స్మారక నవలల పోటీ



జాగృతి ఆధ్వర్యంలో ఎం.డి.వై. రామమూర్తి స్మారక
'నవలల పోటీ- 2022'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం.

ప్రథమ బహుమతి రూ. 25,000

ద్వితీయ బహుమతి రూ. 20,000

సూచనలు :

➜ ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. ➜ నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.

➜ సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు. ➜ నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి. ➜ ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.

➜ నవలలు పంపవలసిన చిరునామా : 3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.

నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 03 జూన్, 2022



# ఏప్రిల్ 25 'టంగుటూరి' సంస్మరణ

టంగుటూరి సూర్యకుమారి. ఈ పేరు వినగానే 'మా తెలుగుతల్లికి' మదిలో మోగుతుంది. తెలుగునాట పుట్టిన ఆ స్వరమాధురి ఏప్రిల్ 25న లండన్‌లో మూగవోయిన వైనం తలపుకొచ్చి గుండెంతా బరువెక్కుతుంది. గాయకురాలిగా అందరికీ ఆత్మీయురాలైన ఆమె చలనచిత్ర నటీమణిగానూ ఎందరికో చేరువయ్యారంటే, ఆ ఘనత అంతా సహజ సౌందర్యమూ నట ప్రావీణ్యాలదే! తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషా చిత్రాలకు తన కుశలత విస్తరించిందంటే అది అక్షరాలా బహుముఖ ప్రజ్ఞే. దేశ విదేశాల్లో ఎన్ని పేరు ప్రఖ్యాతలొచ్చినా కొన్ని ఏళ్ల తరబడి విద్యావ్యాసంగం కొనసాగించి కేంబ్రిడ్జి సీనియర్ పరీక్షలో ప్రథమశ్రేణి సాధించారంటే అదంతా అసాధారణ ప్రభావమే. సంస్కృత, గుజరాతీ భాషల పరంగా ఎనిమిది పదుల సంగీత రికార్డులు వెలువరించారంటే; పాండితీ ప్రకర్షే మూలకారణం. గాన సారస్వతాలకు తోడు అతి పెద్ద నృత్య శిక్షణ మందిరాన్ని విదేశంలో ఆరంభించి నిర్వహించారంటే సమస్తమూ నిర్వహణ సామర్థ్యమే. సంప్రదాయాన్నీ, ఆధునికతనీ రంగరించి తాను విభిన్న రంగాల్లో నెలకొల్పిన విలువలు ఎన్నెన్నో. ఆసక్తి, అనురక్తి చిత్ర కళారంగానికీ విస్తరించిన దశలో ఆ కళాకారుడినే జీవిత భాగస్వామిగా స్వీకరించడం మరెంతో సమున్నతం. ఇంకా అత్యంత విశేషమేమిటంటే – అందాల సుందరిగా మిస్ మద్రాస్ పురస్కారాన్ని అప్పట్లోనే వశం చేసుకోవడం. ఇది ఇప్పటిది కాదు.. సరిగ్గా డెబ్భై సంవత్సరాల నాటి మాట. రమారమి ఎనభై ఏళ్ల జీవితకాలంలో ఆమెకి పలు రకాల అనుభవాలనిచ్చింది. వాటిల్లో కీలకమైనవి ఇవిగో ఇవీ.

ఇంటిపేరు అనుకోగానే టంగుటూరి ప్రకాశం పంతులు గుర్తొస్తారు. ఆ కుటుంబంలోనే జనించిన సూర్యకుమారి పన్నెండేళ్ల ప్రాయంలోనే మద్రాసుకు చేరి సినీ రంగాన ప్రవేశించారు. ఇక పాటలు పాడటం అంటారా? తనకు నాలుగేళ్ల వయసునుంచీ! పాటా, ఆటా రెండూ ఆమె కళా ప్రావీణ్యాన్ని వేనోళ్ల చాటాయి. మీకు రైతుబిడ్డ సినిమా గుర్తుందా? సరిగ్గా దశాబ్దాల నాటిది. అలాగే తనకు పదహారేళ్లప్పుడు విడుదలైన చంద్రహాస చిత్రంలో పాట విన్నారా? 'ముదముగా' అనే పదాన్ని ఎంత వైవిధ్యంగా, ప్రస్ఫుటంగా పలుకుతారో విని తీరాలి. అందులో మార్దవం కన్నా ఘాటుతనం మనల్ని పరిపూర్తిగా అలరిస్తుంది. గీతాన్ని ఒకసారి వింటే మళ్లీ మళ్లీ వినాలనీ అనిపిస్తుంటుంది. సినీ గీతాలతో పాటు లలిత, దేశభక్తి గేయాల గ్రామఫోన్ రికార్డులనూ అప్పట్లో శతాధికంగా ఆవిష్కరించారు. అష్టపదుల వంటి సంప్రదాయాల్లోనైనా, అత్యాధునిక గీతికల్లోనైనా సూర్యకుమారి ఓ ప్రత్యేకత. విప్రనారాయణ సినిమాకైతే ఆమెతో పాడించేందుకే ఒక పాత్రను సృష్టించారు నిర్మాతలు. మరో చలనచిత్రంలో 'రావోయి వనమాలి' అంటూ పాడుతుంటే విని పరవశించని హృదయమంటూ లేదు. ఇంకో విలక్షణత – జయప్రద పేరిట నాడు ఓ సినిమా ఉంది. అందులోనూ టంగుటూరిది గణనీయ పాత్ర. దేవత అనే పేరున్న చిత్రంలోను ఆమె రూపం కనిపిస్తుంది. స్వరం వినిపిస్తుంది. పద్య పఠనంలో శ్రావ్యత మనోహర అనుభూతిని ప్రసాదిస్తుంది. 'ఎంత వేడుక ఈ ప్రభాతము' అని ఇంకో చిత్రంలో పాడుతుంటే, 'రారా బిరాన నా మార' అని ఆకట్టుకుంటుంటే శభాష్ అనాల్సిందే ఎవరైనా! భక్త పోతన, కృష్ణప్రేమ వంటి ఆధ్యాత్మిక చిత్రాల్లో; మరదలు పెళ్లి, భాగ్యలక్ష్మి మొదలైన ప్రత్యేక ఇతివృత్త సినిమాల్లో ఎంతగానో పటిమ చాటారామె. లలిత సంగీత కచేరీల్లో కూడా తానొక దిట్ట. అలనాడు జాతీయోద్యమ తరుణంలో గీతాలాపనతో జనావళిని ఉర్రూతలూపారు. అటు తర్వాత స్వాతంత్ర్య సాధన తదుపరి ఒక కార్యక్రమంలో జాతి నేతల సమక్షాన 'వందేమాతరం' ఆలపిస్తుంటే, దేశభక్తి భావన పెల్లుబికింది అంతటా. జానపద గీతికాలాపనలోనూ తానే మిన్న.

సంగీతాన్ని శ్వాసించే ఆ విదుషీమణి అమెరికా,



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

# ‘మాదీ స్వతంత్ర దేశం, మాదీ స్వతంత్ర జాతి’ అని పలికిన గళం

కెనడా, స్వీడన్ సహా వివిధ దేశాల్లో శిక్షణ సంస్థలు స్థాపించారు. ఫలితం– వందలాది కళాకారుల ఆవిర్భావం. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన ఆంగ్ల నాటకంలో రాణి పాత్రతో ఆమెను చూస్తుంటే, నటనా కౌశలమంతా కుప్పవోసినట్లు గోచరించేది. అందుకనే అమెరికన్ నాటకరంగ వేదికపైన అద్భుతంతో విలక్షణ పురస్కృతి అందుకున్న తొలి భారతీయురాలయ్యారు. అదే ప్రదర్శన ఇతర దేశాల్లోనూ నెలల పర్యంతం కొనసాగి రికార్డు నెలకొల్పింది. మన దేశీయ నృత్య కళల మీద విస్తృతస్థాయి సదస్సులను ఇతరత్రా నిర్వహించిన ఘనతా టంగుటూరి సూర్యకుమారిదే. హైదరాబాద్ మహానగరంలో ఏర్పాటైన ప్రపంచ తెలుగు మహా సభల వేదికపైనా తన సేవలకు గుర్తింపు సూచకంగా బహుకృతి స్వీకరించారు. అందులో కూడా ఆమె కళానైపుణి అనుపమానం, మరెవ్వరి అనుకరణకీ అందనంత ప్రశస్తం. సరస్వతిగా నటించి మెప్పించడం; నారద పాత్రలో లీనమవడం అమెకు మాత్రమే తెలిసిన విద్యలు.

*హే భారత జననీ! స్వేచ్ఛా గగన వీధి విహారిణీ*
*అంటున్నప్పుడు సువిశాలత*
*జనావాళికి ప్రశాంతినిమ్మా, జగత్తుకు సమానతనిమ్మా*
*అంటుండగా స్వేచ్ఛా స్వాతంత్ర్య పిపాస*
*ఒంటిగా ఉయ్యాలలూగితివా నా ముద్దుబిడ్డా...*
*జంటగా నను పిలవక అనేటప్పుడు వ్యాపించిన ఆర్తి*

ఎలా పాడినా, ఎవరిది ఆలాపించినా అది టంగుటూరి తరహా అని ఇట్టే పట్టేయవచ్చు ఎప్పుడైనా. లభించిన జనాదరణ అనంతమే. పాటలూ, మాటలూ, ఆటలూ వీటికి తోడు విదేశీ విశ్వవిద్యాలయ తరగతిగదుల బోధనలోనూ తనదైన విభిన్నత కనబరచారామె. భారతీయ సంస్కృతి నాగరికతలను పలు దేశాల్లో ప్రచారానికి తెచ్చి సాంస్కృతిక రాయబారి బాధ్యతలనూ నిర్వర్తించారు. బాపూజీ శతజయంతి మహోత్సవాల సమయాన ఇంగ్లండ్‌లో గీతాలాపన సాగించిన తొలి తెలుగు పడతి. వక్తగా తానేమిటో నిరూపించుకున్న మేలిమి ఉపన్యాసకురాలు. భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒకరిగా ఉండి, ప్రపంచ దేశాలను పర్యటించి వచ్చారు. అక్కడి వారికి పాశ్చాత్య గీత, నృత్యాల్లో చక్కని శిక్షణనిచ్చిన బహునేర్పరి.

తెలుగు పదాల సొగసులు సూర్యకుమారి గొంతులోనే వినాలి మనమంతా.

అవి : *శతపత్ర సుందరీ*
*ఉదయ సాంధ్యవేళ హృదయ భావకేళీ*
*యౌవన తరంగ లాస్యములో*

*చిదానంద రూపా శివోహం*
*ఎవరు విన్నారెవరు కన్నారో*
*ఇదె జోత – ఓ స్వతంత్ర భారత పితా!*
*స్వప్న జగతిలో చాయా వీణా*
*చిన్నదోయి నా హృదయనావ*

సభ్యతా సమావేశాల్లో ముందుగా సంగీత ప్రాధాన్య వివరణ (సూర్యకుమారి స్వరం నుంచి) భగవంతుడిచ్చిన గొంతుకను స్వరంతో మాట్లాడించే ప్రయత్నం చేయాలి మనం. ఓంకారం నుంచే శబ్దం పుట్టించి. అందులో నుంచి సృష్టి.

గీత ప్రకాశ్ సంస్థను సాంస్కృతిక లక్ష్యాలతో స్థాపించినప్పుడు ఆమెకు ఇరవై ఏళ్లయినా లేవు. అనేక కార్యక్రమాలను తనకు తాను నిర్వహించి, వాటితో వచ్చే ధనాన్ని స్వచ్ఛంద సేవాసంస్థలకు అందించే వారు. ఆధ్యాత్మిక దృక్పథంతో మరోవైపు ప్రత్యేకించి గురువుల నుంచి యోగవిద్యను అభ్యసించారు. పలు సందర్భాల్లో సంగీత దర్శకత్వ బాధ్యతలు వహించారు. ఫ్రాన్స్‌లోని నాటక ప్రదర్శన సంస్థల గురించి



విస్తారమైన అధ్యయనం జరిపారు. జర్మనీ వంటి దేశాలనూ పర్యటించి తన భావజాలాన్ని విపులీకరించారు. తాను ఎంతగానో ప్రేమించి పెళ్లాడిన ఎల్విన్ శాశ్వతంగా వీడివెళ్లినా, ఈ లోకాన ఆయన లేనితనాన్ని మౌనంగా భరించారు. కలతలూ కన్నీళ్లూ ఎన్నెన్ని ఎదురైనా, ఆశాజ్యోతిని వదులుకోలేదు. సుఖదుఃఖాలు రెండింటినీ యథాతథంగా స్వీకరించ గలిగిన స్థితప్రజ్ఞురాలామె. సమాజ సేవలో భాగంగా అనేక రాష్ట్రాల్లో ఎంతగా పర్యటించారో, లభించిన మొత్తాన్ని ఎన్ని సంస్థలకు విరాళంగా అందించారో లెక్కకు అందవు. కళాచైతన్య అనే మరొక వ్యవస్థను ఆరంభించి సేవా సహాయ కార్యక్రమాలను ఇంకా ఇంకా విస్తరించారు.

‘మాదీ స్వతంత్ర దేశం – మాదీ స్వతంత్ర జాతి’ అని గళమెత్తిన ఆమె పలుకు తేనెల వనితగా కీర్తి గడించారు. ఆ రూపం ఎంత సుందరమో, కంఠం అంత మధురం. జీవనరంగంలో అడుగడుగునా సవాళ్లను ఎదుర్కొంటూనే విజయపథంలోకి దూసుకెళ్లిన మహిళామణి. కళలతో పాటే శాస్త్ర–పరిశోధనా రంగాలపైనా ఎక్కువ మక్కువ చూపిన ఆచరణవాది. ఏ ప్రక్రియను చేపట్టినా, అందులో సంపూర్ణత లభించేదాకా వెనుతిరగని సాహసి. ఉన్న విలువలను పెంపొందించి, కొత్త వాటిని ప్రారంభించి ‘ప్రతిభ’ అనే పదానికి పరిపూర్ణ అర్థమిచ్చిన దక్షురాలు. ఎన్ని దేశాల్లో పర్యటించినా ఎన్ని ప్రక్రియలు అనుసరించినా, తెలుగుదనాన్ని మటుకు ఎటువంటి పరిస్థితిలోనూ వీడని కార్యశీలి. ఒకటా–రెండా, మూడు దశాబ్దాలకు పైగా ఇతర దేశాల్లో ఉండాల్సి వచ్చినా తెలుగుజ్యోతిని అఖండంగా వెలిగిస్తూ వచ్చారు. వచ్చిన అన్నింటినీ సమాజానికే అప్పగించారు తప్ప తనకంటూ ఎప్పుడూ ఏదీ మిగుల్చుకోలేదు. అన్ని రంగాలకు సమ ప్రాధాన్యమివ్వడం ఆమె బహుళత్వానికి సూచిక. స్వరాలాపన చేసి, వయొలిన్ వినిపించి, వీణనూ రవళించి తాను శ్రోతలకు అలౌకిక అనుభూతి నందించారు. అపార గ్రహణశక్తితో మిగతా రంగాలనూ తనవిగా చేసుకొని, మొత్తానికి ఓ సరికొత్త చరిత్ర సృష్టించగలిగిన ఘనురాలు సూర్యకుమారి. తీరని కోరిక ఒక్కటే– సోదరత్వాన్ని కాంక్షిస్తూ, శాంతిని ప్రబోధిస్తూ తను రచించిన నృత్య సంగీత రూపకానికి ఓ రూపమంటూ ఇవ్వలేకపోవడం! అంతలోనే మరణం సంభవించినా; ఆ ఆనంద స్వరూపి ఆశయం ఎప్పుడూ చిరంజీవే. రెండు తెలుగురాష్ట్రాలకు తోడు ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఉన్న తెలుగువారికి; సహ భాషల వారికి ఆ వనితా రత్నం ఎప్పుడు ఆదర్శనీయురాలే. ఆమె వ్యక్తి కాదు; చరిత్ర. అది ఎప్పుడూ నిలువుటద్దమే. అందులో ప్రతిబింబించే టంగుటూరి సూర్యకుమారి స్త్రీ లోకానికి మణిపూస; కళా జగతికి శాశ్వత ఆశ. ★

# తాంబూలం

"సుధా పాషాణజావా వాపిశంఖేనాపి వినిర్మితం/శుక్తి శంబూక సంభూతం చూర్ణం ముక్తాఫలోద్భవం...

చూర్ణం పాషాణసంభూతం త్రిదోషశమనం లఘు/వాతపిత్తహరం శంఖశుక్తిజం శీతలం భవేత్...

జంబూకం శ్లేష్మదోషఘ్నం ముక్తాచూర్ణం తు వాతనుత్" (భోజమహారాజు చారుచర్య)

సున్నం అంటే కాల్షియం. ఇది అమ్లానికి వ్యతిరేకంగా పనిచేసే క్షారం. గొప్ప యంటాసిడ్. దీనివలన శరీరానికి కాల్షియం బాగా అందుతుంది. జీర్ణాశయం బాగుపడుతుంది. శంఖభస్మం, నత్తగుల్లల భస్మం, ముత్యపు చిప్పల భస్మం, ముత్యాల భస్మం, పగడాల భస్మాలలో దేనినైనా రాతి సున్నానికి బదులుగా వాడుకోవచ్చు. ఈ భస్మాలు ఆయుర్వేద షాపుల్లో దొరుకుతాయి. సెంటు కలిపిన రాతి సున్నం కన్నా ఇవి చాలా శక్తిమంతమైనవి. నత్తగుల్లల భస్మం కఫ దోషాన్ని, ముత్యభస్మం లేదా పగడాల భస్మం వాత దోషాన్ని పోగొడతాయి. ఇవి శక్తిదాయక కాల్షియం ద్రవ్యాలు.

**సున్నం ఎక్కువైతే...?**

ఆకు, వక్క, సున్నం, సుగంధ ద్రవ్యాలతో పాటు బెల్లం లేదా పంచదార కూడా వేసేవారు. ఇప్పటి రోజుల్లో రోజాపుష్ప లేహ్యం (గుల్కందు) కలుపుతున్నారు. అది కలపటం వలన విరేచనం ఫ్రీగా అవుతుంది. రక్త దోషాలకు మంచిది. ఇది బనారస్ పాన్‌ని చూసి మనవాళ్లు అలవాటు చేసుకున్నది కావచ్చు. కొందరు సున్నానికి బదులు తినే సోడా ఉప్పు (సోడా బైకార్బ్) వాడటం కూడా ఉంది. ధనికులు సున్నంగా మంచి ముత్యాల భస్మం వాడుతుంటారు. ముత్యభస్మం పగడాల భస్మం నాణ్యమైన కాల్షియం అందిస్తాయి. నత్తగుల్లల భస్మాన్ని గుల్లసున్నం అంటారు. సున్నం ఎక్కువై నోరు పొక్కితే, వెంటనే తాంబూలాన్ని ఊసేసి, పంచదార నీళ్ల పుక్కిలించాలి. బెల్లం ముక్క బుగ్గన పెట్టుకున్నా మంచిదే! లేత కొబ్బరి, బెల్లం కలిపి నమిలితే తాంబూలం వల్ల డెక్క పట్టినట్టుగా ఉండటం తగ్గుతుంది.

**ప్రపంచ దేశాల్లో వక్కల పేర్లు**

వివిధ భాషల్లో వక్కలకు ప్రసిద్ధమైన పేర్లు arec, aréca, areca catechu, areca nut, areca palm, arecanut palm, arecoline, arecoline hydrobromide, aréquier, betel nut, betel quid, betelnut palm, bing lang, chique de bétel, gubak, noix de bétel, nuez de areca, nuez de betel, palmier d'arec, palmier à bétel, palmier à canne jaune, palmier doré, pinag, pinang palm, pinlag, poogiphalam, puga, supari, tantusara ఇలా ఉంటాయి.

వక్కచెట్టుని పూగ అంటారు. "పునీతి ముఖమితి పూగః" ముఖాన్ని(నోటిని) శుభ్రపరుస్తుంది కాబట్టి, పూగ లేక పోఁక అయ్యింది. ఘోంటాపగ, క్రముక, గువాక, ఖప్పర ఉద్వేగ ఇవి వక్కకు పర్యాయపదాలు. పోఁక అని అరసున్నని పెట్టి వ్రాయటం వలన దీన్ని పొంక అని పూర్వకాలంలో వ్యవహరించి ఉండాలి! పోకనాడు, పూగనాడు అనే రెండు పేర్లూ వక్కలకు సంబంధించినవే! 'కొరకరాని గొంటు' లేక 'కొరకరాని కొయ్య', అనే జాతీయంలో 'గొంటు' అంటే వక్క కావచ్చని సురవరం ప్రతాపరెడ్డిగారు అభిప్రాయ పడ్డారు.



**వక్కల గుణాలు**

వక్త్రస్యాభరణం, విశుద్ధికరణం అంటే గొంతుని శుద్ధిచేసే తాంబూలం గురించి బృహత్సంహితలోని ఈ శ్లోకం చెప్తోంది.

*"పూగం గురు హిమం రూక్షం కషాయ కఫపిత్తనుత్/తాంబూలం కటుతిక్తముష్ణమధురం క్షారం కషాయాన్వితమ్*

*వాతఘ్నం క్రిమినాశనం కఫహరం దుర్గన్ధ నిర్ణాశనమ్/వక్త్రస్యాభరణం విశుద్ధికరణం కామాగ్ని సందీపనం"* వక్కలు కష్టంగా అరుగుతాయి. చలవ చేస్తాయి. వాత స్వభావం కలిగి ఉంటాయి. వగరు రుచిని కలిగి ఉంటాయి. కఫాన్ని పైత్యాన్ని తగ్గిస్తాయి. తమలపాకులు కారంగా ఉంటాయి. కొద్దిగా వేడిచేస్తాయి. తీపి, కారం, వగరు రుచులతో కూడి ఉంటాయి. వాతాన్ని పోగొడతాయి.నోటి దుర్గంధాన్ని పోగొడతాయి. ఆహారం అరిగేలా చేస్తాయి. నోటికి అలంకారంగా ఉంటాయి. గొంతును శుద్ధి చేస్తాయి. కామాగ్నిని పెంచుతాయి'' అని వివరిస్తుంది బృహత్సంహిత.

వక్క లేదా పోకలలో నందాపురీ పోక మంచిదని ఒకప్పుడు ప్రసిద్ధి. ప్రాచీన గ్రంథాల్లో ఈ పేరు ఎక్కువగా కనిపిస్తుంది. నందాపురం, తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలంలో ఉంది. వక్కలను తెలుగునేల పైన పండించే వారంటానికి ఈ నందాపురం, వక్కలగడ్డ లాంటి ఊళ్లపేర్లు సాక్ష్యంగా కనిపిస్తాయి. కృష్ణాజిల్లా చల్లపల్లి మండలంలో వక్కలగడ్డ గ్రామం ఉంది.

తెలుగు వక్కలు పైత్యహరంగా, తేలికగా అరిగేవిగా, కొంచెం వగరుగా రుచికరంగా ఉంటాయి. ఇవి గర్భాశయ దోషాల్ని పోగొడతాయని, విరేచనం అయ్యేలా చేస్తాయని, కఫదోషాన్నీ వాతదోషాన్నీ , రక్తదోషాన్నీ పోగొడతాయనీ వీర్యవర్ధకం అనీ చెప్పారు. పడమట సముద్రతీర దేశంలో దొరికే పోక అజీర్తిని, వాతాన్ని పెంచుతుంది, తమిళనాడు కేరళలలో దొరికే వక్క శ్రేష్ఠమైనది!

నాణ్యమైన వక్క పలుచగా పగుళ్లు, పుప్పి లేకుండా అడకత్తెరతో కత్తిరించిన వెంటనే ముక్కలుగా విరిగి చేవతేలి ఉంటుంది. పై పెచ్చులు తీసేసి, పచ్చ కర్పూరము, లవంగాలు, జాజికాయ, జాపత్రి, కొద్దిగా కస్తూరి, కుంకుమ పువ్వుల్తో ఈ వక్కపలుకుల్ని బాగా కలిపి పేరు నెయ్యితో తడిపి ఆరనిస్తే ఆ వక్కపొడి సర్వరోగ నాశకంగా ఉంటుంది. మనసుకు ఉత్సాహం కలిగిస్తుంది నోరు బెరడు గట్టటం, నోటి దుర్వాసనలు పోతాయి. కొద్దిగా చేదుగా, వగరుగా తియ్యగా ఉండి నిర్మలంగా ఉంటుందీ వక్కపొడి. వాతాన్ని, శ్లేష్మాన్ని తగ్గిస్తుంది.

పోకచెక్కలో దాగుండే చిన్న పురుగుల్ని గమనించకుండా తింటే థైరాయిడ్ వ్యాధి వస్తుంది. ఆకుల్లో ఉండే పురుగు దంత వ్యాధుల్ని, సున్నంలో భస్మం సరిగా కాకుండా ఉన్న రాయి అశ్మరీ (మూత్ర పిండాల్లో రాళ్లు) రోగాన్ని, నిద్రలేస్తూనే పరగడుపున ఉడికించి ఎండబెట్టన పోకచెక్క కంఠరోగాల్ని పోగొడుతుంది. రుచికరంగా ఉంటుంది. పచ్చి వక్క పైత్యరోగం అంటే ఎసిడిటీనీ, కడుపు ఉబ్బరాన్నీ, పొట్టలో ఉండే అవయవాలలో కలిగే వాపునీ తగ్గిస్తుంది. తోటలు వేసి పెంచిన వక్క చెట్లు కాకుండా అడవిలో వాటికవే పెరిగే వక్కచెట్ల నుండి సేకరించిన అడవిపోక తిక్కగా, సంతోషనాశకంగా ఉంటుందని వైద్యగ్రంథాలు చెప్తున్నాయి.

**కాచు గుణాలు**

"ఖదిరం కఫపిత్తఘ్నం చూర్ణం వాత బలాసజిత్"

ఖదిర అనే చెట్టు ఉంది. దీన్ని తెలుగులో చంద్ర లేదా సంద్రచెట్టు అంటారు.

తెల్లచంద్రని దేవచంద్ర అని కూడా పిలుస్తారు. ఈ తెల్లచంద్రచెట్టు చెక్కని మెత్తగా దంచి నీళ్లలో వేసి చిక్కని కషాయం తీసి, వడగట్టి తిరిగి పొయ్యి మీద పెట్టి నీరంతా అవిరయ్యేలా మరిగిస్తారు. చివరికి మిగిలిన ఘనపదార్థమే కాచు. దీన్నే 'కవిరి' అంటారు. ముదురు గోధుమ రంగులో చేదు, వగరు రుచులు కలిగి ఉంటుంది. ఇది కఫాన్ని, పైత్యాన్ని హరిస్తుంది. వాతం చేస్తుంది. బలకరం.. ఎలర్జీ, బీపీలను తగ్గిస్తుంది. జాఠరాగ్నిని పెంచుతుంది. కుష్ఠ, ఇతర చర్మవ్యాధులు, కఫం, దగ్గు, రక్తదోషాలు, బొల్లి, దురదలు, కడుపులో నులిపురుగులు, గ్యాసు, పైత్యం, దంతవాతం, అజీర్తిలను పోగొడ్తుంది. నోటిపూతని తగ్గిస్తుంది. దీన్ని దంతాలకు, చిగుళ్లకు పట్టిస్తే దంతాలు గట్టిపడతాయి. చిగుళ్లలోంచి రక్తం కారటం ఆగుతుంది. గర్భస్రావం కలక్కుండా కాపాడుతుంది.

అతిగా తీసుకుంటే విరేచన బద్ధతని కలిగిస్తుంది. నరాల జబ్బులకు కారణం అవుతుంది. మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడేలా చేస్తుంది. లవంగాలు, తమలపాకులు, పటికబెల్లంతో కలిపి తీసుకుంటే నిరపాయకరంగా పని చేస్తుంది. రాత్రి పూట తాంబూలంలో కాచు వేసుకోకుండా ఉంటే మంచిదని ఆయుర్వేద వైద్యులు చెప్తారు. కారణం తెలీదు. కొందరు వక్కపొడికి ప్రత్యామ్నాయంగా కాచుని వేసుకుంటారు. ఇంకొందరు రెండూ వేసుకుంటారు.

**తాంబూల మాత్రలు**

**బీహారీ సెసెన్ మాత్రలు:** అతిమధురం (glycerrhiza glabra) అంటే యష్టిచూర్ణం (ఆయుర్వేద మందులషాపుల్లో దొరుకుతుంది) పొడిని పాలలో వేసి పాలన్నీ ఇగిరేదాకా మరిగించిన ముద్ద 24 తులాలు, మొగలి పూరేకులను అంటుకుని ఉండే పొడి 24తులాలు, ఏలకులు 3తులాలు, చలవమిరియాలు, లవంగాలు, లవంగపట్ట, కుంకుమపువ్వు ఇవన్నీ 3 తులాలు చొప్పున తీసుకుని పన్నీరులో ఒక రాత్రంతా నానబెట్టి, ముద్దలాచేసి, మినపగింజంత మాత్రలు కట్టుకుని పూటకు ఒకటి లేక రెండు మాత్రలు చప్పరిస్తూ ఉంటే నోటికి మంచిది. ఈ మాత్రల్ని ఒకటీ లేక రెండు కలిపి తాంబూలం వేసుకుంటే ఎక్కువ గుణాత్మకంగా ఉంటుంది. నిజానికి వీటిని మించిన కైరవళ్లు మనకూ ఉన్నాయి:

"జాలివల్లికతోడ బాగాలు తెల్లనాకులు కైరవళ్లు నెదుట బెట్టను" ఇందులో కైరవడి అంటే కాచులో మొగలిపూల రసాన్ని, పాలను కలిపి ముద్దలా చేసి చిన్నచిన్న మాత్రలుగా కట్టి నీడన ఆరనిచ్చేవారు. ఇవే కైరవళ్ళు. కప్పురపు వీడియంబును కైరవళ్ల నొసగె" అనే కవిప్రయోగం కూడా ఉంది..

**బెంగాలీ సెన్ సెన్ మాత్రలు:** ఇవి కూడా ఇలానే తయారౌతాయి. అతిమధురాన్ని పాలలో వేసి పైన చెప్పిన పద్ధతిలో మరిగించి తీసిన ముద్ద 10 తులాలు, చక్కెర 2.5 తులాలు, మెంథాల్ 20 గురిగింజలయెత్తు, రోజా అత్తరు 10 చుక్కలు, కస్తూరి 1/16 తులం

కొద్దిగా మెంథాల్ కలిపి నూరి మాత్రలు కడతారు. ఈ రెండు ఫార్ములాలూ 1947 గృహలక్ష్మి పత్రికలో ప్రచురితమయ్యాయి.

"తాంబూలము వేసుకొనువారు పాన్ దానుల నుంచుకొనిరి. వాటిపె సన్నని తీగెలపని చేసి యుండెడివారు, అందుచే వాటిని జాలవల్లిక అనిరి" అని సురవరం ప్రతాపరెడ్డిగారు వ్రాశారు. ఇప్పుడు మనం సెల్‌ఫోన్ పుచ్చుకు తిరుగుతున్నట్లు ఆ రోజుల్లో పాన్ దాన్ అంటే తమలపాకుల పెట్టె (కరండం) చేత్తో పుచ్చుకు తిరగటం ఓ గొప్పగా ఉండేది!

భారతీయులు తినే ఆహార పదార్థాల్లో సున్నం (కాల్షియం) పాలు తక్కువగా ఉంటోందని ఓ సర్వే చెప్తోంది. మన ఆహారం ద్వారా కాల్షియం చాలినంత అందేలా చూడటానికే మన పెద్దవాళ్లు తాంబూలం వేసుకోవాలని ఒక ఆచారంగా ఏర్పరచారని ఆంధ్ర శేషగిరి రావుగారు "దుంపకూరలు" అనే పుస్తకం (1947)లో రాశారు. తాంబూలంలో ఉండే సున్నం జీర్ణశక్తిని సరిచేసి కాల్షియం వంటబట్టేలా చేస్తుంది. కానీ, తాంబూలం ఒక్కటే సరిపోదు, చాలినంత ఎండ కూడా తగిలేలా చూసుకోవాలి. మహిళలకు ఇది అవసరమైన సూచన.

అన్నం తిన్నాక మొదట కాసేపు నడవండి. తరువాత విశ్రాంతిగా కూర్చుని, ఆకుల్ని బట్టకు తుడిచి, తొడిమలు, తోకలు, ఈనెలు తీసేసి, సున్నం రాసి, వక్కపొడి, వీలైనన్ని సుగంధ ద్రవ్యాలు కలిపిన తాంబూలం వేసుకుంటే, భోంచేసిన సంతృప్తి కలుగుతుంది.

ఇప్పుడు తాంబూలం స్థానంలో గుట్కా లొచ్చాయి. చదువుకున్న వారిలోనే గుట్కా దాసులు ఎక్కువగా కనిపిస్తున్నారు. గుట్కాలు తింటే మగతనం పోతుందని చెప్పినా పెద్దగా పట్టించుకోవటం లేదు.

**విషతాంబూలం**

తాంబూలం ఒక ఔషధమే! దాన్ని ఔషధంగా తీసుకోవాలేగాని మనం మేకల మాదిరిగా మారిపోకూడదు. తాంబూలంలోని ఔషధగుణాలను అమాంతం చంపేసేది పొగాకు. కనీసం 400 యేళ్లనుండి పొగాకు తాంబూలం మానవాళిని పట్టిన జాడ్యంగా మారిపోయింది. "దంతలూటీ ఘోర దంతి హర్యక్షంబు కుష్టరోగాభీల కులిశధరా..." దంతాలకు లూటీలు పడటం, ఘోరమైన దంతవ్యాధులు కలగటానికి ఈ పొగాకే కారణం అవుతోందని వైద్య శాస్త్రం హెచ్చరిస్తోంది తమలపాకుని అనుపానంగా తీసుకుంటే ఆ ఔషధం శక్తిదాయకంగా పనిచేస్తుంది. అందుకే ఆయుర్వేద ఔషధాన్ని తమలపాకులో ఉంచి




కళారత్న డా॥ జి.వి. పూర్ణచందు
9440172642


తేనెతో రంగరించి ఆ ఆకుతో సహా నమలమని చెప్తారు. ఔషధాన్ని అది పని చేయవలసిన అవయవం (సైట్ ఆఫ్ యాక్షన్) దగ్గరకు తీసుకెళ్ళే శక్తిని యోగవాహి శక్తి అంటారు. తమలపాకు అలాంటి యోగవాహి. కానీ, పొగాకుని తమలపాకుతో కలిపి తింటే తమలపాకు యోగవాహశక్తి పొగాకు చెడుని పదింతలు చేసి శరీరంలోపలికి వేగంగా చొచ్చుకుపోయేలా చేస్తుంది. అందువలనే 'సబ్ మ్యూకస్ ఫైబ్రోసిస్' లాంటి వ్యాధులు



కలుగుతాయి. పొగాకు వాడకానికి దూరంగా ఉంటే తాంబూలాన్ని మించిన ఔషధం లేదు.

వివిధ దేశాలలో పొగాకు తాంబూలాలు: వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకమైన రీతిలో పొగాకు కలిపిన తాంబూలాలను తయారు చేస్తుంటారు. స్థానికంగా వాటికి ప్రత్యేకమైన పేర్లున్నాయి. గడఖు (gadakhu) పొగాకు, మొలాసెస్ కలిపిన పాన్. ఉత్తర భారత దేశంలో వాడకం ఎక్కువ. నాస్ (nass), నస్వార్ (naswar) పొగాకు, సున్నం, ఏలకులు, లవంగ నూనె, పుదీనా పువ్వు (మెంథాల్) కలిసిన తాంబూలం ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, మధ్య ఆసియాలలో ఎక్కువగా తింటారు. షమ్మా (shammah = పొగాకు, వక్క, సున్నం కలిపినది సౌదీ అరేబియాలో ప్రసిద్ధి. తూంబాకు: సోడా బైకార్బ్ (తినే సోడా ఉప్పు), పొగాకు కలిపిన తాంబూలం సుడాన్‌లో ఎక్కువగా వాడతారు. జర్దా (zarda) పొగాకుని ఉడికించి తయారుచేసినది. భారతదేశవ్యాప్తంగానూ, అరబ్ దేశాల్లోనూ ఎక్కువగా వాడతారు.

(సశేషం)

కానీ అంతకంటే చిన్నవాడిలాగే కనిపిస్తారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం దగ్గర ఏదో ఊరు. మద్రాస్ రాయపేట కాలేజీ నుంచి లైసెన్షియేట్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఎఎంపీ) పట్టా తీసుకున్న డాక్టరు. "నా కుశలం సంగతి సరే, నా చివరి ప్రశ్నకి సమాధానం లేదు అందులో." నవ్వుతూ అన్నాడు బాస్టియన్. "ఓ..... వెంటాడడమా? ఎందుకలా అంటున్నారు? నేను డాక్టర్ని. డిటెక్టివ్‌ని కాదు." అన్నారు డాక్టర్ మూర్తి, చక్కని ఇంగ్లిష్‌లో. "డాక్టర్లకి మరుపు వస్తే ప్రమాదం యంగ్ డాక్టర్! సంవత్సరం క్రితం చింతపల్లిలో సరిగ్గా రోడ్డు పనుల హడావిడిలో ఉన్నప్పుడే కలిశాం." గుర్తుచేశాడు బాస్టియన్, మెట్లు దిగి వస్తూ. "అయితే... మిమ్మల్ని వెంటాడమని కలెక్టర్ హ్యాండర్సన్ దొరవారే నన్ను పంపారన్న మాట." అన్నారు డాక్టర్ మూర్తి, గంభీరంగా ముఖం పెట్టి. గతుక్కుమన్నాడు బాస్టియన్. అదేమీ బయటకు కనిపించనివ్వకుండా అర్థంకానట్టు అడిగాడు, "అంటే!" "అప్పుడు గానీ, ఇప్పుడు గానీ హ్యాండర్సన్ దొరవారు జారీ చేసిన ఆదేశాల మేరకే నేనొచ్చాను మరి." అన్నారు డాక్టర్ మూర్తి, చిన్నగా నవ్వుతూ. పైకేమీ తేలకపోయినా, ఇంకా అనుమానం పోలేదు బాస్టియన్ కి. తన మీద నిఘాయేమోనని అతడికి గట్టి అనుమానం. ఈ మధ్య ఎవర్ని చూసినా అలాగే అనిపిస్తోంది. ఇద్దరూ ఒకే మెట్టు మీదకు వచ్చారు.

"రూరల్ హెల్త్ చెకప్ స్కీం వచ్చింది కదా! దాని మీద ఈ మూడేళ్ల నుంచీ మన్యంలో తిరుగుతున్నాం. దశలవారీగా చేస్తున్నాం. ఇవాళే కొత్తగా రాలేదు. మీరు కూడా మా సేవలు కొంచెం గుర్తించాలి డిప్యూటీ తహసీల్దారు గారు!" అన్నారు డాక్టర్ మూర్తి, కరచాలనానికి చేయి ఇస్తూ. "మంచిది. అలాగే.. తప్పక గుర్తిద్దాం!" అని డాక్టర్ మూర్తి చేతిని నెమ్మదిగా ఒత్తుతూ అన్నాడు బాస్టియన్. "అయినా... వర్షాకాలంలోనే కదా ఈ కొండోళ్ల బాధలన్నీ... అప్పుడైతే ఇంకా మంచి ఫలితాలొస్తాయి కదా! కానీ ఈ కాలంలో రోగాళ్లేముంది లెండి. ఎప్పుడైనా రావచ్చు. సరే, ఒక్కమాట. ఈ కొండవాళ్లు చెప్పేవన్నీ నమ్మక్కర్లేదండీ! వాళ్ల మూఢ నమ్మకాలే వాళ్ల చేత అలా మాట్లాడిస్తాయనిపిస్తుంది నాకు. బయట నుంచి వచ్చినవాడు ఎవడైనా దెయ్యం కిందే లెక్క వీళ్లకి. మీకు ఇంకొకటి చెబుతాను. మరీ ఇన్నేసి రోజులు ఈ కొండలంటా, కోనలంటా తిరక్కండి. మీ ఆరోగ్యం ఎలా ఉందని అడగక తప్పని పరిస్థితి వచ్చేస్తుంది." అన్నాడు బాస్టియన్, నవ్వుతూనే. "ఆ నమ్మకం ఎలా పుట్టిందో గానీ, వీళ్లు కూడా 'దిగువ వైద్యాలు మన్నెపు రోగాలకి చాలవులే' అనేస్తారు. అందుకే కదా, ప్రభుత్వం వారు వీళ్లకి ఆయుర్వేద వైద్యం కూడా చేయమని చెప్పారు.." డాక్టర్ మూర్తి ఇంకా ఏదో చెప్పబోతుంటే అడిగాడు బాస్టియనే, హఠాత్తుగా. "సరే, భోజనం పంపించమంటారా?" "మీకెందుకు శ్రమ? మా వాళ్లు వంట చేసే ఉంటారు. సర్కారు వారు ఇద్దరు సహాయకులను కూడా ఇచ్చారు." అన్నారు డాక్టర్ మూర్తి. 'చిన్న సందుకూడా ఇవ్వడు' మనసులోనే అనుకున్నాడు బాస్టియన్. పైకి మాత్రం "సరే, తొందరపని మీద వెళుతున్నా. మళ్లీ కలుద్దాం! ఉంటారుగా!" అన్నాడు. "చాలా పల్లెలే తిరగాలి. రక్తపరీక్షలూ అవీ చేయాలి. ఉండాల్సి వస్తుంది." అన్నారు డాక్టర్ మూర్తి, నిట్టూర్పు విడుస్తూ, "సరే, తప్పుతుందా? మాదీ అదే పరిస్థితి. ఉందాం మరి! " ఏదో నిశ్చయానికి వచ్చినట్టు స్థిరంగా అన్నాడు బాస్టియన్, వడివడిగా మెట్లు దిగుతూ. 'డోలా లచ్చిని గప్పీదొర బంగ్లాకే తీసుకు రమ్మని చెప్పాలి... ఈ డాక్టరు ఎన్నాళ్లుంటాడో.. గోల!' మనసులోనే అనుకున్నాడు బాస్టియన్.

* * *

పేగులు లుంగ చుట్టుకుపోతున్నాయి. ఒంటికి పట్టిన కంకర దుమ్మును కడుక్కోవాలన్న ఆలోచన కూడా రావడం లేదు. వచ్చినా సమయం లేదు. కాళ్లూ చేతులూ కడుక్కోవడానికి కూడా మనస్కరించడం లేదు. కడుపులో తాటాకు మంటలా లేస్తోంది ఆకలి. నాలుగు ముద్దలు తినడానికి వడివడిగా నడుస్తున్నారు ఆ మామిడిచెట్టు దగ్గరకి. నిజానికి ఒళ్లు కడుక్కుని, అంత తాపీగా తింటే కుదరదు. పని... పని. ఏదో ఒక మిషతో మధ్యాహ్నం భోజనం ఆలస్యం అయ్యేలా చేస్తున్నారు కిష్టయ్య, పిల్లే. పని భారంతో పెద్దవాళ్లు, వయసు చేత చిన్నపిల్లలు నకనకలాడిపోతున్నారు మెతుకుల





# 2 లంబసింగి రోడ్డు

డా॥ గోపరాజు నారాయణరావు

కోసం. రెండు రోజుల నుంచి ఇదే తంతు.

కొండమ్మ వడివడిగా వచ్చింది. మొగుడు ఇంకా రాలేదు. అయినా అతడి కోసం చూడదలుచుకోలేదు. పదడుగులు వేస్తే అన్నం ముంతలు భద్రపరిచిన మామిడిచెట్టు. అది దగ్గరయ్యే కొద్దీ ఆకలి మరింత పెరిగిపోతోంది. ఏదో నిస్త్రాణ శరీరంలో. అదే చెట్టు...

కానీ దానికింద ఆ దృశ్యం చూసి నిశ్చేష్టురాలై పోయిందామె. మామిడిచెట్టుకు ఒక పక్కగా పెట్టిన అన్నం ముంతలు రెండో మూడో పగలగొట్టినట్టు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఆ ప్రాంతమంతా ఎండుటాకుల మీద చిందరవందరగా పడి ఉంది అన్నం. తను తెచ్చుకున్న ముంత పెట్టిన చోటు చూసింది కొండమ్మ. అక్కడ లేదు. ముంతలని కొద్ది దూరం వరకు అలమబండలు లాక్కుపోయిన సంగతి అర్థమయింది. ఇలా జరగడం నాలుగోసారి. ఆ ప్రదేశమంతా ఎండుటాకుల మీద అన్నం మెతుకులు కనిపిస్తున్నాయి. కళ్లంట నీళ్లు ఉబికాయి ఒక్కసారిగా. దూరంగా కనిపిస్తున్న ఆ ముంత దగ్గరగా నడిచిందామె. అక్కడే మరో చెట్టుకింద ఎక్కువ అన్నం మెతుకులు పడి ఉన్నాయి. పనస గింజలు కలిపిన మెతుకులు– ఎర్రటి కారం అంటిన తెల్లటి మెతుకులు. నోట్లో నీరు ఊరిపోయింది. ఆ చెట్టు పక్కనే దిగాలుగా కూలబడింది కొండమ్మ.



కడుపులో ఆకలి తన ఉనికిని పరమ కర్కశంగా గుర్తు చేస్తోంది ఆ లిప్తలో. నేల మీద చతికిల పడి వణుకుతున్న చేతులతో ఎండుటాకులు తీసుకుంది కొండమ్మ. వాటినిండా

మెతుకులు, ఇసుకరేణువులతో కలసి. ఒక్కక్షణం అంతా మరచిపోయింది. అవతల పని, ఆలస్యంగా వెళితే ఒంటి మీద పడే దెబ్బలు, మొగుడు అంతా మరచిపోయింది కొండమ్మ. ఆ ఇసుకని ఓపిగ్గా ఊదుకుంటూ ఒక్కొక్క ఎండుటాకులోని మెతుకులని నోట్లో ఒంపుకుంటోందామె.. ఒక్క పక్క ఆకలికి, ఇంకో పక్క తన దుస్థితికి కన్నీళ్లు వస్తున్నాయి. ఇది గమనించింది సన్యాసమ్మ. తను తింటున్న ముంతలో అన్నం దాదాపు అయిపోయింది. రెండు ముద్దలు మిగిలి ఉన్నాయి. కొండమ్మ దుస్థితిని చూడలేక పోయింది. ఆ కొద్ది అన్నంతోనే కొండమ్మ దగ్గరకి వెళ్లిందామె, వేగంగా. అప్పుడే స్పృహలోకి వచ్చినట్టు సన్యాసమ్మని చూసి సిగ్గుపడింది కొండమ్మ, "అలమబండలు (కొండముచ్చులు) చూడు ఎంత పనిచేశాయో!" అంది, దగ్గుత్తికతో. "మట్టిపాలైన కూడేం తింటావ్ ! ఇదిగో రెండు ముద్దలు నువ్వూ తిను." అంటూ ముంత ఆమె చేతిలో పెట్టింది. అప్పుడే వచ్చాడు కొండమ్మ భర్త. "అయ్యో ! నువ్వూ తిర్లేదు కదా! మరి..!" అంటూ కొండమ్మ భర్తను చూసి నొచ్చుకుంది సన్యాసమ్మ. "ఇయ్యాల్టికి ఇదే.. అనుకుంటాం!" ఆమె గొంతులో జలపాతంలా ఉరికింది బాధ. మొగుడి చేతిలో ఒక ముద్ద పెట్టి, తను ఒక ముద్ద తిన్నది కొండమ్మ. తరువాత నీళ్లు పోసి కడిగి సన్యాసమ్మకి ఇచ్చింది ముంత. నీళ్ల ముంత ఎత్తి కడుపు పట్టినన్ని నీళ్లు తాగింది కొండమ్మ. మిగిలిన నీళ్లతో ఆమె భర్త కడుపు నింపుకున్నాడు. "ఈళ్లకి జాతీ నీతీ లేదు. ఒకబ్బకీ ఒక అయ్యకీ పుట్టినోళ్లయితే కదా! మీకు కొరడా దెబ్బలు కాదు, చెప్పు దెబ్బలు పడాలి. ఎంతసేపురా తిండి, ఏమే మింగింది చాలదా..!" అప్పటికే అక్కడ కిష్టయ్య అరుస్తున్నాడు.

✻ ✻ ✻

ఆకుపచ్చ మహా సముద్రంలో ఒక అల ఉవ్వెత్తున ఎగసి, వెనక్కి తగ్గడం మరచిపోయినట్టే ఉంది ఆ లోయ. ఆ లోయ కేసి తదేకంగా చూస్తున్నారు డాక్టర్ మూర్తి. ఆ ఆకుపచ్చ కెరటం పై ఒంపు మీద ఉంది అతిథిగృహం– బుల్లి కాగితం పడవలా. తను నిలబడి చూస్తున్న ఆ గోడ దగ్గర నుంచి కిందికే ఉంది ఆ లోయ, ఎడం పక్కన. కుడి వైపున అంబరాన్ని చుంబిస్తున్నట్టు– కొండ. కొండగాలికి నేల మీద

ఎండుటాకులూ, కొమ్మల మీద పచ్చటి ఆకులూ కూడా కదులుతూనే ఉన్నాయి. అతిథిగృహం కట్టడానికి ఆ స్థలం ఎంపిక చేసిన వాడి అభిరుచిని మెచ్చవలసిందే. పైన సిమెంట్ రేకులు. ప్లాస్టరింగ్ లేని బండరాళ్లతో కట్టిన గోడలు కనిపిస్తున్నాయి. అయినా ఎంతో ఎంతో రమణీయం ఉంది. ప్రహరీకీ, బంగ్లాకీ కూడా తెల్లటి సున్నం వేశారు. వందగజాలు మించి ఉండదు స్థలం. అందులోనే చుట్టూ రెండు గజాల మేర స్థలం వదలి కట్టారు ప్రహరీ. అతిథి గృహం చిన్న రాజప్రాసాదమైనట్టు, దాని చుట్టూ నమూనా కోట గోడలా ఉంది ప్రహరీ. అడుక్కొకటిగా బుజ్జి బుజ్జి బురుజు ఆకారాలు కనిపిస్తున్నాయి. మనసంతా వికలంగా ఉంటే వెనక గది తలుపు తీసుకుని బయటకు వచ్చారు డాక్టర్ మూర్తి. తెల్లటి పైజమా, లాల్చీలో ఉన్నారాయన. బాస్టియన్ అలా మెట్లు దిగి వెళ్లిపోవడంతోనే ఎనిమిది మాసాల క్రితం ఆయన రాసుకున్న డైరీ కళ్ల ముందుకొచ్చింది, అప్రయత్నంగా. అవి నీలి సిరాతో రాసిన ఒట్టి అక్షరాలు కాదు. ఎన్నో ఆర్తనాదాలకి సంకేత రూపాలు. చింతపల్లితో సహ కొన్నిచోట్ల రోడ్డు పని పేరుతో జరిగిన అకృత్యాల గురించి డైరీలో రాసుకున్నారాయన. ఇందులో ప్రత్యేకమైన ఉద్దేశమేదీ లేదు. అంతగా కదిలించాయి అవి. గుర్తుకొస్తే చాలు, మనసు వికలమైపోతోంది. ఆ డైరీ సంగతి తెలియదు కానీ, ఆ అకృత్యాలని చూడకపోయినా, ఆ బాధితులని డాక్టర్ మూర్తి స్వయంగా చూసిన సంగతి మాత్రం బాస్టియన్ కు తెలుసు. గాయాలు తగిలితే డాక్టర్ గుర్తుకు రాక తప్పదు. మొదట అలాంటి

బాధితులని చూసి అవి ఏవో అడవో, అడవి జంతువులో చేసిన గాయాలని అనుకున్నారు డాక్టర్ మూర్తి.

కానీ ఆ గాయాలన్నీ బాస్టియన్ అనే మానవ మృగం చేసినవేనని నెమ్మదిగా తెలిసింది. డాక్టర్ మూర్తి మన్యంలో అడుగుపెట్టగానే తెలిసిన మొదటి సంగతి – కొండవాళ్ల మీద రోడ్డు పేరుతో ఇప్పటికీ సాగుతున్న అకృత్యాలు.. ఇన్నేళ్లుగా ఆ అమాయకులను హింసిస్తూనే ఉన్నాడు బాస్టియన్. తలుచుకుంటే మనసు వికలమవుతోంది. మహా యుద్ధం.. అదే గ్రేట్ వార్‌లో విజయం ఎవరిదో తెలియదు గానీ, విలయం మాత్రం మానవాళి మొత్తానిదే. కరువు, కరువు.. ఎక్కడ చూసినా కరువే. ఆంధ్ర పత్రికలో వచ్చిన వార్తలు ఇంకా గుర్తున్నాయి డాక్టర్ మూర్తికి. యుద్ధం ముగుస్తుండగానే, అంటే 1918లో ధరలు తగ్గించాలని కృష్ణా జిల్లా చల్లపల్లిలో జనం గొడవలకి దిగారు. పెద్ద ఊరేగింపు జరిగింది. కొన్ని దుకాణాలకి నిప్పు పెట్టారు. ఉయ్యూరు, మచిలీపట్నం, గుడివాడలలో కూడా ఇలాగే జరిగింది. గుంటూరు ప్రాంతంలో బాపట్ల, వేటపాలెం గ్రామాలలో కూడా ధరల తగ్గించాలని అల్లర్లు జరిగాయి. గోదావరి తీరంలో పోలవరంలో కూడా ఇలాంటి అల్లర్లు జరిగినట్టు వార్తలు వచ్చాయి. ఏటా రెండు పంటలు పండే కృష్ణా, గోదావరి తీరాలకి ఇలాంటి గతి పట్టించారని జాతీయ కాంగ్రెస్ నాయకులు ప్రకటనలు ఇచ్చారు. అసలు మద్రాస్ ప్రెసిడెన్సీయే కరువు కాటకాలతో మండింది. మైసూరు సంస్థానం, కేరళ ప్రాంతంలో కూడా ధరలని తట్టుకోలేక జనం వీధుల్లోకి వచ్చారు. బజార్లు, దుకాణాలు దోచుకోవడం సర్వసాధారణంగా మారిందని కూడా ఆ వార్తలలో రాశారు. అలాంటి స్థితే విశాఖ మన్యంలో కూడా. దానిని ఉపయోగించుకుంటున్నాడు బాస్టియన్. బాస్టియన్ ను చూసిన ప్రతిసారి అపారమైన తూష్ణీంభావం కలుగుతూ ఉంటుంది డాక్టర్ మూర్తికి.

కానీ ద్వేషించి ప్రయోజనం ఏమిటి? అంతకంటే అతడి వల్ల బాధల పడిన వారికి తన వంతు వైద్యసేవ చేసి, మామూలు మనుషుల్ని చేస్తే మంచిదన్న అభిప్రాయానికి వచ్చారు. అందుకే తన పని చేస్తూనే ఆయా గ్రామాలలో తిరుగుతున్నప్పుడు బాస్టియన్ బాధితులకు వైద్యం కూడా అందిస్తున్నారు. అందుకు అవసరమైతే ఒకటి రెండు మైళ్లు నడిచి వెళుతున్నారు. లేదంటే వాళ్లకే కబురు చేస్తున్నారు.

దూరంగా భల్లూక రసితం– ఎలుగొడ్డు అరుపు. ఆయన జ్ఞాపకాలని తెగ్గొట్టింది.

* * *

కొట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు చేతిలో కర్రలని ఎత్తి పెట్టే ఉన్నారు, ఆ వృద్ధురాళ్లు. అది చూస్తే చాలు ఇక కోతులు, కొండముచ్చులు రావు. మనిషి ఉన్నా చేతిలో కర్ర లేకపోతే లెక్క చేయవు కూడా. అలమబండలు అక్కడికి రాకుండా చూసేందుకే ఆ ఇద్దరు ముసలమ్మలు ఉన్నారు. చిట్రాళ్లగొప్పు గ్రామం వాళ్లే. ఆ కర్రలు ఎప్పుడు కిందకి దిగుతాయా, ఎప్పుడు చెట్టు దిగుదామా అన్నట్టు చూస్తున్నాయి అలమబండలు. ముసలమ్మల జాగరూకతని, ఆ మామిడి చెట్టు కింద ఉన్న అన్నం ముంతలని ఎత్తుకు పోదామని కొమ్మల మీద పొంచి ఉన్న అలమబండలని మార్చి మార్చి తమాషా చూస్తున్నారు వాళ్ల దగ్గర కూర్చున్న ఆ పది పన్నెండు మంది పిల్లలు.



బొమ్మెత్తు పొద్దుకి వచ్చాడు సూరీడు. ఇదే మైదాన ప్రాంతం వారి లెక్క ప్రకారమైతే సమయం ఉదయం తొమ్మిది దాటింది. ఓ పావుగంటకి కర్రపోటు వేసుకుంటూ వచ్చాడు లోచిలి రామునాయుడు. అతడూ ఆ ఊరి వాడే. తొంభయ్ ఏళ్లుంటాయి. నుదురు మీద పచ్చబొట్టు నామంలా పొడిపించుకున్నాడు. పొట్టిగా ఉంటాడు. ఊరంతా అతడిని వీరుడిలా ఆరాధిస్తుంటుంది.

బొమ్మెత్తు పొద్దుకి వచ్చాడు సూరీడు. ఇదే మైదాన ప్రాంతం వారి లెక్క ప్రకారమైతే సమయం ఉదయం తొమ్మిది దాటింది. ఓ పావుగంటకి కర్రపోటు వేసుకుంటూ వచ్చాడు లోచిలి రామునాయుడు. అతడూ ఆ ఊరి వాడే. తొంభయ్ ఏళ్లుంటాయి. నుదురు మీద పచ్చబొట్టు నామంలా పొడిపించుకున్నాడు. పొట్టిగా ఉంటాడు.

ఊరంతా అతడిని వీరుడిలా ఆరాధిస్తుంటుంది. వయసులో ఉండగా చిరతపులితో దెబ్బలాడాడట. అందుకు రుజువుగా మెడ మీద జానడేసి గాట్లు రెండు స్పష్టంగా కనిపిస్తాయి, శౌర్యపతకాల మాదిరిగా. ఎంతో ప్రశాంతంగా ఉంటాడు చూడడానికి.

ఈ రోడ్డు పనిలో ఉన్నారు తమ్మరపు చితుకుల దొర, గునుతూరు ఎండు పడాలుబీ లంబసింగి ఊరి వాళ్లు. వాళ్లు వెళ్లి అలమబండలు, కోతల సమస్య చెప్పగానే సాటి కొండవాళ్ల మీద సానుభూతితో వస్తున్నారు ఆ ముగ్గురు వృద్ధులు. రెండు రోజుల నుంచి వాళ్లే అన్నం కుండలకి, బియ్యం మూటలకీ కాపలా ఉంటున్నారు. కోడిజాము వేళ వండుకుని, ఆ కుండలతో సహా ఇక్కడే పెద్ద మామిడిచెట్టు కింద అంతా పెట్టుకుంటారు. పని చేస్తున్నంత సేపు అలమబండలు, కోతులు ఆ అన్నం ముంతలు లాక్కుపోతాయేమోనన్న బెంగే. వండి తెచ్చిన అన్నం మట్టిపాలు కావడం చూసి భోరున ఏడ్చేవారు కొందరు. పిల్లలైతే చెప్పేందుకు లేదు. అదీ కాకుండా, ఇంత కష్టపడి, ఇన్ని తిట్లు తిని, దెబ్బలు కాచి చేసిన ఈ రోడ్డు పనికి ఇచ్చే బియ్యాన్ని, ఉప్పులూ పప్పులూ కాపాడుకోవడం కూడా పెద్ద సమస్యగా మారి పోయింది. మధ్యసిత్రం వేళ (మధ్యాహ్నం) కూలీలంతా భోజనాలకి వచ్చాక, అన్నం కుండలన్నీ అప్పగించి ఆ ముగ్గురు వృద్ధులు వెళ్లిపోతారు. దీనికి తోడు పిల్లల్ని కూడా చక్కగా ఒకచోట కూర్చో బెట్టి ఉంచుతున్నారు, కథలూ, కాకరకాయాలూ చెప్పి. అన్నం భద్రంగా ఉండడంతో పాటు, పిల్లలు ఎక్కడ ఉన్నారో అన్న బెంగ కూడా తీరింది చాలామందికి. అసలే చిరుతల భయం అక్కడంతా. ఇది కాక పాములు. పురుగూ పుట్రా సరే. పన్నెండు మంది వరకు పిల్లలు వాళ్ల దగ్గరే బుద్ధిగా కూర్చుని ఉన్నారు. ఆ ఇద్దరు ముసలమ్మలతో ముచ్చట్లాడుతున్నారు పిల్లలు. సన్యాసమ్మ కూతురు ఏరిన చితుకులు కట్ట నెత్తి మీద పెట్టుకుని అప్పుడే వచ్చింది.

దానికి ఆరేళ్లు. అక్క రావడం చూసి అప్పటి దాకా వాళ్ల మధ్య ఉన్న దాని తమ్ముడు బుడి బుడి అడుగులతో దగ్గరకి వెళ్లాడు. అది కూడా అందరితో పాటు కూర్చుంది. "ఏమే! బొట్టె, ఇందాక ఏదో అడిగావ్ కదా! అదుగో! తాతొచ్చాడు, ఆయన్నడుగు.. సక్కంగా సెబుతాడు..!" అంది ఒక ముసలమ్మ, సన్యాసమ్మ కూతురుతో. భూమి నుంచి తన్నుకొచ్చిన పెద్ద వేరు మీద కూర్చున్నాడు రామునాయుడు, అన్నకుండలు, ముంతలకి పక్కనే. "తాతా! తాతా! ఆ పాటుంది సూడు, అందమైన నందపురము.. నందియాటలే ఆడివద్దాం..! అది.. ఓసారి పాడవా?" నందిపండుగ వేళ పాడుకుంటారు, విశాఖ మన్యంలో. రంపలోయలో దీనినే భూపండగ అంటారు.

"ఓ.." చక్కగా రాగం తీశాడు రామునాయుడు ముందు. తరువాత పాటలోకి వచ్చాడు. "ఉయ్యాలని వేసినాము.. దేవుడని మొక్కినాము.. – దేవుడని మొక్కినాము.. దేవదుర్గము బీరమూరు.." అని ఓ క్షణం ఆగి అన్నాడు.

(ఇంకా ఉంది)



BIRMINGHAM 2022 commonwealth games

# భారత పతకాలకు కామన్వెల్త్ గ్రహణం!

అలనాటి ఆంగ్లపాలిత దేశాల క్రీడల్లో అజేయశక్తిగా ఎదుగుతున్న భారత్‌ను నిలువరించడానికి ఇంగ్లండ్, ఆస్ట్రేలియా లాంటి దేశాలు విచక్షణాధికారం పేరుతో పలు రకాల కుట్రలు పన్నుతున్నాయి. భారత్‌కు పతకాల పంటను పండించే క్రీడలను కావాలనే పక్కన పెడుతూ పరోక్షంగా దెబ్బకొడుతున్నాయి. క్రీడల్ని బహిష్కరిస్తామంటూ భారత ఒలింపిక్ సంఘం బెదిరిస్తున్నా ఏమాత్రం ఖాతరు చేయకుండా తమ పనిని తాము కానిస్తున్నాయి.

కామన్వెల్త్ గేమ్స్.. విశ్వ క్రీడారంగంలోనే మూడవ అతిపెద్ద క్రీడోత్సవంగా పేరుంది. అలనాటి రవి అస్తమించని బ్రిటీష్ పాలిత దేశాల సమాహారమే కామన్వెల్త్. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, భారత్, న్యూజిలాండ్, కెనడాతో సహా మొత్తం 72 దేశాలకు కామన్వెల్త్ క్రీడాసమాఖ్యలో సభ్యత్వం ఉంది. ఒలింపిక్స్ తరహాలోనే నాలుగేళ్లకోమారు కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

జనాభా పరంగా కామన్వెల్త్ సమాఖ్యలో అతిపెద్ద దేశం భారత్ మాత్రమే. 140 కోట్లకు పైబడిన జనాభాతో పలుక్రీడల్లో అమేయశక్తిగా భారత్ ఎదుగుతూ వస్తోంది. అయితే.. కామన్వెల్త్ గేమ్స్ పతకాల పట్టికలో భారత్ మొదటి ఐదు స్థానాలలో నిలుస్తూ వస్తోంది. 2014 గేమ్స్‌లో భారత్‌కు 15 స్వర్ణాలతో 5వ స్థానం సాధించిన భారత్.. 2018 కామన్వెల్త్ గేమ్స్‌లో 26 స్వర్ణాలతో పతకాల పట్టిక 3వ స్థానంలో నిలవడం ద్వారా సంచలనం సృష్టించింది. నాలుగేళ్ల క్రితం ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్ వేదిక ముగిసిన పోటీలలో భారత్ మొత్తం 66 పతకాలతో సత్తా చాటింది.

### ఆ ఐదు క్రీడల్లోనే...

కుస్తీ, షూటింగ్, బాక్సింగ్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ లాంటి పలు రకాల క్రీడల్లో మాత్రమే భారత్ పతకాల పంట పండించుకొంటూ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లాంటి దేశాలకు కొరకరాని కొయ్యగా తయారయ్యింది. గత కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ సాధించిన 26 స్వర్ణాలతో సహా మొత్తం 66 పతకాలలో.. షూటింగ్ ద్వారా 16, కుస్తీలో 12, వెయిట్ లిఫ్టింగ్‌లో 9, బాక్సింగ్‌లో 9, టేబుల్ టెన్నిస్‌లో 6, బ్యాడ్మింటన్‌లో 6 ఉన్నాయి. అయితే.. బర్మింగ్ హామ్ వేదికగా మరికొద్ది మాసాలలో జరుగనున్న 2022 గేమ్స్, 2026లో విక్టోరియా వేదికగా జరిగే కామన్వెల్త్ గేమ్స్‌లో.. భారత్ బలంగా ఉన్న క్రీడలను తొలగించాలని ఆయా నిర్వాహక సంఘాలు నిర్ణయించాయి.

### విచక్షణాధికారం పేరుతో..

కామన్వెల్త్ గేమ్స్ నియమావళి ప్రకారం తమకు నచ్చిన క్రీడాంశాలను మాత్రమే నిర్వహించే హక్కు పోటీలకు ఆతిథ్యమిచ్చే దేశానికి ఉంటుంది. దీనికే ముద్దుగా విచక్షణాధికారం అని పేరు కూడా పెట్టారు.

ఈ అధికారాన్ని ఎడాపెడా వాడేస్తూ అటు ఇంగ్లండ్, ఇటు ఆస్ట్రేలియా దేశాలు భారత్ సహనాన్ని పరీక్షిస్తున్నాయి.

2022 జులై–ఆగస్టు మాసాలలో బర్మింగ్ హామ్ వేదికగా జరిగే క్రీడల జాబితా నుంచి భారత్‌కు పట్టున్న షూటింగ్, విలువిద్య క్రీడల్ని తప్పించారు. ఈ నిర్ణయాన్ని భారత్ తప్పు పట్టింది. బాహాటంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కింది. క్రీడల్ని బహిష్కరిస్తామంటూ భారత ఒలింపిక్ సంఘం హెచ్చరించింది. అయినా బర్మింగ్ హామ్ క్రీడల నిర్వాహక సంఘం ఏమాత్రం పట్టించుకోకుండా బుజ్జగింపుల చర్యలు చేపట్టింది.

షూటింగ్ క్రీడను తొలగించడం ద్వారా భారత్‌ను గట్టి దెబ్బే కొట్టింది. గత క్రీడల్లో భారత్ కేవలం షూటింగ్‌లోనే 16 పతకాలు సాధించింది. కంటి తుడుపుగా.. మహిళా టీ–20 క్రికెట్‌ను బర్మింగ్ హామ్ గేమ్స్ పతకం అంశంగా తొలిసారిగా ప్రవేశపెట్టారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, భారత్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, బార్బొడోస్, శ్రీలంక జట్లు మహిళా టీ–20 పతకం వేటలో ఢీ అంటే ఢీ అంటున్నాయి. కౌలాలంపూర్ వేదికగా గతంలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ పురుషుల విభాగంలో తొలిసారిగా టీ–20 క్రికెట్‌ను ప్రవేశపెడితే షాన్ పోలాక్ నాయకత్వంలోని దక్షిణాఫ్రికాజట్టు బంగారు పతకం గెలుచుకోగలిగింది.

### 2026 క్రీడల్లోనూ అదే తంతు...!

2022 క్రీడల ప్రారంభానికి ముందే నిర్వాహక బ్రిటీష్ క్రీడల సంఘం భారత్‌ను దెబ్బ కొడితే.. మరో నాలుగేళ్లలో విక్టోరియా వేదికగా జరిగే 2026 క్రీడల నిర్వాహక సంఘం ఆస్ట్రేలియా మరో అడుగు ముందుకు వేసి.. షూటింగ్, విలువిద్యలతో పాటు.. కుస్తీ క్రీడను సైతం పక్కన పెట్టింది. దీంతో భారత్ అత్యంత బలంగా ఉన్న మూడు రకాల క్రీడల్లో పతకాలు గెలుచుకొనే అవకాశం లేకుండాపోయింది. 2018 క్రీడల పతకాల పట్టిక మూడోస్థానంలో నిలిచిన భారత్.. 2022 క్రీడల్లో అదేజోరు కొనసాగించడం, అదే స్థాయిలో పతకాలు సాధించడం అనుమానమే!

అలనాటి ఆంగ్లపాలిత దేశాలకు విభజించి పాలించే బ్రిటీష్ పాలన పీడ విరగడైనా.. కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ సమయంలో విచక్షణాధికారం పేరుతో క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడం శోచనీయమే మరి! ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

# కాబోయే తల్లులకు సీమంతం చేయడం ఆనందం





**భద్రాచలం:** కాబోయే తల్లులకు సీమంతం కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర గవర్నర్ డా॥ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. ఏప్రిల్ 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం కూనవరం రోడ్‌లోని వీరభద్ర ఫంక్షన్‌హాల్‌లో వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు సీమంతం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్‌కు కొమ్ముకోయ నృత్యాలతో స్వాగతం పలికారు. నృత్యా కళాకారులతో గవర్నర్ నృత్యం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీమంతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయమని, సీమంతం మాతృత్వపు బాధ్యతలతో రోగ నిరోధక శక్తులను తెలియజేస్తుందని చెప్పారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, తల్లులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకోవాలని సూచించారు. ప్రసవం తర్వాత తల్లి, పిల్ల ఆరోగ్యంగా ఉండేందుకు టీకాలు వేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమానికి సంబంధించి 72 గ్రామాల నుండి 102 మంది గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని తమ గ్రామం నుండి కార్యక్రమానికి రావటం, తిరిగి వెళ్లటం కొరకు వనవాసీ కల్యాణ పరిషత్ ప్రత్యేక రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేసింది.

కార్యక్రమంలో వనవాసీ కల్యాణ పరిషత్ తెలంగాణ ప్రాంత సంఘటనా మంత్రి సుధీర్, ప్రాంత కార్యదర్శి శామీర్ శ్రీనివాస్‌రావు, జిల్లా సంఘటన కార్యదర్శి కోరం సూర్యనారాయణ, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. ★

# అంబేడ్కర్‌కు ఘన నివాళి

**ఆదిలాబాద్ :** ఏప్రిల్ 14న ఆదిలాబాద్ ప్రభుత్వ డైట్ కళాశాల మైదానంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి, నగర శారీరిక్ ఉత్సవాలు జరిగాయి.

ఈ ఉత్సవంలో మొదట ముఖ్యఅతిథి న్యాయవాది, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తలారి వెంకటకుమార్ అంబేడ్కర్‌కు పూలమాల సమర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత శారీరిక్ ప్రముఖ్ ఎర్ర నర్సింగ్‌రావు మాట్లాడుతూ కేవలం స్వపరిపాలన మాత్రమే మనకు లభించింది. సమరసత, సమానత్వంతో కూడిన స్వాతంత్ర్యం మనకు రావలసి ఉందని డా॥ బి.ఆర్. అంబేడ్కర్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా అనేక సమయాల్లో చెప్పుతూ వచ్చారు. దానినే సంఘం కూడా స్వీకరించి, ఆ దిశలో పనిచేస్తుందని అన్నారు.



పథ సంచలన్

ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ నిమ్మల ప్రతాప్ రెడ్డి, నగర సంఘచాలక్ డా॥కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గణవేష్‌ధారీ స్వయం సేవకుల సంఖ్య 523. కార్యక్రమం వీక్షణకు గాను కుటుంబ సమేతంగా 850 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

స్వయంసేవకులు చేసిన శారీరిక్ ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ★

# నెల్లూరులో రక్తదాన శిబిరం



**నెల్లూరు :** ఏప్రిల్ 14న నెల్లూరు, జయభారతి హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వన్‌టౌన్ సి.ఐ. వీరేంద్రబాబు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రక్తదానశిబిరం నిర్వహించడం అభినందనీయమని, హాస్పిటల్ యాజమాన్యం సేవా దృక్పథంతో పనిచేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతుందన్నారు. అతి తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందిస్తున్నందుకు హాస్పిటల్ యాజమాన్యాన్ని కొనియాడారు. ఆర్ఎస్ఎస్ ప్రాంత బౌద్ధిక్ పుట్టా శేషు మాట్లాడుతూ అంబేద్కర్ దేశ సమైక్యతకోసం చేసిన కృషిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ శివమౌర్య, జనరల్ మేనేజర్ గురుప్రసాద్, కమిటీ సభ్యులు డా॥ సి.వి. సుబ్రమణ్యం, గుర్రం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ★






## సోషల్ మీడియాతో సామాజిక మార్పు




**కరినగర్:** ఏప్రిల్ 17వ తేదీన జరిగిన కరినగర్, కృషినగర్‌లో జరిగిన సోషల్ మీడియా ప్రశిక్షణ కార్యక్రమంలో విభాగ్ నుండి 155 మంది కార్యకర్తలు పాల్గొనగా, జాగృతి ప్రకాశన్ ట్రస్ట్ అధ్యక్షులు చిలకమారి సంజీవ, ముఖ్య అతిథి మై విలేజ్‌షో యూట్యూబ్‌ఛానల్ ఇన్‌ఛార్జ్ శ్రీరాంశ్రీకాంత్, జిల్లా సంఘచాలక్ డా॥ రమణాచారి, విభాగ్ ప్రచారక్ దేవేందర్, విభాగ్ ప్రచార ప్రముఖ్ టి.శంకరయ్య మార్గదర్శనం చేశారు.

# పోస్టల్ సేవలకు గుర్తింపు




వేదికపై ప్రసంగిస్తున్న సీనియర్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు



సన్మానం అందుకున్న పోస్ట్‌మ్యాన్‌లు

**ఇందూరు:** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీన జాగృతి వారపత్రిక, మాధవ సేవాసమితి ఆధ్వర్యంలో ఇందూరు నగరంలోని పోస్ట్‌మ్యాన్‌లకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ (కామారెడ్డి, ఇందూరు జిల్లాలు) ఉమామహేశ్వరరావు, మాట్లాడుతూ పోస్టాఫీసుకు పోస్ట్‌మ్యాన్‌లు వెన్నెముక లాంటి వారని, అరమరికలు లేకుడా మన బాధ్యతను నిర్వహించాలని ఉద్బోధించారు. మాధవ స్మారక సేవాసమితి ట్రస్ట్ కార్యదర్శి మర్రి కృష్ణారెడ్డి, జిల్లా సంఘచాలక్ డా॥ కాపర్తి గురుచరణం తదితరులు పాల్గొన్నారు. ★

# బాలజాగృతి

## తెలుసుకుందాం

# గోవిందరాజస్వామి ఆలయం



ఈ ఆలయం తిరుపతి పట్టణంలో కొలువుదీరింది. రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న కోనేటి గట్టున వెలిసింది. ఇక్కడ కొలువైన దేవుడు గోవిందరాజస్వామి. ఈయన్ని శ్రీవేంకటేశ్వరునికి అన్నగా భక్తులు కొలుస్తారు. తమ్ముడి వివాహానికి కుబేరుడు అప్పుగా ఇచ్చిన ధనాన్ని కొలిచి కొలిచి అలసిపోయి దిగువ తిరుపతిలో విశ్రాంతి తీసుకున్నాడని పురాణగాథ. ఇది టీటీడీ వారి నిర్వహణలో ఉంది. ఆలయంలో గోవిందరాజస్వామి విగ్రహం శేషశాయి ఆదిశేషునిపై పడుకున్నట్టుగా ఉంటుంది. ఉత్తర దిక్కుకు పాదాలు, దక్షిణదిశలో తలపెట్టుకుని, శంఖ చక్రాది ఆయుధాలతో చతుర్భుజుడై, నాభికమలంలో బ్రహ్మతో, తలపై కిరీటం, దివ్యాభరణాలతో స్వామి దర్శనమిస్తారు.

## కథ | చెడ్డవారితో స్నేహం తగదు!



ఉజ్జయిని నగరానికి సమీపాన ఉన్న అడవిలో ఒక పెద్ద రావిచెట్టు ఉంది.

దాని మీద ఒక కాకి, ఒక హంస నివసిస్తున్నాయి.

కాకిది దుష్టస్వభావం, అల్పబుద్ధి అని తెలిసి కూడా పొరుగున ఉంటోంది కదా అని దాంతో స్నేహంగానే ఉండసాగింది హంస.

ఒకరోజు ఆ అడవికి వేటగాడు వచ్చాడు.

ఎంత ప్రయత్నించినా ఏమీ దొరకకపోవడంతో వెనుదిరిగి పోతూ కొంతసేపు విశ్రాంతి తీసుకుందామని ఆ చెట్టు కింద ఆగాడు.

అలసిపోయి ఉండటంతో వేటగాడికి వెంటనే నిద్ర పట్టేసింది.

అది వేసవి కాలం, గాలి లేదు. అతనికి శరీరం అంతా చెమట పట్టింది.

మంచి స్వభావం కలిగిన హంస కొమ్మ మీద నిలబడి అతడికి తన రెక్కలతో విసరసాగింది.

ఇంతలో అల్పబుద్ధి గల కాకి వచ్చింది.

హంస చేస్తున్న పరోపకారం చూసి నవ్వింది. 'వాడు వేటగాడు! మనల్ని బాణాలతో వేటాడతాడు. వాడికి సేవ చేస్తున్నావు. ఎంత

## పద్యం

**పని తొడవులు వేరు బంగారమొక్కటి**
**పరగ ఘటలు వేరు ప్రాణమొక్కటి**
**అరయ తిండ్లు వేరు ఆకలి యొక్కటి**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**భావం :** వృత్తి కళాకారుని పనితనంలో రూపొందే ఆభరణాలు ఎన్నో రకాలు, కానీ దానికి వాడే మూల వస్తువు బంగారం ఒక్కటే. శరీరాలు వేరు వేరు కాని వాటిలో కదలాడే ప్రాణం ఒక్కటే. ఆహారాలు అనేకమైనా వాటిని కోరే ఆకలి మాత్రం ఒక్కటే అని అర్థం.

## శ్లోకం

**మనస్యేకం వచస్యేకం**
**కర్మణ్యేకం మహాత్మనామ్।**
**మనస్యన్యత్ వచస్యన్యత్**
**కర్మణ్యన్యత్ దురాత్మనామ్॥**

**భావం :** మనస్సు, మాట, చేసేపని.. ఇవన్నీ ఒక్కటిగా ఉన్నవారు మహాత్ములు. ఈ మూడింటికి సంబంధం లేకుండా వ్యవహరించేవారు దురాత్ములు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| సత్యనాదెళ్ల | గూగుల్ |
| పరాగ్ అగర్వాల్ | ఐబిఎం |
| అరవింద్ కృష్ణ | ఫేస్‌బుక్ |
| సుందర్ పిచయ్ | మైక్రోసాఫ్ట్ |
| మార్క్ జుకెర్‌బర్గ్ | ట్విట్టర్ |

సమాధానాలు : సత్యనాదెళ్ల–మైక్రోసాఫ్ట్; పరాగ్ అగర్వాల్–ట్విట్టర్; అరవింద్ కృష్ణ–ఐబిఎం; సుందర్ పిచయ్–గూగుల్; మార్క్ జుకెర్‌బర్గ్–ఫేస్‌బుక్.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### అన్నాప్రగడ కామేశ్వరరావు



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడు. గుంటూరులోని నాదెండ్ల మండలం, కనపర్రు గ్రామంలో అక్టోబర్ 21, 1902న జన్మించారు. సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. చిన్నతనంలోనే బ్రిటిష్ సైన్యంలో చేరి, వారికి వ్యతిరేకంగా పనిచేశారు. బ్రిటిష్ ప్రభుత్వానికి అతని చర్యలు నచ్చక జైలు శిక్ష విధించింది. విడుదలయ్యాక 1921 నుంచి అనేక విప్లవ పోరాటాల్లో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించారు. జనవరి 30, 1987 తుదిశ్వాస విడిచారు.



పిచ్చిదానివి' అని ఎగతాళి చేసింది.

అంతటితో ఆగకుండా ఆ కాకి నిద్రపోతున్న వేటగాడిపై రెట్టవేసి, తలమీద తన్ని ఎగిరిపోయింది.

దాంతో వేటగాడికి నిద్రా భంగం కలిగింది.

ఒంటి మీద ఉన్న రెట్ట చూశాడు. కోపం వచ్చింది. వెంటనే పైకి చూశాడు. హంస తప్ప అక్కడ మరే ప్రాణీ కనిపించలేదు. తన మీద హంస రెట్ట వేసిందనుకున్నాడు.

వెంటనే తన బాణాన్ని హంసకు గురి చూసి వదిలాడు. ఆ బాణం దెబ్బకి హంస చనిపోయింది. వేటగాడు దానిని తీసుకుని ఇంటికి వెళ్లిపోయాడు.

*(చెడ్డవారితో సహవాసం అనేక ప్రమాదాలను తెస్తుంది!)* ★

## జనరల్ నాలెడ్జ్

1. రసాయనాల్లో 'రాజు' అని దేనిని పిలుస్తారు?
2. మానవ శరంలో అతిపెద్ద భాగం?
3. మలేరియా వ్యాధి ఏ దోమ వలన సోకుతుంది?

జవాబులు : 1. బంగారం; 2. చర్మం;
3. ఆడ అనాఫిలిస్ దోమ.

## మెదడుకు మేత

ఐదుగురిలో చిన్నోడు,
పెళ్లికి మాత్రం పెద్దోడు?

జవాబు: బొటన వేలు

## మంచిమాట

**మూర్ఖుడైన మిత్రుడు,
వివేకవంతుడైన శత్రువు
కంటే ప్రమాదం..**



# వారఫలాలు

25 ఏప్రిల్-01 మే 2022




సింహంభట్ల సుబ్బారావు

6300674054




**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఇంతకాలం నెలకొన్న సమస్యల నుంచి బయటపడతారు. ఆదాయం సమృద్ధిగా ఉంటుంది. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. కొన్ని కాంట్రాక్టులు పొందుతారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు మరింతగా లాభాలు. రాజకీయవేత్తలకు పదవీయోగం. రచయితలు, క్రీడాకారులకు కొత్త అవకాశాలు. 29,30 తేదీల్లో ఆస్తి వివాదాలు. శ్రీనృసింహ మహామంత్రం పఠించండి.



**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేస్తారు. బంధువులతో తగాదాలు పరిష్కారం. జీవితాశయం నెరవేరుతుంది. ఆరోగ్యం కొంత కుదుటపడుతుంది. ఇంటి నిర్మాణయత్నాలు కలసివస్తాయి. సమాజంలో విశేష గౌరవం. ఉద్యోగులకు అనుకూల వాతావరణం. వ్యాపారులకు ఆశించిన లాభాలు రాగలవు. క్రీడాకారులు, పరిశోధకులకు పరిస్థితులు అనుకూలిస్తాయి. 25,26 తేదీల్లో వివాదాలు. బంధువిరోధాలు. శివస్తుతి పఠించండి.



**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆరోగ్యం కుదుటపడుతుంది. స్నేహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. అదనపు రాబడి లభిస్తుంది. కొన్ని బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. నిర్ణయాలలో తొందరపాటువద్దు. నిరుద్యోగులు ఉద్యోగయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారులు లాభాల బాటలో పయనిస్తారు. వైద్యులు, పరిశోధకులకు నూతనోత్సాహం. 27,28 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో ఒత్తిడులు. వివాదాలు. రాఘవేంద్ర ధ్యానం మంచిది.



**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

అదనపు ఆదాయం చేకూరుతుంది. స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవాకార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. వాహన, గృహం కొనుగోలు చేస్తారు. కోర్టు వ్యవహారాలలో పురోగతి. వ్యాపారులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు మరింత సానుకూల వాతావరణం. రచయితలు, క్రీడాకారులకు సమస్యలు తీరతాయి. 30,1 తేదీల్లో అనుకోని ఖర్చులు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.



**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

రావలసిన సొమ్ము సమయానికి అందుకుంటారు. విద్యార్థులకు అవకాశాలు మరింతగా దక్కుతాయి. స్నేహితులతో ఉత్తరప్రత్యుత్తరాలు. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వాహనయోగం. భూలాభాలు కలుగుతాయి. ఆశించిన లాభాలు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 29,30 తేదీల్లో అనుకోని ఖర్చులు. అనారోగ్యం. హనుమాన్ ఛాలీసా పఠించండి.



**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. పోటీపరీక్షల్లో నిరుద్యోగులకు విజయం సిద్ధిస్తుంది. ఆస్తి వివాదాలు తీరతాయి. ఇంటి నిర్మాణాలు ప్రారంభిస్తారు. శ్రమ ఫలిస్తుంది. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. పారిశ్రామికవేత్తల యత్నాలు సఫలమవుతాయి. క్రీడాకారులు, శాస్త్రవేత్తల కృషి ఫలిస్తుంది. 30,1 తేదీల్లో దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.



**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఊహించని విధంగా ఆదాయం సమకూరుతుంది. అప్పులు సైతం తీరతాయి. విద్యార్థుల ఆశయాలు నెరవేరతాయి. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. ఉద్యోగులకు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. రచయితలు, పరిశోధకులకు మరింత ఉత్సాహం. 26,27 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. సూర్యారాధన మంచిది.



**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వీరికి పట్టింది బంగారమే. యత్నకార్యసిద్ధి. ఆదాయం మరింత పెరుగుతుంది. ఆస్తి విషయంలో కొత్త అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వాహనయోగం. సోదరులలో వివాదాలు సర్దుబాటు కాగలవు. కళాకారులకు సత్కారాలు. రచయితలు, క్రీడాకారులు సత్తా చాటుకుంటారు. 28,29 తేదీల్లో దుబారాఖర్చులు. మానసిక అశాంతి. అనారోగ్యం. ఆంజనేయ దండకం పఠించండి.



**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆదాయం అంతగా లేక అప్పులు చేస్తారు. చేపట్టిన కార్యక్రమాలు ముందుకు సాగవు. ఆకస్మిక ప్రయాణాలు. శారీరక రుగ్మతలు బాధిస్తాయి. స్నేహితులతో అకారణంగా విభేదాలు. మానసిక అశాంతికి లోనవుతారు. ఇంటి నిర్మాణాల్లో అవాంతరాలు. అనుకున్నదొక్కటి జరిగేది వేరొకటిగా ఉంటుంది. 28,29 తేదీల్లో శుభవార్తలు. వాహనసౌఖ్యం. ముఖ్య నిర్ణయాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.



**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

అదనపు ఆదాయంతో ఉత్సాహంగా గడుపుతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సమాజంలో గౌరవం. భూవివాదాలు తీరతాయి. కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు. చిన్ననాటి విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారు. సోదరుల నుంచి పిలుపు అందుతుంది. రచయితలు, 30,1 తేదీల్లో అనారోగ్యం. కుటుంబంలో చికాకులు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.



**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కార్యక్రమాలలో ఆటంకాలు తొలగుతాయి. ఆప్తుల నుంచి కీలక సందేశం అందుతుంది. రాబడికి లోటు ఉండదు. దీర్ఘకాలిక రుణబాధలు తొలగుతాయి. సోదరులతో సఖ్యత నెలకొంటుంది. వాహన సౌఖ్యం. ఇంటి నిర్మాణాలు చేపడతారు. నిరుద్యోగులకు ఉద్యోగయోగం. పారిశ్రామికవేత్తలకు విదేశీ పర్యటనలు ఉంటాయి. 27,28 తేదీలలో దూర ప్రయాణాలు. ఈశ్వరారాధన మంచిది.



**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

అన్నింటా విజయమే. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. కొత్త కాంట్రాక్టులు. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఆత్మీయుల నుంచి పిలుపు అందుతుంది. వ్యాపారులు అనుకున్న లాభాలు దక్కించుకుంటారు. 30,1 తేదీల్లో శారీరక రుగ్మతలు. కుటుంబంలో ఒత్తిళ్లు. దుర్గాస్తోత్రాలు పఠించండి. ★

# పదరసం-363

## ఆధారాలు

**అడ్డం**

1. గుడ్‌ఫ్రైడే (7)
6. కోడిగుడ్డు మీద వీటిని పీకినట్లు అంటారు కానీ ఒకటి చాలు (2)
7. దసరా అటుగా వచ్చింది (3)
9. ముద్రకు అటూ ఇటూ 'సము' లున్నయి, ఉదధి (4)
11. శత్రువు పత్ని అనే! రామునికి మండోదరా? (4)
12. భగవంతునికి నివేదించే వంట పదార్థాలు (3)
14. ఫోటోలు భద్రపరుచుకునే పుస్తకం ఆంగ్లంలో (3)
19. సైన్స్‌కు సంబంధించినది (4)
20. సుఖము (2)
21. పూలతోట (5)
22. అటుగా మట్టి పాత్రలు (3)
24. చేతిగుడ్డ (3)
25. భుజించు అటుగా పొగడ్త (2)
27. సంతోషము (3)
29. గ్రంధి (2)
30. దశరూపక భేదము (3)

**నిలువు :**

1. చిలుక (3)
2. మేలు, మంగళము (3)
3. సుగ్రీవ సోదరుడు (2)
4. విష్ణువే నారీనారీ నడుమ (3)
5. అందం పేరిట ఓ అందాల తెలుగు సినీ నటి (3)
6. ఈ... నీతి కథలూ ప్రసిద్ధం (3)
8. తలక్రిందైన ప్రజాపతి భార్య (3)
10. డబ్బుకున్న కొనుగోలు శక్తి పడిపోవటం (4)
11. రోగ చికిత్సా విధానానికే పేరు (2)
13. మృగయావినోదం (2)
15. అవివేకి, జ్ఞానశూన్యుడు (3)
16. మామిడిచెట్టు (3)
17. జైనమత ప్రవక్త (5)
18. భూమి (4)
19. వెల్లబాటు (3)
21. ఎడమైతే, పొరపాటు లేదా? (2)
22. రాగిపాత్రల కల్మషము (3)
23. హృదయము (2)
26. సామెత (2)
27. మొగము (2)
28. నాసిక (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | | 2 | | 3 | | 4 | ✠ | 5 |
| 6 | | ✠ | | ✠ | | ✠ | 7 | 8 | |
| 9 | | 10 | | ✠ | ✠ | 11 | | | |
| | ✠ | | ✠ | 12 | 13 | | ✠ | | ✠ |
| ✠ | 14 | | | ✠ | | ✠ | 15 | ✠ | 16 |
| 17 | ✠ | | ✠ | 18 | ✠ | 19 | | | |
| 20 | | ✠ | 21 | | | | | ✠ | |
| | ✠ | 22 | | | ✠ | | ✠ | 23 | ✠ |
| 24 | | | ✠ | 25 | 26 | ✠ | 27 | | 28 |
| | ✠ | 29 | | ✠ | 30 | | | ✠ | |

పదరసం - 363

పేరు : ..........................................................................................

చిరునామా:..........................................................................................

..........................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 మే 09 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 359 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 ఆ | 2 హో | జ | 3 లం | ✠ | 4 వి | 5 ని | యో | 6 గం |
| 7 అ | ✠ | శ్రీ | ✠ | కా | ✠ | ✠ | వృ | ✠ | ధ |
| 8 వ | డి | ✠ | 9 ఆ | పు | రూ | 10 పం | ✠ | 11 వ | ర్యు |
| ధా | ✠ | 12 జ | ✠ | రి | ✠ | 13 ది | క్కు | ✠ | లు |
| 14 సం | 15 ద | న | ✠ | ✠ | ✠ | రి | ✠ | 16 దూ | ✠ |
| ✠ | 17 వ | సం | తం | ✠ | 18 త్రు | మం | ✠ | 19 వ | 20 వి |
| 21 రా | ✠ | ఘు | ✠ | ✠ | ✠ | 22 చ | ల్లి | ✠ | క |
| 23 య | తి | ✠ | 24 పు | స్త | 25 క | ము | ✠ | 26 నె | ల |
| స్త్రో | ✠ | 27 పా | ✠ | ✠ | వి | ✠ | 28 బం | ✠ | తి |
| 29 లు | క | లు | క | ✠ | 30 త | టా | క | ము | ✠ |

**విజేతలు:** ఆర్.శర్మ, ఎస్.కృష్ణమూర్తి, బి.ఇందుశేఖర్, ఎం.విజయ లక్ష్మి, సి.జి.శంకరరావు, విష్ణుచేతన్, టి.రామప్రకాష్-హైదరాబాద్, వి.రామలింగాచారి, ఐ.పద్మ-యాదగిరిగుట్ట, బి.తంభల్‌రాం-కామారెడ్డి, సి.హెచ్.పల్లవీమహేశ్-జగిత్యాల, సి.హెచ్.దేవలక్ష్మి-నిర్మల్, సూర్యప్రభ-అనంతపురం, ఎ.గాయత్రి-వికారాబాద్, జి.ఆదినారాయణ రెడ్డి-కడప, ఎస్.రాజు-కర్నూలు, డి.అన్విత, జి.రవీంద్ర, పి.సీతామహాలక్ష్మి-చిత్తూరు, టి.ఎస్.ఆర్. ఆంజనేయులు, వి.శ్యామలశ్రీ, వి.సరస్వతి, ఎన్.వి.ఎస్.శర్మ-ఆర్.నాగరాజు-తూర్పుగోదావరి, టి.వెంకాయమ్మ-ఒంగోలు, డి.ఛాయాకుమారి-గుంటూరు, వై.వి.రమణమూర్తి-శ్రీకాకుళం, వి.భాస్కరయ్య-చెన్నై, కె.కాంతామణి-భువనేశ్వర్.

**బహుమతి పొందిన విజేత: జి.ఆదినారాయణ రెడ్డి-కడప**




అరుణ

# మేటర్ తక్కువ – బిల్డప్ ఎక్కువగా పాన్ ఇండియా చిత్రాలు!



పాన్ ఇండియా సిని మాల విడుదలతో ప్రాంతీయ భాషా చిత్రాలకు ఎదురుదెబ్బ తగులుతోంది. దానికి తాజా ఉదాహరణ ఏప్రిల్ 13, 14 తేదీలలో విడదలైన 'బీస్ట్', 'కేజీఎఫ్ –2' చిత్రాలు. ఈ అనువాద సినిమాల విడుదలతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మరే స్ట్రయిట్ తెలుగు సినిమానూ విడుదల చేయడానికి నిర్మాతలు సాహసించలేదు. ఆ రెండు సినిమాల పంపిణీ హక్కులను ఇక్కడి అగ్ర నిర్మాతలే సొంతం చేసుకోవడం కూడా ఓ కారణం. ఈ రెండూ ఐదు భాషల్లో ఒకే రోజు విడుదలయ్యాయి. అంటే పాన్ ఇండియా స్థాయి. చిత్రం ఏమంటే... టాలీవుడ్ లోనే కాదు అటు బాలీవుడ్‌లోనూ ఈ సినిమాల విడుదలకు మార్గం సుగమం చేస్తూ షహీద్ కపూర్ నటించిన 'జెర్సీ' (తెలుగు 'జెర్సీ' రీమేక్) విడుదలను వాయిదా వేసుకున్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైన ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్‌పై కొంతమేర ప్రభావం చూపినా, ప్రేక్షకులను మెప్పించే విషయంలో వెనకబడ్డాయి.

ఏప్రిల్ 13న విడుదలైన 'బీస్ట్' విజయ్‌కు తొలి పాన్ ఇండియా సినిమా. గత యేడాది వచ్చిన అతని 'మాస్టర్' మలయాళంలో విడుదల కాలేదు. ఆ తర్వాత దాన్ని డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ చేశారు. సన్ పిక్చర్స్ నిర్మాణంలో నెల్సన్ దర్శకత్వం వహించిన 'బీస్ట్' పరమ కంగాళీగా రూపుదిద్దుకుంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు వెళ్లి ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి హీరో చేసే సాహసకృత్యాలు కృతకంగానూ, కామెడీగానూ దర్శకుడు తెరకెక్కించాడు. తమిళ సినీజనం ఈ మధ్య హిందీ ద్వేషాన్ని నిసిగ్గుగా చూపుతున్నారు. ఇందులోనూ సదరు హీరో పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు వెళ్లినప్పుడు అక్కడి ఉగ్రవాది హిందీలో మాట్లాడుతుంటే.. 'నేను ప్రతీది హిందీలో ట్రాన్స్‌లేషన్ చేసి నీకు చెప్పలేను. మా భాష నేర్చుకో' అంటూ కామెడీ చేస్తాడు. అలానే ప్రధాని కుర్చీపై కన్నేసిన హోమ్ మినిస్టర్, టెర్రరిస్టులతో చేతులు కలిపి ఉగ్రవాదుల విడుదలకు సహకరించినట్టుగా చూపించాడు. గతంలో ఒకటి రెండు సంఘటనలు ఇలాంటివి జరిగినా.. ఇది ప్రస్తుత కథ అన్నట్టుగా ప్రధాని పాత్రధారిని మోదీ గెటప్ వేశారు. రాజకీయ నాయకుల వ్యవహారాలన్నీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసేవిగా చెప్పే ప్రయత్నం దర్శకుడు చేశాడు. హీరోను 'రా' ఏజెంట్‌గా చూపుతూనే, పరోక్షంగా హిందీ పట్ల, కేంద్ర హోమ్ మినిస్టర్ పట్ల తన అక్కసును విజయ్ వెళ్లగక్కాడు. హోమ్ మినిస్టర్ పాత్రనైతే మరీ కామెడీగా చేసేశాడు. దేశం కోసం బాధ్యతతో పనిచేసే వారిని ఇలా తమ చిత్రాల ద్వారా కించపర్చడాన్ని వీరు ఎప్పటికి మానతారో తెలియదు. అయితే.. వాస్తవాన్ని అర్థం చేసుకున్న ప్రేక్షకులు 'బీస్ట్'ను తిరస్కరించారు.



ఇక ఏప్రిల్ 14న విడుదలైన 'కేజీఎఫ్–2'.. మేటర్ తక్కువ, బిల్డప్ ఎక్కువ. ఈ సినిమా మొదటి భాగానికి విపరీతమైన క్రేజ్ రావడంతో రెండో భాగంపై చాలామంది ఆశలు పెట్టుకున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో దీనిని విడుదల చేశారు. కోలార్ బంగారు గనులపై ఆధిపత్యం కోసం కొందరు వ్యక్తులు దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం జరిపిన పోరాటమే కథాంశం. రాజకీయ నేతలు, నేర సామ్రాజ్యశక్తులతో చేతులు కలిపి తమ అధీనంలో ఉంచుకున్న గనులను, ఓ సాధారణ వ్యక్తి, జీవితాన్ని వీధుల్లో గడిపిన రాకీ ఎలా తన హస్తగతం చేసుకున్నాడన్నది ప్రథమ భాగం. ఈ ద్వితీయ భాగంలో తిరిగి పాత ముఠా కేజీఎఫ్‌ను పొందాలని చేసే పోరాటం, అధీరా సాయంతో పొందడం జరుగుతుంది. దాంతో రాకీ దుబాయ్ వెళ్లి అక్కడ నుండి మరణాయుధాలను తెచ్చి మళ్లీ తన చేతుల్లోకి ఆ గనులను తీసుకుంటాడు. అయితే అప్పటి ప్రధాని ఇలాంటి అసాంఘిక శక్తులకు ఎలాగైనా బుద్ధి చెప్పాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి కేజీఎఫ్‌ను భూస్థాపితం చేస్తాడు. కానీ రాకీ ఆ దాడి నుండి తప్పించుకున్నట్టుగా, అతని తదుపరి ఎత్తు ఏమిటనేది 'కేజీఎఫ్–3'లో చూడవచ్చునట్టుగా దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ చాప్టర్ 2ను ముగించాడు.

చిత్రం ఏమంటే... ఇది కట్టుకథో, వాస్తవమో తెలియదన్నట్టుగా ప్రకాశ్ రాజ్ పాత్ర ద్వారా ఒకటికి రెండుసార్లు చెప్పిస్తారు. పార్లమెంట్ మీద దాడి చేసి, అక్కడో ఎంపీని రాకీ కాల్చిచంపినట్టు చెబుతూనే, ఇది కట్టుకథేమో అనడం హాస్యాస్పదం. ఇది కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా రాసుకున్న కల్పిత గాథ. దాన్ని దర్శకుడు నిర్మొహమాటంగా చెప్పొచ్చు. ఇప్పటికీ కొందరు పారిశ్రామికవేత్తలు కొన్ని వందల ఎకరాల్లో ప్రైవేటు సామ్రాజ్యాలను నిర్వహిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. ఇక నాలుగు దశాబ్దాల క్రితం రాజకీయ నేతల అండదండలతో గనులను కొందరు కొల్లగొట్టారని చెప్పడంలో అతిశయోక్తి ఏమీలేదు. అయితే 'కేజీఎఫ్–1' తరహాలోనే ఇదీ సాగింది. రవీనా టాండన్, సంజయ్ దత్ పోషించిన పాత్రలే ఈ ద్వితీయభాగంలో హైలైట్. మిగిలినదంతా సేమ్ టూ సేమ్! ప్రారంభం నుండి ముగింపు వరకూ ఎడతెరపి లేకుండా యాక్షన్ సన్నివేశాలను దట్టించేశారు. మొదటి భాగం చూసిన వారికి ఈ ద్వితీయ భాగం పెద్దంత గొప్పగా అనిపించదు. ఇక 'కేజీఎఫ్–3'పై భారీ ఆశలూ కష్టమే. భారీతనం కోసం నిర్మాతలు కోట్లు గుమ్మరించారు తప్పితే, ఈ రెండు పాన్ ఇండియా చిత్రాల కథల్లోనూ ఎలాంటి కొత్తదనం కనిపించదు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.200/-




వెల : ₹.200/-




వెల : ₹.200/-




వెల : ₹.300/-




వెల : ₹.390/-




వెల : ₹.200/-




వెల : ₹.100/-




వెల : ₹.200/-




వెల : ₹.250/-




వెల : ₹.250/-




వెల : ₹.250/-




వెల : ₹.799/-




వెల : ₹.695/-




వెల : ₹. 799/-




వెల : ₹.595/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244

From:
**JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda, Hyderabad-500027
email : jagritiweekly@gmail.com, **web : jagritiweekly.com**

**Publishing on Every Thursday**
**Posting on Every Friday & Saturday**
**Postal Regn. No. HSE/1052/2021-2023**
**RNI Regd. No. 3270/57**
**Volume : 74 Issue : 26**

